నక్సలైట్లు అంటే హింసాయుత పద్ధతిద్వారా సమాజంలో సమానత్వం తీసుకు రావాలనే పద్ధతితో పనిచేస్తున్నవాళ్ళు. ఆ ఉద్దేశంతో పనిచేస్తున్న పార్టీవాళ్ళు ప్రజా స్వామ్య సిద్ధాంతము పైన, రాజ్యాంగంపైన నమ్మికవుంచి ఉంచి, ఈ ప్రజాస్వామ్య పద్ధతి ద్వారా సమాజంలో సమానత్వం తీసుకురావడానికి, అందరూ సమానంగా బ్రతికేలా చూడాలని పెట్టబడిన తెలుగుదేశంపార్టీ. అందుకే తెలుగుదేశంపార్టీ వ్యాపింప చేయడం జరిగింది. మరి తెలుగుదేశంపార్టీలో సభ్యత్వం తీసుకొని, తెలుగుదేశంపార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి తెలుగుదేశంలో మంత్రిగా పనిచేస్తున్న వారిపైన ఆధారంలేని ఆరోపణలను చేయడం చాలా విచారకరమైన విషయం. గౌరవ సభ్యులు జగిత్యాలలో హింసాయుత పరిస్థితులు, నక్సలైట్లు నెలకొల్పడం పెచ్చు పెరిగిపోతున్నారని చెప్పడం జరిగింది. అది కొంతవరకూ వాస్తవం కావచ్చు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి వచ్చిన తరువాత తీసుకున్నట్లయితే 1983, జనవరి నుంచి అక్కడ నక్సలైట్లను అణచివేయడానికి మాత్రమే కాకుండా, ఏ విధమైన అరాచకం లేకుండా చూడడానికి ఈ ప్రభుత్వం కృషి సలుపుతోందని చెప్పి మనవి చేస్తున్నాను. ఈసంవత్సరకాలంలో మరి అది ఏ విధంగా విస్తరించకపోయినప్పటికి,ఒక నలుగురు రాడికల్స్ అనేటువంటి వాళ్ళ మర్డర్ కావడంవల్ల మితవాద శక్తులు హత్యచేసాయన్న ఆలోచనతోనే వాళ్ళు వీళ్ళను మర్డర్ చేయడం జరిగింది. అటువంటి ప్రాంతీయంగా ఇప్పుడు అక్కడ జరుగుతున్న విషయాలకు నాకు సంబంధంలేదని, వచ్చిన ఆరోపణలను నేను ఖండిస్తున్నాను. పోలీసు అధికారులను బదిలీ చేయడంలో, పోలీసు అధికారుల విషయాలలో డైరెక్ట్ ఇన్‌వాల్వ్‌మెంటు అవడం అన్నది కూడా అనడం జరిగింది. పోలీసు అధికారులతో కూడా ఏనాడు కూడా ట్రాన్సఫరు విషయాలలో కావిష్వండి, లేక నక్సలైట్లను వదిలిపెట్టడంలోగానీ లేక వారితో వీరితో మాట్లాడం కానీ, ఎమ్. పి. తో కూడా మాట్లాడం జరగలేదని చెప్పి నేను చెబుతున్నాను. ఈ ప్రభుత్వం లా అండ్ ఆర్డర్ కంట్రోలు చేయడానికి గట్టిబందోబస్తు చేయాలని చెప్పడం జరిగింది. పోలీసు అధికారుల పోస్టింగ్సు, అక్కడ ఉన్నటువంటి పోలీసు అధికారుల పోస్టింగ్సు కూడా

గట్టిగా పనిచేస్తున్న వాళ్ళు అనే ఉద్దేశంతో డిపార్టుమెంటు వాళ్ళే పోస్టుచేసుకోవడం జరిగింది. ఆ విధంగా ఎవరూ కూడా ఈ ప్రభుత్వం లరవునుంచి నా లరవునుంచికాని ఇంటర్‌ఫియర్ అయ్యి, అధికారులను ట్రాన్సఫరు చేయించడానికి ఎటువంటి ఇంటర్‌ఫియర్ కాలేదు, అని చెప్పి గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. గంగారామ్ అనే నక్సలైటు నా షెల్టర్ తీసుకున్నందువల్లనే నాకు అతనితో సంబంధం ఉన్నదనే విషయం అన్నారు. అతనిని చూసి బహుశా 4,5 సంవత్సరాలు అవుతుంది. 4,5 సంవత్సరాల క్రిందట చూసినట్లు జ్ఞాపకం అది కూడా కోర్టులోనో చూసినట్లు జ్ఞాపకం. తరువాత నేను అతడిని చూడలేదు. అసలునికి నాకు సంబంధంలేదు. తరువాత నా సోదరునికి రాడికల్స్‌లో సంబంధం ఉందని చెప్పారు. అది కూడా నిరాధారమే. సత్యదూరమే. నా సోదరుడు నేను ఎమ్. ఎల్. ఏ. గా హైదరాబాదుకు వచ్చిన తరువాత జగిత్యాలతో ఉండడానికి ఇబ్బందిగా ఉండి అతను కూడా ఇక్కడే హైదరాబాదు నిజాము కళాశాలలో చదువుకోవడం జరుగుతున్నది. ఈవిధంగా ఏమాత్రం సంబంధంలేని రాజకీయాలను నాకు ప్రత్యక్షంగా అంటగట్టడం అన్నది చాలా విచారకరమైన విషయం. ఇటువంటివి గౌరవసభ్యులు మాట్లాడేముందు వాస్తవ విషయాలను తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది. అని చెప్పి మనవి చేస్తున్నాను. ఈరోజు నక్సలైట్లు కానివ్వండి, రాడికల్స్ కానివ్వండి ఇంక ఏ ఇతర శక్తులు కానివ్వండి, హింసాయుత పద్ధతి ఎవరు అవలంభించినప్పటికీ కూడా సహించేదిలేదని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :– ఎక్స్‌ప్లనేషన్ చెప్పడానికి అవకాశం ఇచ్చారు. వారు ఎక్స్‌ప్లనేషన్ చెప్పుకున్నారు. చెప్పుకోవడం వరకే పరిమితం అయి వుంటే నాకు ఏ మాత్రం అభ్యంతరం వుండేదికాదు. ఎక్స్‌ప్లనేషన్ చెబుతూ ఈ మర్డర్స్ ఎందుకు జరిగాయి? దీనికి ఎవరు కారకులు? ఈ మర్డర్స్ జరగడానికి అక్కడ వున్నటువంటి వాతావరణం ఏమిటి?

All those thing he has informed.

ఈ విషయాలు అన్నీకూడ, as if he is tryings to defend the Naxalites, he gave the statement.

వారు స్టేట్‌మెంట్ యిచ్చారు. పోలీసు ఆఫీసరు నిజాయితీ గురించి వారు గురించి చెప్పారు. తత్ సంబంధమైన మంత్రి రామజోగయ్యగారు కాని, ముఖ్యమంత్రి గారు కాని. వారు ఏ విషయాలను గురించి ప్రస్తాపించాలో, వారు చెప్పాలి, కాని ఎవరిపై ఆరోపణలు జరపబడాయో వారే చెబుతే, నా మిత్రులు రాజిరెడ్డిగారు మాట్లాడుతూ కొంత మంది పోలీసు ఆఫీసర్ల గురించి ఆరోపణ చేసి, పరిష్కారం

అవుతుందనే వారి భావన మాకులేదు. పోలీసు ఆఫీసరు పొజీషంగా వ్యవహరించడం వలన, కోపాయికారిగా వుండడం వలన, నక్సలైట్స్‌లో బేరీజు కావడంవల్ల కొంత మంది లెటర్స్ టు ది ఎడిటర్? పేపరుకు రాసారు అని మంత్రిగారికి చెప్పినే హూడా అన్ని విని వదిలివేశారు. వారికి నిజాయితీ వుంటే,. పీటీలో సంబంధం లేకపోతే, let him stand for an enquiry and let the Chief Minister order for an enquiry.

మేము ఇందాక ఏ విషయాలు అయితే చెప్పామో, చెప్పిన మేరకు ఆ విషయాలను తప్పని సరిగా రుజువు చేయించకపోతే మేమే భాధ్యత తీసుకుంటామని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

MR. SPEAKER ; Now, Sri Ch. Venkata Rama Jogayya will make a Statement.

SRI CH. VENKATA RAMA JOGAYYA : Sir, on 19-2-1984 R. Gopal Reddy and B. Ramachander Rao, Organisers of R. S. S. in Karimnagar District. after attending the marriage of the daughter of Sri V. Linga Reddy who is a close relative of Gopal Reddy at Govindapalli, hamlet of Jagityal, were returning to Jagtial on a Motor Cycle driven by Gopal Reddy. On their way to Jagtial, they were attacked by 6 persons with knives and firearms. Gopal Reddy sustained 2 gun shots besides stab injuries and died on the spot. Ramachander Rao sustained one gun shot injury on his left chest and ran for a distance of 217 feet towards Govindapalli seeking help and collapsed. Muduganti Srinivasa Reddy and 4 others of Nanchrela village who were retufning after attending the marriage, rushed towards the injured Ramachander Rao and Sri M. Srinivasa Reddy rushed to the Police Statton and gave a complaint. Sri Ch Srinivasa Rao and Sri V. Ashok Reddy who passed in a jeep on the same road just prior to the incident rushed to the scene on hearing 3 gun shots and witnessed accused fleeing after the commission of crime. S. Rajamouli and others shifted injured Ramachander Rao to Jagtiyal Civil Hospital in a car and from there he was shifted to District Headquarters Hospital, Karimnagar for treatment where he succumed to the injuries at 5-45 a m. on 20-2-1984. The Tahsildar, Karimnagar recorded a dying declaration from Ramachander Rao that Sutharila Channa Chandranna, Cheetla Rajeshwar and BeerpurRamachanderRao and 3 others attacked him and Gopal Reddy. Sutharila Channa is a under ground extremist of CPI-ML CP Group organising in Mallial Taluk. Cheetla Rajeshwar is the District Secretary of RYL and stood

for Assembly Elections from the Jagtial Constituency on CPI-ML ticket in January, 1983. Dog squad was pressed into service. But in vain. Search parties were formed and went towards different directions. Pickets were posted and patrolling was organised in the town as a precautionary measure to contain any untoward incident The bodies were sent for autopsy and the Medical Officers opined that both the deceased died due to injuries. Investigation disclosed that offence took place in the background of raging conflict between the extremists organisations and R, S. S and its front organisations. Efforts are in progress to apprehend the accnsed.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :– నేను స్పెసిఫిక్‌గా కొన్ని చెబుతాను. వాటికి స్పెసిఫిక్‌గా జవాబు ఇప్పించండి. వాదించాలనే ఆలోచన నాకులేదు. నిజంగా 20వ తేదీ నాడు మంత్రిగారు ఇక్కడ నుంచి జగిత్యాలకు ఫోను చేసి క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు ఎందుకు పర్మిట్ చేపారని అడిగారా, లేదా? కరీంనగర్‌లో ఆర్. ఎస్. ఎస్ లేక పోతే, అలైడ్ ఆర్మీస్ కాకుండా తెలుగుదేశం వాళ్ళను కూడా స్పేర్ చేయలేదు. సుల్తానాబాద్ తెలుగుదేశం అధ్యక్షులు విఠల్‌గారి మీద అటాక్ చేసి దెబ్బలు కొట్టారు. కొట్టిన తరువాత హాస్పటల్‌లోవుండి. అక్కడినుంచి ముఖ్యమంత్రి గారి ఇంటికి వెళ్ళి ఆయనతో, ఈ రకంగా నక్సలైట్స్ నన్ను కొట్టారు. దీని వెనక మంత్రిగారి హస్తం వుందని స్పష్టంగా చెప్పారు. అది ముఖ్యమంత్రిగారి దృష్టిలో వుంది. అదే రకంగా కేపలం పార్టీ అధ్యక్షుడు, వీళ్ళే కాకుండా ఎమ్. ఎల్. ఏ లకు కూడా త్రెటనింగ్ లెటర్స్ వచ్చాయి. ఆ లెటర్స్ ముఖ్యమంత్రిగారికి ఇచ్చారు. మంత్రిగారి హస్తం వుందని ఆ లెటర్స్‌లో స్పష్టంగా వుంది. జీవన్‌రెడ్డిగారి మంత్రి పదవి పోయినట్లయితే నీ తలకాయ పోతుందనిచెప్పి, రాడికల్స్ అని చెప్పి స్పష్టంగా పుత్తరాలు వ్రాస్తున్నారు. ఇది కాదంటారా? అదేరకంగా మంత్రిగారు పోలీస్‌స్టేషన్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేశారో, చాలా పెరకు జనరల్ డైరీలో ఎంట్రీ చేశారు. ఆ జనరల్ డైరీస్‌ను ఈ యొక్క హౌస్ ముందు పెడరారా అని అడుగుతున్నాను. ఇక్కడ నుంచి మంత్రిగారు, టెలఫోన్ కాల్స్ అక్కడ వున్న ఆఫీషియల్స్‌కు ఎన్నిసార్లు చేశారు? టెలిఫోను బిల్స్ తీసినట్లయితే ఎన్నికాల్స్ చేసినది వుంటుంది. అదే విధంగా కైరి గంగారామ్ అనే అతను, మంత్రిగారి పి. ఏ. అయిన ప్రభాకర్‌కు బామరిదా, కాదా? 2-12-83 వ తేదీన కైరి గంగారామ్‌గారు జీవన్‌రెడ్డిగారి ఇంట్లో వున్న విషయం వాస్తవం కాదా? అది వాస్తవమే, ఆ రోజు చనిపోయిన రామచంద్రరావు ఆక్కడవున్న ఎ. ఎస్. పి. కి చెబితే, మంత్రిగారి ఇంటిలో వుంటే మేము ఏ విధంగా అరెస్టుచేస్తామన్నారు. ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, అక్టోబర్, నవంబర్‌లో

మద్నూర్ గ్రామానికి చెందిన నక్సలైట్ లక్ష్మీనారాయణను అరెస్ట్‌చేసినప్పుడు, అతని దగ్గర దొరికిన పైళ్ళలో, దేవేంద్రరెడ్డి, జాయింట్ సెక్రటరీ మంత్రిగారి లెమ్మిడు, జాయింట్ సెక్రటరీ, ఆర్. ఎస్. పి. అని చెప్పి నాగిలం దొరికిందా, లేదా అని నేను అడుగుతున్నాను. మంత్రిగారి ఇంటిలో వుండేవాళ్ళను అరెస్ట్ చేసిన మొగ్గురిలో, నమిది ప్రెసిడెంట్‌గా వున్నప్పుడు .....

Three Naxalites were arrested in the House of the Minister.

ఇది పోలీసు రికార్డ్‌లో ఇంకావుంది.

One Mr. Sattari Bakkyya, is still in the Jail.

బీర్‌సానిపల్లి సర్పంచ్ పోచన్నపై హత్యాప్రయత్నం జరిగినపుడు ఆ పోచన్న మంత్రిగారిని కలిసినపుడు వారికి వ్యతిరేకముగా ఎందుకు పోతున్నావు అని స్పష్టముగా అడిగారు. దానికి సమాధానము చెప్పమనంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : బాధ్యతాయుతమైన శాసన సభ్యులు మాట్లాడేముందు దీనిలో నిజాయితి ఎంతవుంది అనేది తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది. నా ఇంటి వద్ద ముగ్గురు నక్సలైట్స్‌ని పట్టుకొన్నారు అంటే ఏమిటి ? అలా విడముగా నాయింటి వద్ద పట్టుకొంటే పోలీసులు తప్పక నన్ను ఛార్జ్ చేసేవారు. నక్సలైట్స్ ఎప్పుడూ నా యింటికి రాలేదు. కైరి గంగారాం డిసెంబరు 1983 లో నా యింట్లో వున్నారు అనివారు అంటే నేను మంత్రిగా వుండి వారిని ఎట్లా అలా చేస్తాను అధ్యక్షా, ఎపెరు చనిపోయినా మీటింగ్ పెట్టుకొంటారు. ప్రొసెషన్ తీస్తారు. అంతేకాని నేను ఇక్కడ నుంచి పోలీసులతో మాట్లాడి చెప్పడం ఏమిటి ? పోలీసు స్టేషనులోని జి. డి. ఆర్ లోని ఎంట్రీస్ వెరిపై చేస్తే నాకు అభ్యంతరం లేదు. కౌన్సిల్‌లో మాట్లాడుతూకూడ గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవిచేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు వారికివున్న పోర్సెస్‌నుంచి ఇన్వెస్టిగేషన్ తెప్పించుకొని, వెరిపై చేయించుమని, అలాంటి ఆరోపణలు వున్నట్లయితే నన్ను మంత్రివర్గమునుంచి తొలగించవచ్చునని చెప్పాను. నేను ముఖ్యమంత్రిగారి విశ్వాసము చూరగొన్నంతవరకు మంత్రిగా వుండగలుగుతాను. ఈవిధంగా గౌరవ సభ్యులు ఆరోపణలుచేయడం అసమంజసం.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ప్రభుత్వం ఎంత సీరియస్‌గా పనిచేస్తున్నదీ మనకు అర్థమవుతూనే వుంది. మర్డర్స్ జరిగి యిన్నిరోజులైనా యింతవరకు ఎవరిని అరెస్ట్‌చేయలేదు అంటే ప్రభుత్వం పనిచేస్తున్నట్లా ? ఎట్లా అనుకోగలము ? మర్డర్ జరిగి ఎన్నిరోజులైనది ? ఆరోజునుంచి ఈరోజువరకు ఐడెంటిపై వున్న పెర్సన్స్

Re ; Double Murder of Sri Gopal Reddy
and Sri Ramachandra Rao by Radical
Goondas at Iagtialm, Karimnagar District.

పోలీసు రికార్డ్స్‌లో వున్నా పట్టుకొని అరెస్ట్‌చేయరేదు అంటే న్యాయం జరుగుయందని ఎట్లా అనుకోగలము ? ఇలా అయితే పొలిటికర్ పర్క్-ర్స్‌కి రక్షణ ఏది ? దీనికి ఎవరు సమాధానం చెబుతారు ? ఇవాళ ప్రభుత్వ దృష్టికి వచ్చింది. నేను రుూ మంత్రి గారిని లప్పుపట్టదంలేదు.

He is not in charge of the portifolio and when the Chief Minister comes before the House, let him make a statement.

మాకు ఏమైనా క్లారిఫికేషన్ కావలసివుంటే ముఖ్యమంత్రిగారిని అడుగుదాం. లేపు ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత మరల అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్ :— ఇంకొకసారా?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— లేకపోతే ఎట్లా? ఇంకొకసారి మర్డర్ జరిగితే గాని చర్చించడం జరగదా?

What is the action taken? If we question, " Efforts are going on to book the murderers. Dogs are pressed into service", these are the answers we receive.

శ్రీ సిహెచ్. వెంకటరామజోగయ్య :- ఏదైనా సమాధానము చెప్పకపోతే ముఖ్యమంత్రిగారు లేనపుడు సమాధానం చెప్పలేదు అంటారు. సమాధానం చెబితే అది వారికి సరిపోలేదని అంటారు. మాకు జాయింటు రెస్పాన్సిబిలిటి వుంది. వారుచెప్పినా, నేను చెప్పినా డిపార్టుమెంటు ఒకటివుంది. ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ వున్నాయి. సభ్యుల ఆందోళన అందరూ తప్పనిసరిగా గ్రహించవలసినదే, బి. జె. పి. వారు అక్క-డ విజిట్ చేయడం జరిగింది. ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకొనడంలేదు. ఆలోచించడం లేదు అనడంసరికాదను కొంటాను. దీని తీవ్రతను ప్రభుత్వం గ్రహించినది. ముఖ్యమంత్రిగారు ఈ మధ్య లేజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఒక స్టేటుమెంటు చేశారు. అప్పుడు నేను కూడ అక్క-డవున్నాను. ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. కల్‌ప్రిట్స్‌ని పట్టుకొనడానికి గట్టి చర్యలు తీసుకొంటామనే మాట యిచ్చారు. సభ్యులు ఆందోళన చెందవలసిన అవసరంలేదు. గట్టిచర్య ప్రభుత్వం తీసుకొంటుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— కొండపల్లి సీతారామయ్యను అరెస్ట్ చేసి జైలులో పెట్టి, హాస్పిటల్‌కి తీసుకువచ్చినపుడు ఆయన ప్రక్క-న గానే వుండగానే పారిపోతే దిక్కూ మొక్కూ-లేదు. పట్టుకొన్నవారినే వదిలివేస్తున్న పరిస్థితివుంది. వీరిని పట్టుకొంటాము అంటే ఏ విధంగా మేము నమ్మాలి?

I do not want to make political capital out of this. My party has been very clear in this matter.

నక్సలైట్ కాబట్టి వారు బ్రతకడానికి వీలులేదు అనము.

Let them pursue their political thought. That is a different matter,

వయొలెన్స్‌ని ధ్యేయముగా పెట్టుకొని ఈ విధంగా చంపివేస్తున్నపుడు దీనికి ఒకమార్గం కనుక్కోవాలి.తప్పుచేసినవారు తప్పించుకు తిరగవచ్చు అనే అభిప్రాయము కలిగితే ఇవి ఎక్కువయ్యే ప్రమాదంవుంది. అనేది ఆలోచించాలి. గట్టి చర్యలు ఏ విధంగా తీసుకొనబోతున్నారు? ఏ విధంగా ట్రేస్ చేయబోతున్నారు? అనేక కేసులలో ఇన్‌వాల్వ్ అయినవారు పోలీసులముందే తిరుగుతూవుంటే పట్టుకొనే దిక్కులేదు. నిజాయితీగా పనిచేసే పోలీసు ఆఫీసర్లను మారుస్తున్నారు. ఏ మంత్రి బిజినెస్ వున్నపుడు ఆ మంత్రి హౌస్‌లో వుండాలి, అప్పుడు మేము అభ్యంతరం పెట్టము. ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి. ఏమైనా మాకు అనుమానాలువుంటే వారిని అడగడానికి అవకాశం వుంటుంది.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :– ప్రెస్‌లో లెటర్స్ టు ఎడిటర్‌లో నక్సలైట్స్ చాల మర్యాదస్తులు, చాల బాగా పనిచేస్తున్నారు అని పోలీసు ఆఫీసర్లు వ్రాస్తున్నపుడు ఇస్యూ ఎంత సీరియస్‌నెస్‌కి పోయింది, అక్కడున్న పోలీసులు వారితో ఎలా లాలూచీ అవుతున్నారు అనేది అర్థము చేసుకొనకుండా, ఏమీ పట్టించుకోకుండా ఇక్కడ సమాధానం యిస్తే ఏమిటి? ఈ క్వశ్చన్‌ని మేము ఎందుకు రెయిజ్ చేయాలి? ఇక్కడ రెయిజ్ చేసినపుడు సీరియస్ యిస్యూ అయినపుడు వారు అంటీఅంటనట్లు జవాబు చెప్పడం కాకుండా ముఖ్యమంత్రిగారు వచ్చినపరువాత సమాధానం చెబుతారు అంటే బాగుంటుంది కదా. ముఖ్యమంత్రిగారు వచ్చినతరువాత దీనికి పూర్తి సమాధానం రావాలి. మేము దీనిపైన జుడీషియల్ ఎంక్వయిరీని అడుగుతున్నాము. ఎట్టిపరిస్థితులలో అయినా దానిని వేయకతప్పదని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం :– వారు మర్డర్ విషయాలు చెప్పారు. మొత్తము ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ చరిత్రలో ఒక శాసనసభ్యుణ్ణి సభలో మాట్లాడడానికి అనుమతించి వారి మాటలు పూర్తి కాకుండానే మధ్యలో వారిని కూర్చోవాలని మీరు చెప్పడం సభ్యులను అవమానపరచినట్లు నేను భావిస్తున్నాను. మీరు సభాధ్యక్ష స్థానములో కూర్చొని సభా సాంప్రదాయాలను అగౌరవపరచినట్లు నేను భావిస్తున్నాను. ఇలాంటి విధానము కొనసాగనివ్వకుండా ఇంతకుముందు జరిగిన దానిని రెక్టిఫై చేసుకొన వలసినదవి కోరుతూ ఇవాళ మీ చర్యను విరసిస్తూ నేను వాక్ ఔట్ చేస్తున్నాను.

Re ; Double Murder of Sri Gopal Reddy
and Sri Ramachandra Rao by Radical
Goondas at Iagtialm, Karimnagar District.

మిస్టర్ స్పీకర్ :— మీరు రూల్స్, ప్రొసీజర్స్ చదుపుకొని రండి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— స్పీకర్‌గారు అనేకసార్లు అపాయింటిచ్చి సభ్యులను కూర్చోమని చెప్పడం జరిగింది. ఈ ఇస్యూపైన ముఖ్యమంత్రిగారిచేత స్టేటుమెంటు యిప్పించండి.

శ్రీ సిహెచ్. వెంకటరామజోగయ్య :— నేను చేసిన స్టేటుమెంటు వారిని శాటిస్‌పై చేయకపోతే కదా సమస్య, నక్సలైట్స్ యాక్టివిటీస్‌కి మద్దతు యిచ్చే ఉద్దేశ్యము తెలుగుదేశం ప్రభుత్వానికిలేదు. నక్సలైట్స్ యాక్టివిటీస్ అరికట్టి ఒక కొనకు తీసుకురావాలనే ఉద్దేశ్యములోనే పరంగల్లురు స్పెషల్ డి. ఐ. జి. పోస్టును క్రియేట్ చేయడం జరిగింది. వీటన్నింటిపైన ప్రత్యేకముగా చర్యలు తీసుకొంటున్నాం. తెలుగుదేశం ప్రభుత్వం పచ్చినవరువాల నక్సలైట్స్‌ని ఎంకరేజి చేశారనేది వాస్తవం కాదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— అధ్యక్ష, వీరు నిర్ణయం తీసుకునే పరిస్థితిలో లేరు.He cannot take a decision because it involves an I. P, S. officer.

ఒక ఎ. ఎస్. పి. నక్సలైట్స్‌ను బలపరుస్తూ ఒక పేపర్‌లో లెటర్స్ టు ది ఎడిటర్ వ్రాస్తే

It is not against the fundamental rules ? What is the action the Government propose to take ? Can this Minister answer ?

ఆ ఇబ్బంది వస్తుందనే ముఖ్యమంత్రిగారు పచ్చిన తరువాత వారిచేత సమాధానం చెప్పిస్తే బాగుంటుందని మేము కోరుతున్నాము.

MR. SPEAKER : (turning to the Minister) You tell the Chief Minister tommorrow or day after.

SRI CH. VENKATARAMA JOGAIAH : Alright sir.

శ్రీ ఎ. జి. కృష్ణ (ఇబ్రహీం పట్టణం) : అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు లేరు కనుక re : Murder of the residents of Santhnagar, Hyderabad. వారు వచ్చేవరకు పోస్టుపోన్ చేయండి.

MR. SPEAKER : Postponed.

శ్రీ అమానుల్లాఖాన్ (చాంద్రాయణ గుట్ట) : అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు లేరు కనుక వారు వచ్చేవరకూ పోస్ట్‌పోన్ చేయండి.

re : Beating of Md. Shafeequer Staff Reporter, Daily near Police Control Room, Hyd.

MR. SPEAKER : Postponed,

re : Construction of the second phase of Vamsadhara Right Canal

నిర్మాణాల శాఖ మంత్రి శ్రీ నల్ల పరెడ్డి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్ష, నేరడి బ్యారేజి నుండి వంశధార కుడి కాలువ వంశధార ప్రాజెక్టు 2 వ దశలోని ఒక భాగంగా ఏర్పడింది. భారత ప్రభుత్వంనుండి ఆమోదం రానందువలన ప్రాజెక్టు 2 వ దశను చేపట్టడం జరగలేదు. కేంద్ర ప్రభుత్వంలోను, ఒరిస్సా ప్రభుత్వంతోను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈవిషయంలో నిరంతరం కృషిచేస్తున్నది.

2. ఈ లోగా కుడివైపునున్న ఓపెన్ హెడ్ చానల్ను క్రింది ఆయకట్టుకు తప్పనిసరిగా నీటిని సరఫరా చేయడానికి గొట్లా బ్యారేజి నుండి కుడి కాల్వను ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2-12-82 తేదిగల ఎం. ఎస్. నెం. 486 జి. ఓ. లో రూ 4.30 కోట్లు మంజూరుచేసింది. ఈ కాలువకూడా వంశధార ప్రాజెక్ట 2 వ దశలో ఒక భాగం. ఈ కాలువ మొత్తం పొడవు 12.7 కి. మీలు మూడవ కాలువకు కొండర్లను పిలవడం జరిగింది.

(1) రూ. 81.8 లక్షలకు 0.0 కి. మీ నుండి 3.56 కి. మీ వరకు.

(2) రూ. 86.6 లక్షలకు 3.56 కి. మీ నుండి 4.97 కి. మీ వరకు.

(3) రూ. 94.80 లక్షలకు 4.97 కి. మీ నుండి 12.7 కి. మీ వరకు

నెం. 1, 3 కాలువలకు కొండర్ల అధిక రేట్లతో అందాయి. అందుచేత వాటిని త్రోసిపుచ్చి, మళ్ళి కొండర్లను పిలువడం జరిగింది. ఈ కొండర్లు 1984 మార్చిలో అందవలసి వుంది. 25 శాతం అధిక మొత్తంలో 2వ నెంబరు కాలువకు కొండరును ఆమోదించడమైంది. ఈ పని ప్రారంభమై చురుకుగా పాగుతున్నది. 1983-84 లో రూ. 60 లక్షల గ్రాంటు మొత్తం ఖర్చుచేయడం జరుగుతుంది. ఈ పని 1985-86 సంవత్సరంలో పూర్తి అవుతుంది.

3. వంశధార ప్రాజెక్టు రెండవదశకు ఇచ్చిన ఆమోదం ఇలా ఉంది.

4. ఆంధ్రప్రదేశ్ వాటా అయిన 57 టి. ఎం. సి. ల నీటిని వినియోగించు కొవడానికి వంశధార ప్రాజెక్టు 2వ దశకు రూ. 74.53 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు నివేదికను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర జల వ్యవహారాల కమీషనుకు పంపడం

జరిగింది. వంశధారనది ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా ప్రభుత్వాల అంతర్ రాష్ట్ర నది అయినందువల్ల ప్రాజెక్టు నివేదికను ఒరిస్సా ప్రభుత్వానికి కూడా పంపడం జరిగింది. నేరడి బ్యారేజి నిర్మాణం ప్రాజెక్టు పనిలో ఒక భాగం నీటిమ్ల ఒరిస్సా రాష్ట్రంలోని భూములు ముంపుకు గురి అవుతాయి.

5. గొట్టాపట్ట బ్యారేజి ఎడం కాలువలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మాణ ప్రాజెక్టు 1వ దశ పనిని చేపట్టింది. ఈ ప్రతిపాదనమ్ల ఒరిస్సా రాష్ట్రం ప్రారంభమే ముంపుకు గురి కానుందా 1 అడి 18 వేల 230 ఎకరాలను నీటి సముపాయం పొందు యింది. ప్రాజెక్టు 1979 లో కూరల ప్రభుత్వానికి పంపబడ్డాయి.

6. 1980, సెప్టెంబరులో అధిక వరద నీటి ప్రవాహాన్ని సద్వినియోగం చేసుకోవడానికి వంశధార ప్రాజెక్టు 2 వ దశకు చెందిన సవరించిన ప్రాజెక్టు వివరాలు 1982, జూలైలో కేంద్ర జలవ్యవహారాల కమీషనుకు, ఒరిస్సా ప్రభుత్వానికి పంపడం జరిగింది. తదుపరి చర్యగా, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి 22-7-1982 తేదీన నీటిపారుదల శాఖ కేంద్రమంత్రికి ఒక లేఖ వ్రాస్తూ, ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. చివరి పారంగా, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఒరిస్సా ప్రభుత్వ నీటిపారుదల మంత్రాంగశాఖ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా వర్గాలప్రభుత్వాల కార్యదర్శులతో కేంద్ర నీటిపారుదల శాఖ మాజీమంత్రి శ్రీ కేదార్‌పాండే 8-8-1982 న తేదీన విశాఖపట్టణంలో మంత్రిత్వస్థాయిలో చర్చలు జరిపారు.

7. 8-8-1982 న మంత్రిత్వస్థాయిలో చర్చలు జరిగిన అనంతరం ముంపుకు గురి అయ్యేప్రాంతం వరదనీటిని వదలడం మొదలగు మిగతా విషయాలపై స్థూలంగా అంగీకారం కుదిరింది. కాని ఆ తర్వాత ఒరిస్సా ప్రభుత్వం మాట మార్చడంతో ఒప్పందంపై సంతకం పెట్టలేదు. ప్రాజెక్టును త్వరితగతిని ఆమోదించడానికి మిగిలి పెండింగులో ఉన్న అన్ని సమస్యలను అత్యంతవేగవంతంగా పరిష్కరించటానికి గాను ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులతో కొత్త ఢిల్లీ లో తదుపరి చర్యలు జరగాలని నీటిపారుదల శాఖ మాజీ కేంద్రమంత్రి సూచన చేశారు. ఇంతవరకు ఈ చర్చలు జరుగలేదు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి 3-10-82, 9-11-1982 తేదీలలో ఈ విషయంపై నీటిపారుదల శాఖ కేంద్రమంత్రికి వ్రాయడం జరిగింది.

ప్రస్తుత ముఖ్యమంత్రి త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కూడా 12-2-1983 న ప్రస్తుత నీటిపారుదల కేంద్రమంత్రికి లేఖ వ్రాశారు.

8 కేంద్రజల వ్యవహారాల కమీషను ఈ విషయాన్ని పరిశీలించి,ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా ప్రభుత్వాల అధికారులతో 10-1-1984 న ఢిల్లీలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అధ్యధికంగా వరదనీటిని వాడుకోవడం, ముంపులను గురించి ఈ ప్రాంత సమస్యపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్ర జలవనరుల కమీషను సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ మానంలో ప్రాథమిక మాయి సర్వేపనిని కేంద్రజల వ్యవహారాల కమీషనరు ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా ప్రభుత్వాలకు సంబంధించిన అధికారులు ఈ నెల 10, 11 వ తేదీలలో చేపట్టి చేశారు.

ముఖ్యమంత్రి స్థాయిలో మంత్రిత్వస్థాయి చర్చలు జరుగవలసి ఉన్నాయి. ముఖ్యమంత్రుల ప్రతిపాదిత సమావేశాన్ని కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి స్థాయిలో ఏర్పాటుచేసి కేంద్ర ప్రభుత్వం ఆమోదం పొందడానికి వీలుగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తారని ఆశించడం జరుగుతున్నది.

శ్రీ కె. ఎర్రంనాయుడు (హరిశ్చంద్రాపురం) :— అధ్యక్ష, వంశధార ప్రాజెక్టు విషయం శ్రీకాకుళం జిల్లాకు చాలా ప్రధానమైనటువంటి సమస్య. ఎన్నిసార్లు అసెంబ్లీలో ప్రశ్నలు వేసినప్పటికీ సమాధానాలు యిలాగే వస్తున్నవి. కాని క్రియ మాత్రం శూన్యంగా కన్పిస్తున్నది. 1982 వ సంవత్సరములో జిల్లాలో వంశధార సాధన సంఘం ఏర్పడి ఆందోళన చేయడం మూలంగా అప్పటి ముఖ్యమంత్రిగారు శ్రీ భవనం వెంకట్రాం కేంద్ర ప్రభుత్వం ఆమోదించనప్పటికి కూడ మొదటి విడత గ్యారంటుగా రెండవ దశకు 4 కోట్ల పై చిలుకు సాంక్షను చేయడం జరిగింది-అంటే కుడి కాలవను తవ్వుటకు బైరి, లుకలాం రైపేరియన్ రైట్స్ తాలూకు భూమల్ని వున్నవి, అయితే వంశధార ప్రాజెక్టు తలపులు పేసేసరికి రైపేరియన్ రైట్స్ వున్నవారికి నీరు లేకపోవడం వల్ల ప్రతి సంవత్సరం పంటలు పోతున్నాయి. అధ్యక్ష అది మీ నియోజక వర్గానికి సంబంధించింది, మీకు తెలుసు. 4 కోట్ల పై చిలుకుతో కుడికాలవ త్రవ్వడం జరిగితే,ఈ కాలంతోచిన్న కాలవను కలుపుతూత్రవ్వడానికి ప్రభుత్వం ఆమోదించింది. అయితేకొండరు ఎక్కువ రేట్లుతో పెరిగాయనిచెప్పడం తప్ప వనిమాత్రంజరగడం లేదు.దానిమీద ఆందోళన చేస్తున్నారు.ఈ మధ్యన కాంగ్రెస్ నాయకులు భవనం వెంకట్రాంగారు, నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన శ్రీ మజ్జి తులసీదాసుగారు 22 నుండి నిరాహారదీక్ష జరుపుతామని ఆందోళన చేస్తున్నారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత కూడ మంత్రిగారికి ముఖ్యమంత్రిగారికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసుకున్నాము. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా ముఖ్యమంత్రుల మీటింగు పెడుతామని చెబుతున్నారు. కాని తెలుగుగంగ, పోచంపాడు, శ్రీశైలం ప్రాజక్టులకు ఏ విధంగానైతే ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారో అదే విధంగా ప్రభుత్వం ముందుగా చర్య తీసుకొని

కేంద్ర నీటిపారుదల మంత్రిగారితో ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశ ముసుకు ఒక తేదీని నిర్ణయించి రెండవదశను పూర్తిచేయకపోతే శ్రీకాకుళం జిల్లా ప్రజలు పంటలు పోయి వేరే రాష్ట్రాలకు వలసపోయే పరిస్థితి ఏర్పడుతుంది. మిగతా ప్రాజెక్టులలాగా వంశధార ప్రాజెక్టును కూడ ప్రత్యేక ప్రాధాన్యతగా చూసి సత్వరమే పూర్తిచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాం :- అధ్యక్ష, వంశధార ప్రాజెక్టు శ్రీకాకుళం జిల్లాలో ఎంత ప్రాధాన్యతను సంతరించుకున్నదో గౌరవసభ్యులు వివరించారు. మంత్రిగారికి కూడ ఆ విషయం తెలుసు. తమకు కూడ తెలుసు. కాని 1983వ సంవత్సరములో ప్రారంభించబడినటువంటి వంశధార 1984వ సంవత్సరం ఇచ్చినా యింకవరకు దానికి ఒక స్వరూపం యివ్వకుండా అలాగే నగములో అసంపూర్తిగా వుండిపోయినది. ఇవాళ దాని గురించి సంభాషణ వచ్చినప్పుడు మీరు ప్రభుత్వాలు అంగీకారానికి వచ్చి ఆ సమస్యను పరిష్కరించవలసిన ఆవశ్యకతుందని చెబుతుండడం జరిగింది. కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఒరిస్సా ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం నుండి మన ప్రభుత్వం వచ్చిన తరువాత కూడ యింకా చర్చలు జరుగుతూనేవున్నవి. ఒక తేది నిర్ణయంచేసి కూర్చుంటాము అని చెప్పడం జరుగుతున్నది గాని ప్రాజక్టు సత్వర నిర్మాణానికి చర్య తీసుకుంటున్నట్లు కన్పించడం లేదని మేము భావిస్తున్నాము. ఒరిస్సా వారు కొన్ని అబక్షన్సును రైజ్ చేస్తున్నారు. వంశధార పూర్తి అయితే ఒరిస్సాలోని కొంత భూమి ముంపుకు గురి అవుతుందనేది వారి వాదన. ఎంత భూమి ముంపుకు గురి అవుతున్నది? దానికి మనం నష్టపరిహారం యివ్వడానికి ఆలోచనతో వున్నామా? వారు ఏదైనా అడ్డుపెడితే యింత యిన్వెస్టిగేట్ చేసి ప్రారంభించిన వంశధారను నిలుపుదల చేస్తారా? నిలుపుదల చేయడానికి లేదు. అలాంటప్పుడు వారికి కాంపెన్సేషను యివ్వడానికి ఒడంబడిక చేసుకొని సత్వరంగా చర్యలు ప్రారంభించడానికి ఖచ్చితమైనటువంటి నిర్ణయాలు జరుగుతున్నాయా లేదా అనేది సందేహంగావుంది. అటు ప్రజల్లో ఆ విధంగా ఆందోళనవుంది. శ్రీకాకుళం జిల్లాకు అది జీవనాధారము. దానికొరకు వుద్యమాలు వస్తున్నవి. రైతులు సంఘటితం అవుతున్నారు. అలాంటి సందర్భములో దాని మైంటెనెన్సు కొరకు యిస్తున్నారు. కాని దాని కనస్ట్రక్షను కొరకు ఎంత డబ్బు కేటాయిస్తున్నారు? ఇవాళ లింక్ ఛానలు ఒకటి ఏర్పడింది. ఇది ప్రజల్లో అనుమానాలు రేకెత్తించింది. వంశధార లింక్ చానల్ అనేది కేపిలం వంశధారను అనుకొనివున్న ఎ.బి.రోడ్ కు అవతలిప్రక్క నుండి వెళ్ళేదేగాని ఎ.బి. రోడ్‌కు ప్రక్కల ఎరేడుకవద్దుచేసుకొని రావడంలేదని దానివల్ల లాభంలేదని రైతులు ఆందోళన చేయడానికి సిద్ధంగావున్నారు. ఎ. బి. రోడ్ అనేది వంశధార లింక్‌ఛానల్‌కు సరైనటువంటి బేస్ ఏర్పడుతూ

వస్తున్నది. ఒక పక్కన నదికి ఆనుకొని లింక్ చానలు పెట్టినట్లయితే ప్రయోజనంలేదు. రెండు వైపుల తీయాలనుకున్నప్పుడు, రెయిలును పెంచి అయినా సరే లింక్ చానలును ఎ.బి. రోడ్‌కు రెండువైపుల తీసుకువచ్చి- ఎక్సస్ ఓఫ్ వాటరు, రెయిలు పెంచినప్పుడు వస్తుంది - ఆముదాలవలసనేగాకుండా నారాయణపురం లింక్‌చానల్ పెంట రణస్థలం ఎరకు కవరుచేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా" ఒరిస్సాలో ఎంటఘూఢాగం ముంపుకు గురి అవుతుంది. వంశధార కొరకు మైనర్ ఇరిగేషన్ క్రింద ఎంత ఇస్తున్నారు. ఎసెస్టిమేషను కొరకు ఎంత యిస్తున్నారు. రెయిలును పెంచి ఎ. బి. రోడ్‌పై యిరువైపుల లింక్ చానల్‌ను తీసుకుపోయే పరిస్థితులు పరిశీలించడానికి వుందా అని అడుగుచున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- అధ్యక్ష, ఈ ప్రశ్నలన్నీ ఎప్పుడప్పటి నుండి కూడ తీవ్రమైనటువంటి పరియత్నం చేయడం జరుగుచున్నది. మన ముఖ్య మంత్రి రామారావుగారు మిన్హాగారికి కి. ఓ రెటరుకూడ వ్రాయడం జరిగింది. త్వరలో ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయుమని, వారుకూడ పర్‌స్యూ చేస్తున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యమంత్రిగారు మొన్న మిన్హాగారిని కలసి ఆంధ్రప్రదేశ్ ఒరిస్సాల ముఖ్యమంత్రుల సమావేశము ఏర్పాటు చేయుమని కోరినట్లు నిన్నటి డక్కన్ క్రానికల్ పత్రికలో వచ్చింది. ఢిల్లీలో మిన్హాగారిని కలసి వంశధార స్టేజి 2 విషయం కూడ చర్చించినట్లు పత్రికలో వచ్చింది. రైటు కెనాల్ క్రింద 20 వేల ఎకరాల భూమి అంతకుముందు సాగులో వుండింది. ఇప్పుడు నీటి యిబ్బంది వచ్చిందని మనిద్దరం వెళ్ళి ఫౌండేషను చేయడం జరిగింది అధ్యక్ష, దానికి గత సంవత్సరం 60 లక్షలు యీ సంవత్సరం 60 లక్షలు కేటాయించడం జరిగింది. 83-84 వ సంవత్సరములో మూడు రీచెస్‌గా డివైడ్ చేసి పెండర్సును పిలిచారు. 1. 3 రీచెస్‌కు కొంచం ఎక్కువగావచ్చినవి.రెండవ రీచ్‌కు 25పర్సంటు ఎక్కువ వచ్చినకూడదానినిఇంప్రూవ్ చేశారు. మిగతా పెండర్సును మార్చి నెల లోపల పైనలైజ్ చేస్తారు. ఏ పరిస్థితుల లోను తొందరగా జరుగుతుంది. జనవరి 10 నాడు మన ఆఫీసర్సు కూడ సెంట్రల్ వాటరు కమీషనువారి పిలుపు మీద ఢిల్లీ వెళ్ళడం జరిగింది. అక్కడఖుణ్ణంగా వంశధార స్టేజి 2 గురించి చర్చించడం జరిగింది. వారు వచ్చి తనిఖీ చేసి పోవడం జరిగింది. మిగిలి వున్నదల్లా మిన్హా గారి ఆధ్వర్యములో యిద్దరు ముఖ్యమంత్రుల సమావేశం జరుగాలి. మనం సుమారు 106 ఎకరాలు నబ్‌మెర్జ్డ్ అంటున్నాము. వారు పెచ్చుగా ఉంటుంది అంటున్నారు, ఏ పరిస్థితులలోను కూడ కాంపెన్సేషను పే చేయడానికి సిద్ధంగా వున్నాము, ఒరిస్సా ప్రభుత్వానికి. కాంపెన్సేషను పే చేయకుండా భూమిని స్వాధీనం చేయుమని మనము అడగడం లేదు. ఎంతవరకు నబ్‌మెర్జ్డ్ అవుతుందో అంతవరకు కాంపెన్సేషను పే చేయడానికి సిద్ధంగా వున్నాము.చాలా ఆదుర్దాగా వుంది

యీ ప్రభుత్వం, ఏ పరిస్థితిలోను కూడ రొందరుగా ఆదుకు చేయాలనే కోరిక, ఆకాంక్షవుంది. ముఖ్యమంత్రిని నమ్మవేమే జరుగిపలసిన్నుంది. ఖుర్రాగారిలో మాట్లాడడం జరిగింది, మొన్ని కూడ పున ముఖ్యమంత్రిగారు ఇా ట్లాడిన్నట్లుగా ప్రతికలలో వచ్చిందని పినవి చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం :— సెంట్రల్ వాటరు కమీషనువారు ఆమోదించినటువంటి వంశధార రెట్రో ఛానలు—వారు ఏ ఏ సంప్రదింపులలో దానిని ఆమోదించడం జరిగించో ఆ ప్రతులు ఏమైనా పుంటే దయచేసి సభ్యులకు సమర్పించపలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్ష, ఎమిరి ఆధ్వర్యమున నేను ఫొందేషను చేశాను. అది పార్ట్‌ఆఫ్ స్టేజి2, అవుతుంది. స్టేజి 2కు యింకొక్లియరెన్సు రాలేదు. క్లియరెన్సు వచ్చినప్పుడు అది పార్ట్ ఆఫ్ స్టేజి 2, అపుతుంది.

శ్రీ టి. సీతారాం :— క్లియరెన్సు రానప్పుడు, వంశధార రైట్ ఛానలు కొరకు అక్కడ జరిగినటువంటిది ఎమిటీ? ఏ నగ్జెక్ట్ మీద దిస్కషన్సు జరిపారు? ఏమిటి పైనల్తెజ్ అయింది? క్లియరెన్సు కొరకు కాకపోతే దేనికొరకు జరిగింది?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :- అధ్యక్ష, 20 ఎకరములు యింతకుముందు సాగుదలలో ఉండింది. నీటిపారుదలలో ఉండింది. అక్కడ ప్రాజెక్టు స్టేజి-1 కట్టిన తర్వాత నీటికి యిబ్బంది వచ్చింది. అందువల్ల స్టేజి-2 దారా మసము వెయిట్ చేయకుండా వెంటనే ప్రారంభిస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో పునాదివేసి కుడి కాల్వ పని ప్రారంభించడం జరిగింది. ఇది పార్ట్-2 వంశధార అపుతుంది. కాబట్టి పార్ట్ ఆఫ్ ది స్టేజి-2 అచుతుంది.

ANNOUNCEMENT

re ; Time for Receipt of amendments to the bills;

MR. SPEAKER ; I am to announce to the House that Amendments to the following two bills will be received upto 5 P. M. to-day the 27 February, 1984 :

1) The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualification (Amendment) Bill 1984.

2) The Andhra Pradesh Irrigation Utilisation and Command Area Development Bill, 1983,

BUSINESS OF THE HOUSE

SRI D. MUNUSWAMY ; Sir, before taking up this calling attention I want to say onething. Last time when this calling attention came you postponed stating that the hon'ble Chief Minister was absent on that day. In this issue the hon'ble Chief Minister visited that particular place and he has seen all the things there. So, we want this calling attention.

re : Harassment and killing of a Harijan Youth by High Caste Landlords in Thujalpur village, Danakonda taluk, Nizamabad district.

Should also be postponed and you must get answer from the hon'ble Chief Minister.

MR. SPEAKER : Alright. It is postponed,

PAPERS LAID ON THE TABLE.

1) re : Copies of G. Os of A. P. Motor Vehicle Taxation Act, 1963.

Sri S. SATYANARAYANA ;- Sir, I beg to lay on the Table of the House, copies of the notifications issued in the following G. Os. as required under sub-section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

Rs-

G. O. No : and Date.	Date of publication in A. P. Gazette.
1. G. O. Ms. No : 371. TR & B) (Tr- II)., Dt : 5-8-1983	25-8-1983.
2. G. O. Ms. No. 391. TR & B (Tr. II)., Dept., dt. 26-8-1983	30-8-1983
3. G. O. Rt. No. 735, TR & B (Tr. II)., Dept., Dt. 12-8-1983.	16-8-1983.

2) re- Copy of notifications, required under section 69 of the A. P. Panchayat Samithis & Z. P., Act, 1959.

Sri T. Jeevan Reddy :—Sir, on behalf of Sri K. Ramachandra Rao, Minister for Panchayati Raj, with your permission, I beg to lay on the Table of the House, copies of the notifications issued in G. O. Ms. No : 325, P. R. (Sam. I)., dt : 18-5-1983 and G. O. Ms. No : 167, PR (Sam. I) dt : 9-3-1983 and G. O. Ms. No : 167, PR

(Sam. I) dt : 9-3-1983 and published at pages I—II of Rules supplement to Part—VII extraordinary of the Andhra Pradesh Gazette dt : 18-5-1983, as required under Sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

3) re— Copy of amendment as required under Sub-section (4) of Section 72 of the A. P. Excise Act, 1968.

Sri T, Jeevan Reddy :— Sir, I beg to lay on the Table of the House, a copy of the amendment to Andhra Pradesh Denatured Spirit and Denatured spirituous preparation Rules, 1971 issued in G. O. Ms. No : 540, Revenue dt : 19-3-1983 and published in Rules supplement to Part-II Extraordinary of the Andhra Pradesh Gazette dt : 13-9-1983 as required under Sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

4) Re- Copy of amendment to A. P Foreign Liquor & Indian Liquor & Indian Liquor Rules 1970.

Sri T. Jeevan Reddy :— Sir, I beg to lay on the Table of the House, a copy of the amendments to the Andhra Pradesh Foreign Liquer and Indian Liquer Rules, 1970 issued in G. O. Ms. No : 1509, Revenue (E) Dept., dt : 3-11-1983 and published in the Rules Supplement to part-II Extraordinary of the Andhra Pradesh Gazetta dt : 11-11-1983, as requrred under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

MR. SPEAKER :— Papers laid

GOVERNMENT BILLS

THE ANDHRA PRADESH PREVENTION OF DANGEROUS ACTIVITIES OF COMMUNAL OFFENDERS BILL, 1984.

Sri Ch. V. Ramajogaiah :— Sir, on behalf of the Chief Minister, with your permission, I beg to move for leave to introduce the Andhra Pradesh Prevention of Dangerous Aetivities of Communal Offenders Bill, 1984.

MR. SPEAKER :— Motion moved.

The question is :

"that leave be granted to introduce the Andhra Pradesh Prevention of Dangerous Activities of Communal offenders Bill, 1984."

The Motion was adopted and the Bill was introduced.

Annual Financial Statement (Budget) for 1984—85.
(General Discussion)

శ్రీ వి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :- అధ్యక్షా, తెలుగుదేశం ప్రవేశపెట్టిన బడ్జెట్టు చూస్తే యీ ప్రభుత్వం యే విధంగా యీ రాష్ట్రాన్ని దివాళాతీయిరానికి తీసుకొని వెడుతున్నదనేది మనకు అర్థం అవుతోంది. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ అధికారానికి రాకముందు యెన్నో ఎలక్షన్స్ వాగ్దానాలు చేసినారు. ఆ వాగ్దానాలన్ని గాలిలో వదిలిపెట్టి యీనాడు వ్యవహారాన్ని సాగిస్తున్న ప్రభుత్వాన్ని యేమనాలో నాకు అర్థం కావడంలేదు. టు పాయింట్స్ ప్రోగ్రాం ఏ ప్రభుత్వం ముందు ఉంది. ఒకటి ఫ్రీజ్ రెండవది పీజు, ఇవి రెండు ప్రభుత్వానికి అసలు కార్యక్రమాలులేవు. అన్నిటికంటె ముఖ్యంగా మన ముఖ్యమంత్రిగారు యెన్నికలలో పబ్లిసిటి చేస్తూ ఒక గీత పారిశ్రామికుడు చెట్టు ఎక్కుతూ ఉంటే "ఎమ్మెల్యే గా నంపిస్తే రమూల పరిపాలనలో నీకు యీ బాధ తప్పలేదా?" అన్నారు. పాపం రాడిచెట్టు ఎక్కిన కార్మికుడు అనుకున్నాడు రామారావుగారు పదవిలోకి రాగానే లిఫ్ట్ ఎక్కిస్తారు అనుకున్నాడు. కాని 18 నెలలు అయినా కాని అతనికి యీ బాధ తప్పలేదు. లిఫ్ట్ వచ్చే పరిస్థితి కనపడలేదు. ఒక్క వాగ్దానం కూడా ఫుల్‌ఫిల్ కాలేదని ప్రజలు అనుకుంటున్నారు. 1982—1983లో ప్లాన్ బొట్‌లే రూ. 630 కోట్లు. కాని యీ ప్రభుత్వం రూ. 571 కోట్లు మాత్రమే యెందుకు ఖర్చు పెట్టగలిగింది? మన జయపాల్ రెడ్డిగారు, వెంకయ్యనాయుడుగారు యీ విషయంలో చాలా విపరాలు చెప్పినారు. నేను మరల వివరాలలోనికి వెళ్ళడం మంచిది కాదు. ఎందుచేతనంటే బడ్జెట్టు ఫ్రీజ్ చేసినారు. నాన్‌ప్లాన్, ప్లాన్ కూడా ఫ్రీజ్ చేసినారు. దీనివల్ల దాదాపు రూ. 70, 80 కోట్లు యీ బడ్జెట్టులో ఫ్రీజ్ అయిపోయింది. దీనివల్ల ప్లాన్ అంతా తలక్రిందులయి పోయింది, మరల బడ్జెట్టును ప్రవేశపెడుతూ రూ. 898 కోట్లు ఖర్చు పెడుతున్నామని పోయిన సంవత్సరం దానికంటె యిది యెంతో యెక్కువ అని చెప్పినారు. కాని యీ నాడు యీ ప్లాన్ ఖర్చు చూస్తే యీ నాటివరకు దీనిని రివైజ్ అని రూ. 20 కోట్లు తగ్గించినారు. రూ. 874 కు కుదించినారు. కాని రూ. 448 లు మాత్రమే ఖర్చు పెట్టినారు. అంటే 49 పర్సంటు జనవరి ,చివరి వరకు మీ ప్రభుత్వం ఖర్చు పెట్టగలిగింది. ఈ వచ్చే రెండునెలల లోపల మిగతా 50 పర్సంటు ఖర్చు పెట్టగల్గుతుందా? అంటే సామాన్య జనానికి యిది ఖర్చు పెట్టలేరని అర్థం అవుతున్నది. కాబట్టి రూ. 113 కోట్లు చూపిస్తున్నారు. తర్వాత ఎక్సెస్ ప్రజల పైన రూ. 100 కోట్లు వేసినారు. అంటే దాదాపు రూ. 215 కోట్లు వరకు మైనస్ బడ్జెట్టు యీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తర్వాత దీనిని ఎట్లా పూరిస్తారు? పన్నులు యేమీ చూపించలేదు. కాని

పొదుపు కనపడడంలేదు, ఇదంతా చూస్తూఉంటే యీ ప్లాన్ ఖర్చును రూ. 250 కోట్లు పరకు యీ ప్రభుత్వం ఖర్చు పెట్టలేదు. కాబట్టి యీ విధంగా మైనస్ బడ్జెట్టును ప్రకటించడానికి యీ ప్రభుత్వం సిద్ధపడింది; అంటే యీ రాష్ట్రాభి వృద్ధిని కుంటుపరచి సర్వనాశనం చేసే విధంగా పెట్టింది కాని. ఆర్థికంగా యీ రాష్ట్రాన్ని బాగుచేసే ఉద్దేశ్యంతో రాలేదు.

తరువాత 1983-84లో కాపిటల్ రిసీట్స్ చూస్తే 62.7 పర్సెంటుస డిక్లయిన్ అయింది. 1982-83లో కాపిటల్ రిసీట్స్ రు. 84 కోట్లుంది. 1983-84 లో రు. 67 కోట్లుంది. అంటే 62 పర్సెంటు, కాబట్టి ఎటుచూచినా దివాలాకోరులనుచే ఏనుడు 11-0
రున్నది. ప్రజలను ముద్దరించే విధంగా ఇదిలేదు. 1983 జనవరి - మార్చి మధ్యలో రాష్ట్రప్రభుత్వము డెవలెప్‌మెంట్ ఆక్టివిటీస్‌కు ఒక పైసా కూడా ఖర్చు చేయలేదు. జనవరి - మార్చిలో ప్లాన్, నాన్ ప్లాన్‌లో ఫ్రీజ్‌చేశారు. తరువాత సెంట్రల్ గవర్న్ మెంటు డ్రవుట్ ఫండు యిచ్చారు. దాన్ని మాత్రమే ఖర్చు చేశారు. దానినే ప్రభుత్వము యొక్క ప్లానింగునకు అడ్జెస్ట్ చేశారు. 1984 లో జనవరి నుండి మార్చి వరకు ఈ ప్రభుత్వానికి ప్రయారిటీ ఏదనేది అర్థంకాపడంలేదు. మైనర్ ఇరిగేషన్‌లో మొత్తము 10 పర్సెంటు ఫ్రీజ్ చేశారు. ప్లానింగులో, నాన్ ప్లానింగులో మైనర్ ఇరిగేషన్‌కు పైసా కూడా ఖర్చు చేయలేదు. ఈ సంపత్సరము ఎట్లా ఈ పీపుల్ పర్వైవింగ్ అంటే-

This Government wants to survive one year with drought and the second year with flood funds. In this way our Sri Rama Rao is running the Government.

1955-82 వరకు మా కాంగ్రెసు పార్టీ రాష్ట్రము యొక్క ప్రగతికి ఏ విధంగా పోషణం చేసిందంటే ఫుడ్‌గ్రెయిన్ విషయంలో 1955 లో 56 లక్షల టన్నులుంటే 1981-82 లో 114 లక్షల టన్నులకు పెరిగింది. జనరేషన్ విషయంలో 293 కి. వాట్స్ 1955-56లో వుంటే, 1981-82 లో 10 వేల కి. వా. కు పెరిగింది, కోల్ ఉప్పత్తి 1955-56లో 16 లక్షల టన్నులకు పోయింది. అదే విధంగా 18 వేల కి. మీ. వుంటే 1982 లో 34 వేలకు కి. మీ. కు పోయింది.

I am not speaking about the Panchayat Samithis and Zilla Parishads roads.

ఆరోజు 28 లక్షలు మాత్రమే స్కూలు పిల్లలు చదివేవారు. ఈరోజు 64 లక్షల మంది పిల్లలు చదువుతున్నారు. ఇది మా ప్రభుత్వము 1981-82 వరకు చేసిన కార్యక్రమం. ఆనుపత్రులు ట్రైం గ్రూస్తే ఆరోజులలో12,340 బెడ్స్ వుంటే,

ఈరోజు 22,763 చెడ్స పున్నాయి. దీనిన్ల సంబ్ధ్ధంగా ఎంతని చెప్పినా, ఇంకా చాలాచోటకు జరుగవలసి వుంది. విద్యుదీకరించ చూస్తే 1981 నాటికి 17,82౯ గ్రామాలు అంటే 65వర్సెంటు విద్యుద్దీకరణ చేయబడ్డాయి...మిగిలిపోయింది చిన్నచిన్న పల్లెలుతాండాలు మాత్రమే వున్నాయి. కొంది ప్రాంతాలలో వున్న గ్రామాలు ఎప్ప, మిగతా అన్ని గ్రామాలు కవర్ అయ్యాయి. ఎమర్జెన్సీ పరిస్థితులలో వెనకటిమంత్రి మన మిత్రులు ఎండ్ సేవా 35 సంవత్సరాల కాలములో కాంగ్రెసు ఏమిచేసింది, ఏమి చేసిందని అంటున్నారు. 35 సంవత్సరాలలో మేము ఇంకేమీ కాబట్టి ఒక సంవత్సరములో మీరు ఏమీ చేయలేదు. చేసినట్లుగా ఎంతసేపు చెప్పుకుంటారు ? కాని మేము చేసిన కార్యక్రమాలను ఓడించినట్లుగా చూపించుకుంటే మేము ఏమి చెప్పాలి. పోయిన సంవత్సరములో గ్రామీణ విద్యుదీకరణకు రూపాల్ ఎలక్ట్రిఫికేషన్‌కు ఎంత ఖర్చుచేసిందో అని అడుగుతున్నాను. ప్రోగ్రెస్ ఎలా జరిగిందంటే రూపాల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ వారు యిచ్చిన డబ్బులోనే ఈ గ్రామీణ విద్యుదీకరణ ఆస్కీమును అమలుచేస్తున్నది. ఎలక్ట్రిసిటీ మంత్రిగారు అందరి ఎం. ఎల్. ఏలను ఉత్తరాలు వ్రాశారు. అందులో మీకు కావలసిన రెండు గ్రామాలను సెలెక్ట్ చేయమని కరెంటు యిస్తామని అన్నారు. నేను అనుకున్నాను. స్టేట్‌గవర్నమెంటు బడ్జెటు నుండి ఇస్తారని అనుకున్నాను. అది కాదు. కార్పొరేషన్ వారు మంజూరు చేసిన గ్రామాలలో నుండే మీరు సెలక్ట్ చేయమని అంటున్నారు. అది ఎలా వుందంటే అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుంది. మీరిచ్చే డబ్బు ఎక్కడనుండి తెస్తారని అంటున్నాను. ఇప్పుడు చెప్పిన గ్రామాలు ఈ సంవత్సరము కాకపోయినా వచ్చే సంవత్సరము మీరు ఎలాగూ చేస్తారు. ఈ విధంగా మీరు యిచ్చేది లేనప్పుడు అబద్దాలు శాసన సభ్యులకు ఎందుకు వ్రాస్తారు ?

(Sri E Vasudeva Rao in The Chair)

అగ్రికల్చరు సెక్టారు బడ్జెటుచూస్తే ఒక సంవత్సరము అడ్వర్స్ క్లైమేట్‌లో పరిధాన్యానికి రు. 185 లు రెమ్యునరేటివ్ ప్రయిస్ యిచ్చేట్లు చూస్తామని అన్నారు. రు. 1.85 ల ప్రకారం ఏ సొసైటీ ఎక్కడకొన్నదని? అడుగుతున్నాను.? ఎందుకు అబద్దాలు ఆడుతున్నారు ? మీరు రెమ్యునరేటివ్ ప్రయిజ్ యిప్పలేరు. ఎందుకంటే మిల్లర్లతో మీరు కుమక్కయినారు. రు 160 ల కంటే ఎక్కువ రెమ్యునరేటివ్ ప్రయిజ్ రైతుకు రావటంలేదు. ఇపుడు రైతు రు. 135–140 లకు అమ్ముకొంటున్నాడు. ప్రొక్యూర్‌మెంట్ మీద ఎక్కువచేశారు. దానివల్ల ఏమి జరిగింది ? మీరు చేపట్టే కార్యక్రమాల వల్ల మిల్లర్లు మాత్రమే లక్షలు ఆర్జిస్తున్నారు. లక్షల టన్నుల బియ్యము ఈ రాష్ట్రము నుండి బయటకు పోతున్నవి. దీనివల్ల అన్నపూర్ణ అని పేరొందిన ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం కొరత ఏర్పడింది. రు 4-00 నుండి 4-50రు.ల

ఎరువు వియ్యం లమ్ముతున్నారు. రెండు రూపాయల కే. జి. వియ్యము ప్రతి కుటుంబానికి యిస్తామని ప్రకటించిన ఈ ప్రభుత్వము ఐదుగురు మెంబర్లున్న కుటుంబానికి 10–15 కె. జి. లు మాత్రమే ఇస్తున్నారు. అయితే వారికి ఆప్షనల్‌గా కాపలసింది 50 కే.జి. లు మిగతా 40 కే. జి. లు రు. 4–50లకు కొనుపలసి వుంటున్నది. దీనిపైన మీరు చేసిన కార్యకర్తిమం ఏమి చేస్తుందో క్లియర్‌గా కనబడుతున్నది. ఫర్టిలైజర్సుకి రెండు రూపాయలను కే. జి. వియ్యాన్ని 50 కే.జి.ల పరకు కొనేఅవకాశము కల్పించండి. ఎవాలిషన్ ఆఫ్ ల్యాండ్ టెక్స్ అన్నారు. ఎవరికి చేశారు ? 10 ఎకరాలను తక్కువ వున్నవారికి ఇదివరకే అవాలిష్ చేశారు. ఇపుడు మీరు అప్పర్ మిడిల్ క్లాస్ ఫార్మర్స్‌కు చేశారు. దాదాపు 80 పర్సెంటు ఫార్మర్స్ ఇదివరకే ఏపర్ అయ్యారు. 20 పర్సంటు మాత్రమే వారంటివారు వున్నారు. రాష్ట్రీ రెవిన్యూ రిసీట్స్ చెబ్బతిన్నాయి. మీరు ధనవంతులను మాత్రమే లాభముచేశారు. మేము అందరి వేదలను సహాయం చేస్తున్నామనేది అబద్దం.

వన్‌న్యూపర్ పర్సయిస్ మాస్తే రు. 1 లు 1-50 లు బార్డరువుంది. జిల్లాలో రు. 5 లు 5-50వరకు ధరపోయింది, ఆయిల్ కే.జి 20లు, హరగాయలు ధరపెరిగింది.పొడ్యూసర్‌కు గిట్టుబాటు ధర రావడంలేదు. రు. 4 లు కే.జి వంకాయలుమీద ప్రొడ్యూసర్‌కు ఒక రూపాయి మాత్రమే దొరుకుతున్నది. మార్కెటు కమిటీలు రైతులకు సహాయం చేసేదానికి బదులుగా దివాలా చేస్తున్నాయి రైతులను. దీన్ని అరికట్టడానికి ఈ ప్రభుత్వము ఏమిచేసింది ? ఈ ప్రభుత్వము పెచ్చిన లరువాలి ఏ ఆఫీసరుకు కూడా భయం పోయింది. మనము ఏమైనా చేసుకోవచ్చు అవే ధీమాలో వున్నారు ఆఫీసర్లు ఈనాడు.

No body is there to check and to check us.

ఈ విధంగా పరిస్థితి వచ్చింది. చెప్పడం లప్ప, చేసే పరిస్థితిలేదు. రైతులను లూటీ చేస్తున్నారు. వ్యాపారస్తులతో కుమ్మక్కయి, మార్కెటుకు వచ్చే సరుకును మేమే కొనిపెడతామని చెప్పి, సరుకును మార్కెటుకు రానివ్వకుండా చేస్తున్నారు.

ఈ పరిస్థితులు యీ అగ్రికల్చరల్ సెక్టార్‌లో ఉండడంపల్ల రైతు నష్ట పోతున్నాడు, ఇక వీకర్ సెక్షన్ ప్రోగ్రాము మేము తీసుకొన్నది 20 పాయింటు ప్రోగ్రాము ఉన్నదంటే అది ఇండియాలోనే కాకుండా మొత్తం ప్రపంచంలోనే దానికి ఆప్రిసియేషన్ వచ్చింది. మా ప్రోగ్రామును ప్రగతివధం ప్రోగ్రాము 15 పాయింట్లుగా చేసారు. తెలుగుదేశం ప్రభుత్వం వేసుకున్న ప్రగతిరధం ప్రోగ్రాముకు మరల సెంట్రల్ గవర్నమెంటు నుంచి సబ్సిడీ రూపంలో బ్యాంకుల నుంచి అప్పుల రూపంలో డబ్బు తేవాలి. ఈ బ్యాంకులు డబ్బు ఎక్కడిది? ధనవంతులకు సహాయం

చేస్తున్న వ్యాయంలను నేషనలైజ్ చేసినందువల్లనే యీ పైరులు రాగుపడ రున్నారు. కాని దీనిని కూడా సక్రమంగా ఇంప్లిమెంటు చేసే పరిస్థితి యీ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. తరువాత యీ ప్రభుత్వం లక్షి మందికి యిచ్చేపున్నారు. కాని ఒక్క హౌసింగ్ సైట్ ఒక్క ఎకరం కూడా దానికొరకు ఎక్వయిర్ చేయలేదు. మేము యిచ్చిన భూమిని పట్టాలు రూపంలో యిచ్చారు తప్ప ఏమీ లేదు. నా నియోజకవర్గం యీ పూరి గుడిసెలో ఉంటాడా, అని ఉపన్యాసాలు చెప్పి వారికొరకు 20 లక్షలు యిళ్ళు కడతామన్నారు. ఎక్కడ ఉన్నాయి ఆ ఇళ్ళు? ఎక్కడా కనిపడదం లేదే. కడుతున్నవి ఏమైనా ఉంటే అవికూడా కంప్లీట్ కాలేదు. నేను ఎన్నో బిల్లాలు తిరిగి చూసి వచ్చాను. మా జిల్లాలో అయితే ఒక యిల్లూ లేదు. మహబూబ్‌నగర్ జిల్లా, వరంగల్ జిల్లాలో కూడా నాకు ఎక్కడా కనపడడంలేదు. 2 లక్షల ఇళ్ళు కట్టడానికి ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యిచ్చి తరువాత దానిని 2. 2 లక్షల ఇళ్ళకు చేసారు. దానిలో 40 శాతం యిళ్ళు కంప్లీట్ అయినాయి. అంటున్నారు కాని ఒకటి కంప్లీట్ కాదెదు.ఒక హౌసు కూడా కంప్లీట్ కాలేదనేది యీ గవర్నమెంటు మీద నా చార్జి అని చెబుతున్నాను. తరువాత ప్రతి విషయంలోనూ యిట్లా మనకు మనము మోసము చేసుకునే పద్ధతి యీ గవర్నమెంటు అనుసరిస్తున్నది. ప్రతి బ్లాకులో 1000 యిళ్ళకు డబ్బు యిస్తామన్నారు.తరువాత 500కు అన్నారు. తరువాత 250కు తగ్గించారు.అక్కడ సిమెంటు ఉంటే డబ్బు ఉండదు. డబ్బు ఉంటే సిమెంటు ఉండదు. ఈ విధంగా యీ ఎడ్మినిస్ట్రేషన్ నడుస్తున్నది. ఇక మైనర్ ఇరిగేషన్ విషయంలో యీ ప్రభుత్వంకంప్లీట్‌గా నెగ్లెట్‌చేసినది, 1982-83, 1983-84 సంవత్సరాలలో పడ్డిన వర్షాలవల్ల జిల్లా పరిషత్తు చెరువులు గాని ఐ. బి. చెరువులుగాని తెగిపోయినాయి. వాటి రిపైర్స్‌కు డబ్బు ఎక్కడా ప్రొవైడ్ చేయలేదు. మా జిల్లాలో యీ సంవత్సరం ఫ్లడ్స్‌లో తెగిన చెరువులకు 66 లక్షలు కావలసివస్తే 22 లక్షలు ప్రభుత్వం డబ్బు యిచ్చింది. 1982-83 సంవత్సరంలో తెగిపోయిన చెరువులు కూడా యీ సంవత్సరం ఒకటీ రిపైర్ కాలేదు. ఇందువల్ల జిల్లాపరిషత్తులలో, పంచాయతీ సమితులలో ఉన్న మైనర్ ఇరిగేషన్ పనులు దెబ్బతింటున్నాయి. ఇక మేజర్ ఇరిగేషన్ విషయంలో-

Planning Commission has pulled this Government. They said, you first complete all on-going projects and till then we are not going to finance any new projects.

న్యూ ప్రాజెక్ట్సును అడిగినపుడు ప్లానింగు కమీషన్‌వారు పై విషయాన్ని కేటగారికల్‌గా చెప్పారు. ఈ సంవత్సరం బడ్జటులో యీ మేజర్ ప్రాజెక్ట్సుకు డబ్బు పెంచవలసిందిగా ప్లానింగు కమీషన్‌వారు సలహాయిచ్చారు. అయినా కాని యీ రాష్ట్ర ప్రభుత్వం యీ మేజర్ ప్రాజెక్టుకు పెంచినది.

what is the percentage, I am asking It is negligible.

ఆ పెండింగ్ మొత్తం మాత్రం మేము యిక్కడ గోలపెడితే యీ ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయింపు ఎక్కువ చేయడానికి ముందుకు వచ్చింది. ఇప్పుడు యీ ప్రాజెక్టులు కంప్లీట్ చాలాముఖ్యమైన యిటు తెలంగాణాలోనూ, అటు రాయలసీమలోనూ లభోహాలు ఏర్పడి వారిని నెగ్లెక్ట్ చేస్తున్నారని ఆందోళన చేస్తున్నందువల్ల పరిస్థితి చిన్నాభిన్నం అయ్యేదిగా ఉంది. కృష్ణా తెలుగుగంగ నీరు రాయలసీమకురాదని 70శాతంనీరు నెల్లూరుకు పోతుందని అనుమానం రాయలసీమ ప్రజలలో కలిగింది. కృష్ణా స్కీమునకు అసలు ఎక్కడ దబ్బు ఉన్నది? దీనికి సెంట్రల్ గవర్నమెంటు శాంక్షన్ లేదు. ప్లానులు సిద్ధంగా లేవు. అటువంటి స్కీమ 5 సంవత్సరాలలో పూర్తి అవుతుం దంటున్నారు. అంటే యీ తెలుగుగంగ ప్రాజెక్టుకోసం మన ముఖ్యమంత్రి రామారావుగారు పాతాళభైరవి సినిమాలో పరె 'సరిదా ఏమి నీకోరిక' అనగానే తెలుగు గంగ రావాలని వెంటనే చెప్పిస్తారేమో తెలియదు. ఇక శ్రీశైలం లెఫ్ట్‌కెనాల్‌కుగాను అది ఫారెస్టు డిపార్టుమెంటునుంచి వెడుతుంది కాబట్టి దానికి ఫారెస్టు డిపార్టుమెంటు పర్మిషన్ కావాలి. అట్లాగే రెగ్యులేటర్ కడతామన్నారు. రెండుసార్లు అప్రోజిషన్ వారితో మీటింగు జరిగింది. కాని రెగ్యులేటర్ విషయం తేలినా దానిని పెట్టలేదు. అక్కడ ఉన్నట్లుకూడా కట్టలేదు. ఎలక్ట్రిసిటీ లైను కొరకు సెంట్రల్ గవర్నమెంటు నుంచి పర్మిషన్ తీసుకోలేదు. కెనాల్ త్రవ్వడానికి పెండర్లు ఒక సంవత్సరం నుంచి పిలుస్తున్నారు కౌన్సిల్ చేస్తున్నారు ఎందుకంటే యీగవర్నమెంటుకు ఆలెఫ్ట్‌కెనాల్‌ను త్రవ్వపిలేసినే చిత్తశుద్ధిలేదు. ఆ ప్రాజెక్టు ఆ విధంగా నాశనం అవుతున్నది. ఇందుపల్ల తెలంగాణాలో అభోహా పెరుగుతున్నది. శ్రీరామపాదసాగర్ కాకతీయ కెనాల్ (ఎక్స్‌టెంషన్) రెండవ దశ అని మన ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేసారు. దానికి 5 కోట్లు ఎలాటుమెంటు చేసారు. ఇపుడు మరల ఏమన్నారంటే దానిని కూడా మొదటి ఫేజ్‌లో లింకుచేసాము కాబట్టి ఆ డబ్బు నిలుపు చేసామన్నారు. దానికి ముందు 35 కోట్ల రూపాయలు తరువాత రు. 5 కోట్లు కలిపి మొత్తం రు. 40 కోట్లు చేసి దానిని మరల 37 ½ కోట్ల రూపాయలకు తగ్గించారు. దానికిగాను 15 కోట్ల రూపాయల పెండర్లు పిలిచారు. మరల 15 కోట్ల రూపాయలు పెండర్లు పిలిచారు. ఇపుడు 2 ½ కోట్లు రిరీజ్‌చేస్తామంటే యీ 30 కోట్ల రూపాయలకు పెండర్లు పిలిచి ఏ విధంగా డబ్బు పేమెంటు చేస్తారు? ఈ శ్రీరామ పాదసాగర్ ఫస్ట్ ఎక్స్‌టెంషన్ స్కీమును పూర్తి చేస్తారు? ఇవన్నీ సామాన్యమైన విషయాలుకావు. శ్రీశైలం రెగ్యులేటర్ విషయంలో ప్రభుత్వం శ్రద్ధతీసుకోవడంలేదు. అక్కడ లెఫ్ట్‌కెనాల్ విషయంలో శ్రద్ధతీసుకోవడంలేదు. శ్రీరామసాగర్ ప్రాజెక్టు విషయంలో [illegible] ఇండిపెండెంట్ మీ పార్టీ ఉనికికే ముప్పు

ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నాను. ఇక రూరల్ వాటర్ సప్లయి విషయంలో ఎన్నో ఉపన్యాసాలు చెప్పారు. ఆ ఉపన్యాసాలు వింటూ ఉంటే నాకు భయం లయ్యేది. ఎందుకంటే ఆ ఉపన్యాసాల ప్రేమతో నేను రూరల్ వాటర్ సప్లయి మినిష్టరుగా ఉన్నాను. నా మీద ఎన్నో అభాండాలు చేసారు. వాటిమీద యీ ఎస్సెంబ్లీలో నేను ఛాలెంజి చేసాను.

I have challenged the Government to prove their allegations against me, but they are not prepared. I know very well they cannot prove.

ఈ సంవత్సరం యీ రూరల్ వాటర్ సప్లయికి 10 కోట్ల రూపాయలు తగ్గించారు. ఇందుమూల్ల ప్రొజెక్టుడ్ వాటర్ సప్లయికి గ్రాంటులలో ఏ మాత్రము ఇంటరెస్టు తీసుకోవట్లు చెలుస్తున్నది. ఇప్పుడు రిగ్స్ గ్రాంటులలో వేస్తామంటున్నారు. మేము చేసిన పథకం ప్రకారం యీ బోర్ వేసిన వెంటనే అది గ్రామంలో ఉపయోగపడాలని ఒక సిస్టమ్ ఎవాల్వ్ చేసాము. మహారాష్ట్రకు ఒక ఆఫీసరును పంపి ఆ సిస్టమ్ ఎవాల్వ్ చేసాము. బోర్ వేసిన వెంటనే పంపు బిగించారి.

ప్లాట్‌ఫార్మ్స్ కట్టాలి. 15 రోజులలో ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. ఈ ప్రభుత్వం రీగ్ ఓనర్స్‌లో కుమ్మక్కై, ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయడంలేదు. డిపార్టుమెంటులో స్టాఫ్ లేదు. ఒక పని చేయడానికి మూడు నుంచి ఆరు నెలలు వరకూ కూడా పడుతోంది. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించాలి. ప్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియాలున్నాయి. దాదాపు 1000 గ్రామాలున్నాయి. నల్గొండ, ప్రకాశం, కృష్ణా, గుంటూరులలో కూడా ప్లోరిస్ ఎఫెక్ట్ అయింది. మా ప్రభుత్వంలో ఒక స్కీము పెట్టబడింది. కాని దానిలో కొన్ని అసక్తతపకలు జరిగాయి. లగిన చర్యలు కూడా తీసుకోబడినాయి. ప్రొపర్‌గా పైపుని రెట్టిపై చేసి, అమలుచేసే ప్రయత్నం చేయాలి. నెదర్‌లాండ్ గవర్నమెంటు గ్రాంటు ఉంది కాని దానిని తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వారు ఇచ్చేది గ్రాంటు లోన్ కూడా లేదు.

1. Netherlands Government is prepared to finance but this Government is not taking any action to provide drinking water to these Flourine affected areas. This is a very serious charge of mine. More than 50% bore wells are not having platforms.

దానివల్ల క్రింద పడిన నీరు తిరిగి బోర్‌లోకి పోయే అవకాశం ఉంది. ఆ నీరే ప్రజలు వాడుకుంటారు. ఇప్పుడైనా బోర్స్ చుట్టూ పాట్‌ఫార్మ్స్ కట్టించే ఏర్పాటు చేయాలి.

2. Protected water supply is a permanent solution and bores are not permanent solution.

నాలుగుబుడ్డి నంపర్చారాల రహవారి రూ చోర్స్ పాడైపోరాయి. కనుక ప్రొటెక్టెడ్ వాటర్ నప్లయిచే పథకానికి ప్రాధాన్యం ఇవ్వాలి. నెక్కువ నంఖ్యలో పథకాలు ఎనా ఎన్నబోట ఎనీ వాటర్ నప్లయి స్కీములను చేపటితే బాగుంటుంది. రు. 1 ఎక్ష లోపరే వీటిని ఫూర్తిచేసుకోవచ్చును. గ్రామ పంచాయతీలు ఈ స్కీములను ఎంనంగా అమలు చేసుకోవచ్చును. కనుక దీనిని గురించి కూడా ప్రభుత్వం ఆలోచించాలి.

3. Regarding Industries, this has been the neglected subject in this State. My first charge is that you have nottaken any care to start new industries in the State.

మా ప్రభుత్వంలో బాగారెడ్డిగారి నాయకర్వాంలో ఎన్నో ఫైనెన్సులను పొందాము. కాని రూ రోజు పరూ ఫైనెన్సులు పొందిన ప్రాజెక్టులను తొందరగా పూర్తిచేసే ప్రయత్నం కాని క్రొత్త ఫైనెన్సులు పొందే ప్రయత్నం కాని చేయలేదు.

4. The Chief Minister never cared to meet the Industries Minister of the Centre when he was here. Three times he cancelled the programme. The Chief Minister is in charge of Industries portfolio and he has no time to discuss about the industries,

In this way the State is going to suffer. Whatever licences are got through APIDC, they are not published in the press. They are distributed to their own kith and kin. This is improper.

మంచి ఇండస్ట్రీలన్నీ కూడా తన స్వంత వారికి ఇప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని వేరే చెప్పనక్కరలేదు. ఈ ప్రభుత్వంలో ఎంతో కష్టపడి ఇటాలియన్ గవర్నమెంటుతో కొలాబ్రేషన్ సంపాదించి, స్కూటర్స్ ప్రాజెక్టు తెచ్చిపెడితే, ముఖ్యమంత్రిగారు తన వారికి ఇవ్వాలనే ఉద్దేశంతో ఛైర్మనునూ, డైరెక్టరును, ఎం. డి. ను కూడా ఇగ్నోర్ చేసి రస స్వంత వారితో మెయిన్ కెయిస్ చేసుకోడానికి చూసుకుంటున్నారు. తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి ఉపేంద్రగారి పట్ల ఒక ఆరోపణ ఉంది. తన కుమారునికి బెంగుళూరులో స్కూటర్స్ ఏజెన్సీకి ప్రయత్నిస్తునట్లుగా, మన రాష్ట్రంలో అయితే విమర్శలకు తావు ఏర్పడుతుందని, ఈ తెలుగుదేశం ప్రభుత్వం ర నంబంధాలు ఉండాలి. ఉంటేనే వారికి మాకు కూడా క్షేమం. కాని ఉండేటుగా కనిపించడంలేదు?

5. I will come to Law and order. I do not want to mention facts and figures because my learned friends Sri Venkaiah Naidu and

Sri Jaipal Reddy have already mentioned about the increase in crimes in the State and so I do not want to waste time by going into them again.

ఈ రాష్ట్రంలో ఆరుగురు D G P లు, 16 మంది ఐ. జి, లున్నారు. ఇంతా అడిషనల్ ఐ. జి. పి. లున్నారు. వీరంతా ఏమి చేస్తున్నారంటే, ఒకరు హాపుసింగ్, ఒకరు ట్రైనింగు, ఒకరు హూడా, ఒకరు ఆర్. టి. సి. ఈ రకంగా వివిధ డిపార్టు మెంటులను చూస్తుంటారు. శాంతి భద్రతల విషయంలో వీరికి సంబంధం ఉండదు. ఐ. పి. ఎస్. అధికార్లు మాత్రమే లా అండ్ ఆర్డర్ చూస్తారు. ఐ. జి. పి. రెపల్ డి. ఐ. జి. కి లగ్గించబడింది. ఇంటలిజెన్సుకు జూనియర్‌మోస్ట్ మాన్ పోస్ట్ చేయ బడినారు. దీనిని బట్టి ట్రైనును అణచివేయడానికి ఈ ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏ రకంగా ఉన్నాయో తెలుస్తోంది.

6. The post has been downgraded from the level of IGP to DIG and when a juniormost man in the State has been posted to Intelligence wing, one can know the importance that is attached for Intelligence wing.

ఇంటలిజెన్స్‌కి ఎంత ఇంపార్టెన్స్ ఉంది? రాష్ట్రంలో సత్సన్ట్స్ ఏ రకంగా విజృంభిస్తున్నారు? ఈ రాష్ట్రంలో తెలంగాణాలో 4, 5 జిల్లాలలోనూ, రాయలసీమలో ఒక జిల్లాలో, సర్కారులో ఒక జిల్లాలోనూ లా అండ్ ఆర్డర్ లేదు.

7. There is no law and order and there is no government. They are the government ruling there. They are running the Government- ఈప్రభుత్వానికీ ఇంటెలిజెన్సుతో సంబంధం లేదు. పని లేదు. తన దగ్గర కూర్చుని, వారి మీద వీరి మీద చెప్పేవారు కావాలి. ఇంటలిజెన్స్ ఆఫీసరు కాదు.

8. Kindly refer to 'Morarji Papers' by Arun Gandhi published by Visions Book Limited.
ఇవన్నీ పేపర్లలో ప్రకటించారు. డి. ఐ. జి. ఇంటెలిజెన్స్ విషయంలో

9. this has been published in so many books and journals.
ఆయన అధికారంలో ఉంటూ ఏ విధంగా అధికారంలో గలవెద్ద మనుషులకు ఉపయో పడతాడో అనేది సారాంశము.

10. Government weapons, government armoury, everything he can give. That great man is Mr. Appa Rao for raid. It is the job of the ACB and not Intelligence wing.

How do you expect law and order will be controlled in the State ? An honest and dynamic person like Sri Anandaram hasgone,

he has applied for leave and gone with frustration saying 'I cannot do anything here ', No I P S. Officer is happy.

ఎస్. పి.లు ఇన్‌ఫంక్షనింగ్ మాట్లాడుతారు. ఎస్. ఐ. డి. ఎస్.పి. లకు అసలులెక్క-ఉండదు. ఈ రకంగా ఉంచే లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఏరకంగా ఉంటుంది? పరిస్థితి ఎట్లా ఉందంటే ఒక మంత్రి చెప్పింది ఇంతో మంత్రికి నచ్చదు. ముఖ్యమంత్రిగారి పద్ద బియ్య ఉండదు.

11. To-day they know very well that they need not eare for them. Unless and until you respect your own colleagues, how is it possible for you to control law and order and administration ?

ఒక సహచరుడు అపమానం పాలయితే, మిగిలిన సహచరులు నోరు మెదపరు మెదపలేరు. నాకు చాలా పిటీ అనిపిస్తోంది వీళ్ళను చూస్తే, తతిమ్మా మంత్రులుకూడా భయపడుతున్నారు మాకు ఎప్పుడు ఏ గతి పడుతుందోనని. అతనికి అది ఎంత సిగ్గు చేటు అంటే దిస్‌మిస్ అయిన మంత్రికి. రోజూ పేపర్లో వస్తోంది.

He is not able to give a statement here.

There are certain press statements that he should be dismissed from T. D. P. There is some misunderstanding between them.

రంగనాయకులుగారిని మాఫీ చేసినట్లు మీకు కూడా మాఫీచేస్తాను అని ముఖ్య మంత్రి గారు అస్యూరెన్సు ఇచ్చారట. మరి ఆ కేసు ఏమయ్యిందో నాకు తెలియదు. అర్థం కావడంలేదు. ఆయన తిరిగి మళ్ళీ చైర్మన్ అయ్యారు.

శ్రీ పి. రంగనాయకులు :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ : గౌరవ సభ్యులు నామీద వచ్చిన ఆరోపణలో ఉన్నటువంటి నిజా నిజాలు తెలియకుండా, కోర్టులో పోలీసులు కేసు పెట్టిన విషయం కోర్టులో వారు వచ్చి ఏమీ జరగలేదు ఆ తప్పంతా నాది అని ఒప్పుకున్న విషయం తరువాత జర్జిగారు అక్విటల్ ఆర్డర్స్ ఇచ్చిన విషయం తెలియకుండా ఊరికే రంగనాయకులుగారిని క్షమించారు కాబట్టి అదేవిధంగా రామచంద్రరావు గారిని కూడా క్షమిస్తారని చెప్పడం భావ్యంకాదు.

It is a contempt of the House, Sir.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— ఆయనచేసిన తప్పుకు ఆమెతప్పు అని ఒప్పుకుందట, ఇది చాలా తమాషా.

I pity him. There is no contempt to speak in this House. He is my collcague, Sir, I have to respect him. I do not passx any remarks.

Now, Anti Corruption Bureau, Sir,

యాంటీ కరప్షను డిపార్టుమెంటు, దటీజ్ ఎ వండర్‌ఫుల్ డిపార్టుమెంటు. ఈ రాష్ట్రంలో, అవినీతిపరులను అంత మొందిస్తాను. చీల్చి చెండాడుతాను అని సినిమాలో

మాదిరిగా చెప్పారు. కానీ అధ్యక్షా, జరుగుతున్నది ఏమిటి? అయ్యా, రవీంద్ర రెండు రోజులు ఇంటిలిజెన్సులో ఉన్న ఆఫీసర్ను కూడా దానిలో ఉన్నారు. మాల్ను ఏమీ చేయలేదు. ఎవరినంటే వారిని టకటకా పట్టుకున్నారు. ముఖ్యమంత్రిగారికి ఎంత మంది మీద కోపం ఉంటే అంతమందిని పట్టుకుంటే ఈ రోజు ఆ కేసుల గతి ఏమిటి అధ్యక్షా.

They are not able to charge-sheet them. They are not in a position to file a charge-sheet against them.

ఎందుకంటే అన్నీ అవకతవకలు ఉన్నాయి. కాబట్టి వాళ్ళనందర్నీ సస్పెండు చేసినారు. వానిలో ఐదుగురిని తప్ప, అదీ ముఖ్యమంత్రిగారి మనుషులట, వాళ్ళకేమో 5 ఏళ్ళు, మూడేళ్ళు ఇంట్లో కూర్చోపెట్టి జీతాలు ఇవ్వాలి.

There is no case against them. No proper investigation.

అధ్యక్షా, అటువంటి పరిస్థితిలో ఇప్పుడు 185 కేసులు అయినాయి ఈ ప్రభుత్వం వచ్చాక, దానిలో 90 మంది నా కులం వాళ్ళు.

Let them be from any caste. Every corrupt man should be punished. That is my opinion.

ఒప్పుకుంటాను అధ్యక్షా, డెమొక్రసీలో చాలా అవసరం. బి. సి లు ఎస్. సి లు 90 మంది కాని, ముఖ్యమంత్రిగారి కులం వాళ్ళు ఐదుగురే, వాళ్ళను సస్పెండు చేయలేదు.

They are working Some Officers are still working. They are lakhiers and karodpathies.

వారికి రు. 40 కోట్లు, రు. 1 కోటి, 40 లక్షలు, రు. 30 లక్షలు, రు. 20 లక్షలు ఆస్తులున్నాయి.

These people are not corrupt, because they must be relatives or close people of the Chief Minister.

వాళ్ళంతా చుట్టాలు, దగ్గరవాళ్ళు, కాబట్టి నేను చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో న్యాయంగా, ధర్మంగా పరిపాలన సాగడంలేదు.

They want to harrass certain certain caste and community people. It is not good in the interest of the good administration and democracy.

అధ్యక్షా, ఒక వ్యక్తి ఈ రాజకీయాలకు రెండున్నర ఎకరాలతో మాత్రమే వచ్చాడు. సైకిలు కీరాయి ఇవ్వడానికి,

he was not having money. That man is now Karodpathi He is the extra Constitutional authority He can get any file from any Minister or any Officer He is more than a Chief Minister and he is de-facto Chief Minister.

ఆ మనిషి ఎంతో ఎంతో ఎంతో ఎంతో ప్రభుత్వంలో మంత్రిగా ఉంది ముఖ్యమంత్రిగారికి అల్లుడుగా ఉండి చంద్రబాబునాయుడు, ఎవర్ని ఎక్కడ ఉండో అక్కడ పట్టుకోవాలి. ఒక లక్ష, రెండు లక్షలు, మూడు లక్షలు వీళ్ళంతా ఎందుకు.

మా దగ్గర రు. 20 లక్షలు సంపాదించి ఉండవచ్చు కానీ ఇప్పుడు రు. 20 కోట్లు అయినాయి.

I am more unhappy over all these things We must see that the corruption is rooted out

On the Head of the Speaker's Chair, It is written like this-- "Satya Meva Jayathe".

సత్యమేవ జయతే, గ్రేవెట్టు మిస్టిమ్ అయిపోయింది, అధ్యక్ష, ఈ రోజు హౌస్‌లో ఎవరి చేతిలో అధ్యక్ష, ముఖ్యమంత్రిగారి చేతిలో అధ్యక్ష, వారు ఈ సభలో ఏమి చెబుతారో, ఆ నోటి ఏమి చెబుతారో వారికే అర్థం కాకుండాఉంది. మీ ముందు సత్యానికి అన్యాయం జరుగుతోంది అధ్యక్ష, మొన్ననే ఇక్కడ అన్నారు, రక్తం చిందిస్తాను. అవసరమయితే జీవితాన్ని ధారపోస్తాను కౌన్సిల్ రద్దుకు, నేమ్ వర్డు అక్కడనేను అనలేదుకాని అనలేదు. పేపర్లు ఒప్పు వ్రాసాయి అన్నారు. పేపర్ల వాళ్ళ మీద ప్రివిలేజ్ మోషను తేవాలా? ఒప్పు వ్రాసినందుకు లేకపోతే ముఖ్యమంత్రిగారి మీద తేవాలా? మీరు చెప్పండి అధ్యక్ష.

దేశం చాలా క్లిష్ట పరిస్థితిలో ఉన్నది. ఏ దేశం అధ్యక్ష? తెలుగుదేశం

We want that you should rule the State for 5 Years.

అధ్యక్ష, ఆరు కోట్ల ప్రజల తెలుగుదేశం మాత్రంకాదు. పార్టీ అధ్యక్ష. కాబట్టి రు క్లిష్ట దశనుంచి మీరు తప్పుకోవాలంటే, ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పార్టీ ప్రణాళికను అమలుచేయాలి. అది మీరు పదలిపెట్టి గాలిలో సాము చేస్తున్నారు. ఎందుకు?

It is not good in the interests of you We will be very happy if you rule the State for 5 full years.

తెలుగుదేశం పార్టీ 5 సంవత్సరాలు రాజ్యం చేస్తే మాకు 20 ఏళ్ళు ప్రజలు పట్టంకడతారు మా పార్టీకి. కాబట్టి వారు వారి ప్రణాళికను అమలుచేయండి. వుయ్ విల్ హాపీ.

ఈ రోజు ఈ దేశంలో భాషయొక్క ఉన్మాదం, రీజనల్ ఉన్మాదం. మత ఉన్మాదం, కుల ఉన్మాదం విపరీతంగా పెచ్చు పెరిగిపోయింది. దీనిని కంట్రోల్ చేయడం చాలా అవసరం, భాష పైన అభిమానం ఉండవలసినదే. ప్రాంతం మీద అభిమానం ఉండవలసినదే. కానీ ఆ అభిమానం దురభిమానం పెరిగి దారి తీస్తుంటే యిది ఈ దేశ విచ్ఛిత్తికి దారి తీస్తుంది.

ఆంతదూరం పోవడం మంచిదికాదు. ఈ రోజు దేశంలో,

Every right thinking man has to think about the type of Government and functioning of the Government.

పార్లమెంటరీ డెమక్రసీ కావాలా ? ప్రెసిడెంట్ టైప్ ఆఫ్ గవర్నమెంట్ కావాలా ఆన్నది చాలా అవసరం.

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

The viable State may be there. This, we have to think very carefully.

అదేకాదు భాషా ప్రయుక్త రాష్ట్రాలు కావాలా ? viable States కావాలా ? చిన్న చిన్న రాష్ట్రాలు కావాలా అన్నది చాలా ముఖ్యం. ఈ రాష్ట్రాల యొక్క యూనిటీకి,భవిష్యత్తుకు డెమక్రసీ కలకాలం నిలవడానికి లింకింగ్ కంటే వేరే గత్యంతరం కనబడడంలేదు. సంకుచిత భావాన్ని ఈ రోజు విడనాడాలి. ప్రాంతీయతత్వాన్ని అంతకంటే విడనాడాలి. ఈ దేశంలో ఒక భాషకు రెండు లేక మూడు రాష్ట్రాలు వుండడంలో తప్పేమిలేదు. అయినా ప్రజలకు నేపచేసే పరిస్థితులలో, రాష్ట్ర అభివృద్ధికై ఏ రాష్ట్రం ప్రజలయొక్క జీవన పరిస్థితి, వారి స్థాయి మెరుగుపడే విధంగా వుండే రాష్ట్రం ఏ విధంగా వున్నా తప్పలేదు. కాబట్టి ఈరోజు దేశాన్ని 40, 50 రాష్ట్రాలు చేసి. . . .

(INTERRUPTIONS)

SRI MD. RAJAB ALI : Point of order, Sir.

ఇప్పుడువారు ఈవోటింగ్ ముగింపు ఉపన్యాసం ఎంత గొప్పగా, ఎన్ని గంటలైనా మాట్లాడవచ్చు కానీ, రాష్ట్రాలకు చిచ్చు పెట్టే విధంగా ఉపన్యాసాలు చేయడం సమంజసమా అవి ఆడగదలచుకున్నాను. నాగరికత, సంస్కృతి కలిగిన ఈరాష్ట్రాన్ని మూడు ముక్కలుచేసి ఘనతవహిస్తా అనే ధోరణిలో ఉపన్యాసం సాగుతూ వుంటే, ఎంతవరకు వినదగినదని, భాషా ప్రయుక్త రాష్ట్రాన్ని నిలబెట్టుకున్న త్యాగాలకు ప్రతి ఫలంగా ఉపన్యాసాలు సాగడం, ప్రాంతీయ దురభిమానాలను రెచ్చగొట్టే ఈ విధమైన ఉపన్యాసాలు సాగడం ఎంతవరకు సమంజసము అని అడుగుతున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— ఇందులో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమి. ఈ హౌస్‌లో నేను కూడా గౌరవ సభ్యుడినే. హిందీ మాట్లాడేవారికి అయిదు రాష్ట్రాలు వున్నా ఫరవాలేదు, కానీ తెలుగు మాట్లాడే వారికి అయిదు రాష్ట్రాలువుంటే సంస్కృతి పోతుందా. ఇందుకోరకే నేను ఫీల్ అవుతున్నాను. చాలా మంది మిత్రులు కూడా నాలో ఫీల్ అవుతున్నారు. ఎందుకంటే ఈ రాష్ట్రంలో భాష పేరు మీద, రీజియన్ పేరుమీద ప్రజలను రెచ్చగొట్టే పరిస్థితి వస్తున్నది. దేశ సమగ్రతకు భంగం కలుగుతుందని చెబుతున్నాను. ఇది మా పార్టీ పాలసీకాదు. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. కాబట్టి ఈ రోజు దేశం ముఖ్యం. అదే విధంగా ఈ రోజు ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్రం యొక్క, ప్రజల భవిష్యత్తుకు అవకాశం లేదు. బడ్జెట్ ప్లాన్ ఔట్‌లే చేసిన ప్పుడు కొండంతవుంటుంది.కానీ ఆప్లాన్ ఔట్‌లే అమలుచేసినప్పుడు మాత్రంఒకమారు $\frac{1}{3}$, $\frac{1}{4}$, తక్కువ చేస్తూ వుంటారు. దీని వలన రాష్ట్రం యొక్క భవిష్యత్తు, అభివృద్ధి దెబ్బతింటుంది. కాబట్టి కాన్‌స్టెంట్ డెవలప్ వుండే విధంగా ఫైనాన్స్ మినిష్టర్‌గారు చూడాలని కోరుతున్నాను. ఈ బడ్జెట్ ప్రజలకు అణుగుణంగా కానీ, తెలుగుదేశం ప్రామిస్ చేసిన ప్రణాళికకు అణుగుణంగా కానీ, పీకర్ సెక్షన్ యొక్క అభివృద్ధిని గురించి పట్టించుకోవడంలేదు. అబద్దాల రాముడు ప్రామిస్ చేసిన ఈ బడ్జెట్‌కు విలువ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. కాస్కరరావు :— అధ్యక్ష, వ్యక్తిగత భూషణ భూషణల కంటే సాధించిన ప్రగతి పథకాలు అనుకున్నవి చేయాలనుకున్న విషయాల గురించి బడ్జెట్ కన్‌ఫర్మ్ అయి మాట్లాడదలచుకున్నాను. ఈ ఆరు రోజులలోను 39 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ఘనమైన సలహాలు ఇచ్చారు. బ్రిటీష్ పార్లమెంటులో జరిగిన ఉపన్యాసాలు అప్పుడప్పుడు చదువుకున్నప్పుడు నేను ఇక్కడ ఈ ఆరు సంవత్సరాల నుంచి పార్టిసిపేట్ చేస్తూ, అసెంబ్లీ కార్యకలాపాలు చూస్తున్నప్పుడు, మన వాళ్ళు ఏమి తీసి పోలేదు అనే భావన వున్నది. అపోజిషన్ లీడర్‌గారు చక్కగా,హుందాగా ఎన్నో సలహాలు యిచ్చి, ఎన్నో మేలయిన విషయాలు చెప్పి, సాధించవలసిన అవసరాల గురించి వివరించారు. అదే విధంగా ఏ పార్టీకి సంబంధించిన నాయకులు, వారివారి పార్టీయొక్క విశేషాలను ప్రతిబింబించడమే కాకుండా, బడ్జెట్ ఋణంగా చదివి, విషయాలను విశదీకరించినందుకు వారికి నా ధన్యవాదాలు తెలుపుకున్నాను. క్రిందటి సంవత్సరం కేవలం ఇది ఆర్థికాభివృద్ధి ఒక్కటే కాదు. 1983-84వ సంవత్సరంలో సాంఘిక, సేవా కార్యక్రమాలకు అత్యధికమైన ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. దాని ప్రాధాన్యతను ఏ విధంగాను తగ్గించకుండా, ఏ కరువు పెట్టకుండా, సష్టయిన్ చేస్తూ క్రొత్త ఇన్‌ఫ్రాక్ట్ ఒక ఆస్ట్‌ను కూడా క్రియేట్ చేయాలని, మనం సేద్యపు సీటికి,

విద్యుత్ రంగాలకు పెంచడం జరిగింది. పరిపాలనా వికేంద్రీకరణ చేయాలని చెప్పి కోరుకోవడం ముఖ్యమైన విషయం. పరిపాలనా వికేంద్రీకరణ ఎప్పుడో ప్రకాశంగారు వున్నప్పుడు 1948లో ఫిర్యాలు పెట్టారు. మరల ఈ మధ్య హార్ట్ రాలేదు. ప్రజాసీకం అంధరికీ, ప్రభుత్వానికి తీసుకపోవాలనే ఆలోచనలో, వుద్దేశ్యంలో ప్రభుత్వ కార్యకలాపాలను ఆ విదంగా పరిపాలనా వికేంద్రీకరణ ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ఇండిపెండెంట్స్ వచ్చే ముందు మనం పొలిటీషియన్స్‌గానే వుంటేలందరు సరదాపడే వాళ్ళము. ఇది కేవలం ఎజిటేషన్ చేసి, జైలు వరకే కన్‌ఫర్మ్ అయిరే అందరు హర్షించేవారే.కానీ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనం అడ్మినిస్ట్రేటర్స్‌గా మారాలా, ఎకనామిస్ట్స్‌గా మారాలా, అనే సమస్యలను దేశంలో రాజకీయ వాదులు వుపయోగించుకుంటున్నారు. ఇన్ని సంవత్సరాలైన దేశం ముందుకు, పురోభివృద్ధికి చేరుకోలేదు. రాలేదు, అనుకున్నప్పుడు రాజకీయవాదులు పొలిటీషియన్స్‌గా వుండిపోతున్నారు ఏమో, అడ్మినిస్ట్రేటర్స్‌గా, economists గా మారలేక పోతున్నారు ఏమో, చనువుకొని లెలుసుకోలేక పోతున్నారు ఏమో అనిపిస్తున్నది.

లేదు, దేశములో అందులో మన రాష్ట్రములో అనేకవిధాలుగా చక్కటి అడ్మినిస్ట్రేటర్స్ ముందుకు వస్తున్నారు. దానికి వారిని అభినందించవలసినదే. మొత్తము పిక్చర్ తీసుకొంటే దేశములో ఆడవారికి యివ్వవలసిన ప్రాధాన్యత సంఘములో కల్పించలేకపోయేమేమో అందులేత ఈ సమాజము ఈ విధంగా వెనుకపడిపుందేమో అనుకొన్నంత ముందడుగు వేయలేకపోతున్నదేమో అన్పించి ఈ ప్రభుత్వం వారికి కూడ ప్రాధాన్యత యివ్వాలనే ఉద్దేశ్యముతో కొత్త కార్యక్రమాలను పొందుపరచడం జరిగింది. అయితే ఈ సంవత్సరం 978 కోట్ల 31 లక్షలతో బడ్జెటును ప్రెజెంట్ చేయడం జరిగింది. 1983-84 రివైజ్డ్ ఎస్టిమేట్ 874 కోట్లు అని గౌరవ సభ్యులకు తెలుసు. 1982-83 ప్లాన్ 605 కోట్లు అయితే ఖర్చుపెట్టింది 571 కోట్లు 86 లక్షలు మాత్రమే. దానిని 978 కోట్లతో పోలిస్తే 53 శాతం మనము పెంచుకోగలిగాము. 1982-83 లో ప్రవేశపెట్టిన బడ్జెటుతో చూస్తే 45 శాతం పెంచుకోగలిగాం. ఇది చిన్న విషయం కాదు. ఈ రాష్ట్రములో 45 శాతం ఒక్కసారి ప్రణాళికాబద్ధమైన ఖర్చును పెంచుకొనడం జరగలేదని మనవి చేస్తున్నాను.దేశములోని మిగతా రాష్ట్రాల ఏవరేజి 16.1 శాతం పెంపుదల. దీనిని డెప్యూటీ చైర్మన్, ప్లానింగ్ కమీషన్,చవాన్ గారు కూడ చెప్పారు. లెటర్ వ్రాశారు. మొత్తము 16.1 శాతం ఏవరేజి పెరుగుదల వుంటే మనము 45 శాతం పెంచుకొనగలిగాము.ఇది ఎంతో హర్షించదగిన విషయం. రు. 3100 కోట్లతో 6వ ప్రణాళికను తయారుచేస్తే మొదటి 3 సంవత్సరాలలో ఖర్చు పెట్టింది రు. 1552 కోట్లు.మిగతా రెండు సంవత్సరాలలో రు. 1852 కోట్లు ఖర్చు

పెరుగున్నానని మనవిచేస్తున్నాను. 2 సంవత్సరాల కాలములో 300 కోట్లు ప్లానింగ్ పెరుగుతున్నాం. అంటే 300 కోట్లు కలిస్తే రు. 3405 కోట్లు ఖర్చు పెడుతున్నామని మనవిచేస్తున్నాను. అంటే రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెడుతున్నామా ? వెనుకకు తీసుకువెడుతున్నామా అనేది గౌరవ సభ్యులు ఆలోచించి చెప్పవలసిన విషయం. కేంద్రము అడిషనల్ రీసోర్సెస్ మోబిలైజేషన్‌కి టార్గెట్ పెడుతుంది. మన రాష్ట్రము లో రు. 675 కోట్లను ఎచీవ్ చేశాం. వారు పెట్టిన టార్గెట్ రు. 533 కోట్లు. కాని మనము రు. 675 కోట్లు అడిషనల్ రీసోర్సెస్‌ని చూపించగలిగాం. ఇంత పెద్ద మొత్తమును ఏ రాష్ట్రము చేయలేదు. మొదటి 3 సంవత్సరాలలో రు. 267 కోట్లు, తరువాత ఈ 2 సంవత్సరాలలో రు. 411 కోట్లు ఎచీవ్ చేయగలిగాము. మన స్టేటు టాక్సెస్ రు. 1032 కోట్లు మూడిపే. సెంట్రల్ టాక్సెస్ నుంచి మనకు వచ్చేది రు. 403 కోట్లు నాన్ టాక్సెస్ రీసోర్సెస్ చూస్తే రు.713 కోట్లు మొత్తమంతా కలిపి రు.2148 కోట్లు మొత్తము రెవెన్యూస్ వస్తాయి. కేంద్రమునుంచి మనకు ఏ విధంగా వస్తుంది అంటే యూనియన్ ఎక్సైజ్ డ్యూటీస్, రు. 432 కోట్లు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ రు. 215 కోట్లు. లోన్స్ కిందరు. 309 కోట్లు వస్తాయి. అంటే రు. 956 కోట్లు మాత్రమే వస్తాయి. పబ్లిక్ బారోయింగ్ గురించి కొంతమంది మట్లాడారు. 6వ పంచవర్షిక కాలములో కేంద్రము పబ్లిక్ బారోయింగ్ రు. 15 వేల కోట్లు పెట్టుకొని మొత్తము 23 రాష్ట్రాలకు కలిపి రు 4500 కోట్లు పబ్లిక్ బారోయింగ్‌కి అధికార మిచ్చారు. పబ్లిక్ బారోయింగ్ పెంచుకుపోతున్నారని గౌరవ సభ్యులు చెప్పారు. అది కాదని చెప్పడానికి దీనిని చెబుతున్నాను. రు.4500 కోట్లతో 23 రాష్ట్రాలు ఏమి చేయగలుగుతామనేది ఆలోచించాలి. సదరన్ చీఫ్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్‌కి ముఖ్యమంత్రి గారు నేను వెళ్ళినపుడు ఇది ఎన్. డి. సి లో అయ్యేదికాదు, ఫిజికల్ కమీషన్ కావాలి. మాకు అలాంటి అధికారాలు కావాలి అని కోరడం జరిగింది. రాష్ట్రాలకు పబ్లిక్ బారోయింగ్‌కి అవకాశం లేనపుడు రాష్ట్రాలు తమ పరిధిలో చేయడానికి ఏమీ అవకాశం వుండదు. మనము పబ్లిక్‌నుంచి అప్పు రు. 521 కోట్లు తీసుకుంటే కేంద్రానికి 2660 కోట్లు, ఎన్. సి. డి. సి. కాని ఎల్. ఐ. సి. గాని ఆర్. ఇ. సి. గాని మొత్తము కలిపి 897 కోట్లు బాకీ వున్నాం. రు 163 కోట్లు వడ్డీక్రింద కడుతున్నాం. ఈ ఫిజికల్ కమీషన్ వేసేటపుడు ఒక భావం వచ్చింది. 2663 కోట్లలో కేంద్రానికి యివ్వవలసిన 2053 కోట్లు మాఫీచేస్తే, వడ్డీక్రింద కట్టే రు 163 కోట్లు, రు. 150 కోట్లు యివ్వకుండాపోతే మన అభివృద్ధి కార్యక్రమాలను పెంచుకొనడానికి అవకాశం కలుగుతుంది అని వారిని కోరడం జరిగింది. కేంద్ర ఆర్థికమంత్రిగారిని కలిసినపుడు ఈ సంవత్సరం పబ్లిక్ బారోయింగ్ పెంచాలని కోరాము. కేంద్రము రాష్ట్రాలను అవ

గాఢన చేసుకోవాలనే బాధ్యతతో కేంద్ర, రాష్ట్రాల సంబంధాలను తిరిగి చూడాలనే ఉద్దేశ్యములో ఫిజికల్ పాలసీకోసం కోరడం జరిగింది.తప్ప యింకొకటికాదు.ప్రపంచములో మొత్తము ఎక్కడ చూసినా ఈస్టరన్ పరర్డ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌కి విలువ యిస్తూ వచ్చింది. వెస్టరన్ కంట్రీస్ ప్రొడక్షన్‌కి ఇంపార్టెన్స్ యిచ్చారు. మన పెద్దలు రాజ్యాంగాన్ని తయారుచేసినపుడు ఈస్టరన్ కంట్రీస్‌ని అనుసరించి రాజ్యాంగములో డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌ని పొందుపరిచారు. అభివృద్ధి కార్యక్రమాలలో రాష్ట్రాలకు బాధ్యత పెట్టారు. దానికి తగిన వనరులు చూపించారా అంటేలేదు. సంఘములో నరిగి పోతున్న సామాన్య ప్రజానీకానికి కూడు, గుడ్డ అందించే బాధ్యతను రాష్ట్రాలు స్వీకరించాలని ఆ రోజున డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌ని పెట్టారు. వనరులు వున్నాలేకపోయినా రాష్ట్రాలు భరించాలి అనుకున్నప్పుడు ఎక్కడో ఒకచోట కోలపెట్టి మరొకటి పెచ్చించడం జరుగుతుంది. దానికి కరస్పాండింగ్‌గా వనరులు లేనపుడు రాష్ట్రాలు యిబ్బంది పడుతున్నాయి. అంతమాత్రాన వాటిని తీసివేయగలమా? ఆదారణముపెల్ల 1983-84లో అంతకుముందు ఎన్నడూ యివ్వని విధంగా సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్కసారిగా100 శాతం పెంచడం జరిగింది. 1984–85లో ఆర్థిక రంగాలను అభివృద్ధిచేస్తూ విద్యుచ్ఛక్తి, యిరిగేషన్ రంగాలకు అధికముగా ప్రాధాన్యము యివ్వాలనే భావముతో ఈవిధంగా అడ్జస్ట్ చేయడం జరిగింది.

ఎందుకంటే అధ్యక్ష, తమకు తెలుసు. హెరాల్డ్ లస్కి అంటాడు.

Political Independence without economic independence is a shallow and also economic independence without political independence is soulless,

అని, దానిని సమన్వయం చేసుకోపలసిన బాధ్యత ఈస్టరన్ పరర్డ్ మీద వుంది. ఈనాడు బి. జె. పి. నాయకులు శ్రీ వెంకయ్యనాయుడుగారు బియ్యం పథకం ఎందుకు, ఆ కార్యక్రమం ఆపండి అని ఉపన్యాసం ఇచ్చినట్లు పత్రికలలో ఒక వార్త చదివాను. వారు బియ్యం పథకం ఆపండి. మధ్యాన్న భోజన పథకం ఆపండి. అభివృద్ధి కార్యక్రమాలకు వెళ్ళండి. అని చెప్పారు. ఎందుకు ఆపాలి? సమాజంలో నలిగిపోతున్న వారికి చేయూత ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. పొరబాట్లువుంటే సరిదిద్దుకోవాలి. అమెరికాలో బిల్ ఆఫ్ రైట్స్ పెట్టినా, 1215; 1213 లో మెగ్నా కార్టా లండన్‌లో వచ్చినా సంఘంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా నడుస్తున్నాము తప్ప వ్యతిరేకంగా నడవటంలేదని, దానికి అనుగుణంగానే బడ్జెటు ప్రతిబింబిస్తున్నదని నేను మనవిచేస్తున్నాను.

సోషల్ వెల్‌ఫేర్ గురించి గౌరవ సభ్యులు మాట్లాడారు. సోషల్ వెల్‌ఫేర్‌కు 1982-83 లో రు. 26 కోట్లు అయితే 1983–84 లో రివైజ్డ్ ఎస్టిమేట్ రు. 50 కోట్లు

అయితే ఈ సంవత్సరం రు. 57 కోట్లు పెట్టాము. ఒక పత్రికవారు ఎడిటోరియల్ వ్రాస్తూ విమర్శించారు. వారికి ఎటి అభ్యంతరం ఉండదు. మేము ఏ రంగంలోనూ ఉద్ధరించలేదు. వానిని సప్లై యిన్ చేయుచుంటూ నిడుస్తున్నాము. 1983-84 లో రు. 1047 కోట్లు 1984-85 లో రు. 1005 కోట్లను ఉద్ధరిందని ఆ సంపాదకీయంలో వ్రాశారు. రు. 98 కోట్లు న్యాచురల్ కెలామిటీస్ ప్రక్కకు పెట్టింది చూడకుండా వున్నారనీ, అది కూడా ద్విస్టులో పెట్టకుండా నిరుడి లెంతే ఈ సంవత్సరం పెంచామని అలా వ్రాసిన వారికి మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం 50 కోట్లు పెరిగిందని మనవిచేస్తున్నాను. నేనిది సూచనప్రాయంగా చెబుతున్నాను లెప్ప వారువ్రాసింది లెప్పు అని ఖండించదలచు కోలేదు. వారికి ఎక్జిక్యూషన్స్ అందక పోయివుండవచ్చు, లేదా తెలియకపోయి వుండవచ్చు, రివైజ్డ్ ఎస్టిమేషన్స్ చూసినప్పుడు సామాన్య ప్రజానీకానికి పెంచామో లేదో ఒక్కసారి చూడవలసిందని కోరుతున్నాను. పోషల్ కమ్యూనిటి సర్వీసెస్ వున్నాయి. ఎడ్యుకేషన్, మెడిసిన్, వాటర్ సప్లయి, సివిల్ సప్లయిస్ మొదలైనవి వున్నాయి. న్యాచురల్ కెలామిటీస్ వుంటాయి. వాటిని ప్రక్కకు తీసి లెక్కలు చూస్తే పూర్తిగా అర్థమవుతుంది కాని లేకపోతే అర్థం కాదని మనవిచేస్తున్నాను. నేచురల్ కెలామిటీస్ రావాలని నాదెళ్ళ భాస్కరరావుగారు ధరోసా ఇస్తారా అని ఆ పత్రిక వ్రాసింది. నేనెలా ఇస్తాను? బ్రహ్మానందరెడ్డిగారు చైర్మన్‌గా వున్నప్పుడు ఏడవ ఫైనాన్స్ కమీషన్ వారు 8 కోట్ల 58 లక్షలు పెట్టాలని వ్రాశారు. అదే కార్యక్రమంగా ఈ సంవత్సరం పెట్టాం, ఆ 8 కోట్ల 58 లక్షలను ఈ రోజు చూపించాము. నేచురల్ కెలామిటీస్ వచ్చినప్పుడు, డ్రౌట్ వచ్చినప్పుడు ఎంతవచ్చిందో తెలియచేస్తే కేంద్రం వారు ఇస్తారు. వారు ఒక సీలింగ్ నిర్ణయిస్తారు. వారి కోటా వారు పెట్టుకుంటే మన కోటా మనం పెట్టుకుంటాము. డ్రౌట్ వచ్చినప్పుడు 70 పర్సంటు లోన్‌గా, 30 పర్సంటు గ్రాంటుగా కేంద్రంవారు ఇస్తారు. సైక్లోన్ వచ్చినప్పుడు 75 పర్సంటు బ్లాక్ టైట్‌గా గ్రాంటు ఇస్తారు. దానిని మనం ఇష్టం వచ్చినట్లు ఖర్చుపెట్టుకోవచ్చు. 25 పర్సంటు రాష్ట్రప్రభుత్వం భరించవలసివుంటుందని మనవిచేస్తున్నాను. అదే పత్రిక విద్యారంగానికి తగ్గించామని వ్రాస్తే అది మంచిదికాదు. విద్యారంగానికి 1982-83 లో రు. 12 కోట్లు మాత్రమే వుండేది. 1983-84 రివైజ్డ్ ఎస్టిమేటులో రు. 35 కోట్లు పెట్టాము. బహుశా ఆ పత్రికవారు అదిచూసి వుండకపోవచ్చు, 1984-85 లో రు. 38 కోట్లు పెట్టడం జరిగింది. విద్యారంగానికి పెంచామే తప్ప తగ్గించలేదు. నాన్‌ప్లాన్‌లో విద్యకు మనం పెట్టినంత ఖర్చు ఏ రాష్ట్రము ఖర్చు పెట్టలేదు. నాన్ ప్లానులో 1983-84 ల సంవత్సరంలో రు. 342 కోట్లు ఖర్చుపెట్టాము. 1984-85 లో రు. 369 కోట్లు లెక్కకట్టడం జరిగింది. ప్లానులో రు. 38 కోట్లు, వాన్ ప్లానులో రు. 389 కోట్లు దానివలన 400 కోట్లు మొత్తం విద్యకు కేటాయించాము. ఇది ఎప్పుడూ

జరగని విషయమని మనవిచేస్తున్నాను. 7 బి. ఇ. డి. కాలేజీలు, 26 డిగ్రి కాలేజీలు ఇవ్వడం జరిగింది, ఆరవ పంచవర్ష ప్రణాళికలో మొదటి మూడు సంవత్సరాలలో విద్యకు రు. 33 కోట్లు ఖర్చు పెడితే 1983-84 లో విద్యకు రు. 85 కోట్లు ఖర్చు పెట్టామని మనవిచేస్తున్నాను. విద్యావిధానానికి ఎంత ప్రాధాన్యం ఇవ్వబడిందో, ఏ విధంగా ముందుకు తీసుకువెళ్ళటానికి ప్రయత్నిస్తున్నామో గౌరవసభ్యులు గమనించ వలసినదిగా కోరుతున్నాను. 1983-84 లో డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు రు. 1513 కోట్లు మన రాష్ట్రంలో ఖర్చుపెట్టాము. మొన్న కేంద్రానికి వెళ్ళినప్పుడు మీరు ఎక్కువగా ఖర్చుపెట్టారు. సెహభాష్ అని వారుఅన్నారు. రు. 113 కోట్లు ఒక్కసారి డెఫిసిట్ వున్నదని అంటున్నారు. రు. 113 కోట్లు ఈ సంవత్సరంది కాదు. రు. 73 కోట్లు క్రిందటి సంవత్సరంది, 40 కోట్లు ఈ సంవత్సరంది ఎక్స్‌పెక్టెడ్ డెఫిసిట్ అని మనవిచేస్తున్నాను. రు. 113 కోట్లు టాక్సులు వేయకుండా ఎక్కడ్నుంచి తెస్తారను కోవడం భావ్యంకాదు. ఫ్రెష్ టాక్సెస్ వేయవలసిన అవసరంలేదు. మదన్ మోహన్ గారికి తెలుసు. ఎనిమిదవ ఫైనాన్స్ కమీషన్ వచ్చింది. మన అవసరాలు, మన కష్ట సుఖాలు చెప్పుకున్నాము. ఏడవ ఫైనాన్స్ కమీషన్ 20 నుండి 40 పర్సంటు పెంచారు. 8 వ ఫైనాన్స్ కమీషన్ వివిధరాష్ట్రాల అభ్యర్థనను, పరిస్థితులలో వచ్చిన మార్పులను దృష్టిలో పెట్టుకుని కొన్ని రిసోర్సెస్ పెంచుతుందనే నమ్మకంవుంది. వస్తుందనే ఆశతో ఇంత లోటు చూపిస్తున్నారా అని గౌరవసభ్యులు అడగవచ్చు, వారు ఇచ్చి తీరాలి. వున్న ఎస్టిమేట్స్ అలాంటివి. 31 మార్చికి వారు తమ రిపోర్టు కేంద్రానికి సబ్‌మిట్ చేస్తారు. అది 1-4-1984 నుండి అమలులోనికి వస్తుంది. మన బడ్జెటు 1-4-1984 నుండి ప్రారంభం అవుతుంది. వారు ఇవ్వదలచుకున్నది. వచ్చినప్పుడు సర్దుకోవడం కష్టంకాదు. అందువల్ల ఫ్రెష్ టాక్సెస్ వేసి ఈ గ్యాప్‌ను ఫిలప్ చేస్తారనుకోటానికి తావులేదని మనవిచేస్తున్నాను.

SRI M. VENKAIAH NAIDU : I am very happy the Minister has brought this argument to convince us.

దీనివల్లకొత్త పన్నులు వేయడం లేదని ఆర్థికమంత్రిగారు సభకు హామీ ఇస్తున్నారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :- అలా దేశంలోని ఏ ఆర్థికమంత్రీ హామీ ఇవ్వలేరు. 113 కోట్ల రూపాయలు ఏ విధంగా ఫిలప్ చేస్తారన్నారు. బాయన్సి ఒకటి వుంది. సీనియర్ సభ్యులు, అపొజిషన్‌పార్టీ లీడర్‌గారికి ఇది తెలుసు. వారు ఒక పాయింట్ లేవదీశారు. సేల్స్‌టాక్స్ ఎలా వసూలు అవుతుందని అడిగారు. 1983 జనవరిలో 300 కోట్లు వస్తే 1984 జనవరిలో రు 370 కోట్లు వసూలు చేయగలిగామని మనవి చేస్తున్నాను. బయాన్సి ద్వారా సర్దుబాటు చేసుకోవడానికి అవకాశం వుందని మనం కన్విన్స్ అయిన తరువాత రెండవపాయింట్ తీసుకోవడం జరిగింది. రెండవ విష

యం వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెన్డిచర్ కట్‌చేశాము. అప్పటికీ, ఇప్పటికీ ఎంతోమార్పుచేశాము ఎక్కడైనా తప్పు వుంటే మాదృష్టికితెస్తే రెక్టిఫై చేసుకోవటానికి సిద్ధంగావున్నాము. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెన్డిచర్ అంతా వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెన్డిచర్ అని నేను అనడంలేదు. నాన్‌ప్లాన్‌లో వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెన్డిచర్‌ను కట్ చేసుకోవడంలో తప్పులేదు. వీటివల్ల 113 కోట్ల రూపాయల ఫిలప్‌చేయడానికి చక్కని అవకాశం వుందని భావముతో మేము పూర్తిగా కన్విన్స్ అయిన తరువాత దీనిని జేకప్‌చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. పబ్లిక్ బారోయింగ్ సిస్టమ్‌లో మనకు అధికారం లేకపోవడంవల్ల మనం ఎంతో దెబ్బతింటున్నాము. దానిలో కేంద్రం ఇచ్చే రూపాయిలో మనం తిరిగి 67 పైసలు వారికి కడుతున్నాము. 33 పైసలు మాత్రమే మన అభివృద్ధి కార్యక్రమాలకు మనం వాడుకుంటున్నాము. డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ వల్ల మనకు బాధ్యతలు వున్నాయి. డబ్బు మాత్రంలేదు. రిసోర్సెస్ లేవు. ఎనిమిదవ ఫైనాన్స్ కమీషన్‌లో మార్పు వస్తే దాని కారణంగా సర్దుబాటు చేసుకోవచ్చునని రు 978 కోట్ల ప్రణాళిక వ్యయాన్ని తీసుకున్నాము. ఇక, ఇరిగేషన్‌ను తీసుకుంటే కృష్ణా, గోదావరి, పెన్న, నాగావళి, వంశధారవంటి నదులతోపాటు మనకు ఇంకా 38, 40 వరకూ మీడియం ఇరిగేషన్ స్కీములు వున్నాయి. మన రాష్ట్రంలో లెక్కచూస్తే 2750 డి.ఎమ్.సి వాటర్ వుందని ఆఫీసర్లు చెబుతున్నారు. అందులో మూడవ వంతు మాత్రమే మనం వాడుకుంటున్నాము. మొత్తం రాష్ట్రం అంతా కలిపి 900 డి. ఎమ్. సి. నీటిని మాత్రమే వాడుకోగలుగుతున్నాము. మిగిలింది అంతా సముద్రంలోకి పోతున్నది. వేరేవిధంగా వేస్ట్ అవుతున్నది. సభ్యులు పోలవరం గురించి అడిగారు. అది సి.డబ్ల్యు సి. నుండి రాలేదు. ఇచ్చంపల్లి విషయంలో మన ముఖ్యమంత్రిగారు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులను కలిసి కంట్రోలు బోర్డును ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఆ వ్యవహారం జరుగుతున్నది. బచావత్ ఎవార్డ్ గురించి సభ్యులకు తెలుసు ఇదొక సెన్సిటివ్ ఇస్యూగా మారింది. బచావత్ ఎవార్డ్ క్రింద కృష్ణావాటర్ 800 డి. ఎమ్. సి. వాటర్ వస్తుందని గౌరవ సభ్యులకు తెలుసు. ఇందులో చాలా భాగం వాడుకోవడం జరుగుతున్నది. ఇందులో ఇంకా ఎక్స్‌ట్రా వాటర్ వుందని అన్నప్పుడు బచావత్ క్లారిఫికేషన్ ఇచ్చారు. దానిలో వున్న ఎక్స్‌ట్రా వాటర్‌ను రిజర్వాయర్‌లో పెట్టుకొని వాడుకోండి, 2000 సంవత్సరం తరువాత ఎవరూ అడగరు, ఆనీటిని వదిలి వేయటానికి అవకాశం వుందని చెప్పటం వల్ల రిజ్వాయర్స్‌లో పెట్టుకుంటున్నారు. ఆప్రాంతాలలో రిజర్వాయర్స్‌కు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. కరువుకు గురి అయ్యే ప్రాంతాలు ఎక్కడ వున్నాయో అక్కడ రిజర్వాయర్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. దానిపై ఒకనోట్ సబ్‌మిట్ చేయవలసిందని

అప్పొజిషన్ లీడర్ అడిగారు. ఆనోటు తయారవుతున్నది. సిగ్గంగానే హౌస్‌లో పెట్టబడుతుందని మనవి చేస్తున్నాను. నాగార్జునసాగర్ క్రింద ఇరవయి రెండున్నర లక్షల ఎకరాలు సాగు కావలసిఉందగా వచ్చేవి ఒక్క లక్ష ఎకరాలు మాత్రమే సాగు అవుతున్నది. ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరంలోగా ఈ ఆకయకట్టులు పూర్తి అవుతాయి. శ్రీరామసాగర్ విషయంలో 6.2 లక్షల ఎకరాలు సాగులోకిరావాలి. రెండవ స్టేజి పూర్తి అయితే పదహారున్నర లక్షల ఎకరాలు ఈ ప్రాంతంలో సాగు అవుతుంది అప్పుడు అదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలన్నిటిలో నీచిచసని ఏర్పాటుచేయటానికి పూర్తిస్థాయిలో ఆ అవకాశం ఏర్పడుతుంది మనవిచేస్తున్నాను. అయితే సెకండ్‌స్టేజిలో వున్న 5 లిఫ్టులన్ని ఫస్ట్‌స్టేజిలో కలపడం, ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్‌స్టోన్ చేయడం, డబ్బు రాయించి వార్క్ క్రమం జరగడం, అక్కడ 18 వేల మంది కార్మికులు పనిచేయడం ఆరంభమవుతున్నదని మనవి చేస్తున్నాను. ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది కాని ప్రాంతీయ తత్వానికి కాదని మనవిచేస్తున్నాను. సి గూరు క్రింద 40 వేల ఎకరాలు సాగు అవుతుంది. సిద్దారెడ్డిగారికి తెలుసు, అప్పుడు వారు మంత్రిగా వున్నారు. 40 వేల ఎకరాలు సాగు అవుతూ 4 టి. ఎమ్. సి. నీరు హైదరాబాదు నగరానికి ఇస్తుంది. ఆ కార్యక్రమం చేస్తున్నారు. ఖ్యూరాలకు లక్ష 20 వేల ఎకరాల సాగుకు ప్రయత్నించేసి ఈ సంవత్సరం 8 కోట్ల రూపాయలు ప్రక్కకు పెట్టటం జరిగింది. ఏరేరు స్టీయి ప్లాంటుకు నీరు అందించేది కనుక దానికి పది కోట్లు ఈ సంవత్సరం పెట్టి పదిహేను, ఇరవై కోట్లు కేంద్రాన్ని అడగడం జరిగింది. ఈ ప్రాంతం. ఆ ప్రాంతం అనే వివక్షాపంలో కాకుండా అన్ని ప్రాంతాలకు న్యాయం జరిగేటట్లు చూడటం ఈ ప్రభుత్వ లక్ష్యం అని మనవిచేస్తున్నాను. తుంగభద్ర హైలెవెల్ కెనాల్ స్టేజి రెండుకు క్రిందటి సంవత్సరం తెండున్నర కోట్లు ఇస్తే ఈసంవత్సరం నాలుగున్నరకోట్లు కేటాయించడం జరిగింది. నాలుగున్నరకోట్లుప్లానులో పెట్టటంజరిగింది. అదేవిధంగా పెన్నా అహోబిళంకు ప్లానులో ఖర్చు పెడుతున్నాము. ధర్మవరం ఏడకి కెనాల్ కార్యక్రమం చేపట్టవలసిందిగా కోరడం జరిగింది. శ్రీశైలం కెనాల్ రైట్ బ్రాంచ్ కెనాల్‌కు 220 కోట్లు ఖర్చు అవుతుంది. ఆ 220 కోట్లప్లానుకు కొద్ది రోజుల క్రితమే కేంద్రం నుండి శాంక్షన్ వచ్చింది, క్లియరెన్సీ వచ్చింది. దానిక్రింద లక్ష 90 వేల ఎకరాలు సాగు అవుతుంది. అప్పుడు రైతులు గౌరవంగా, హాయిగా బ్రతకటానికి అవకాశం వుంటుంది. రైట్ బ్రాంచ్ కెనాల్‌కు రు, 220 కోట్ల పదకాన్ని కూడా తీసుకోవటానికి ప్రభుత్వం నిర్ణయం చేస్తోందని మనవి చేస్తున్నాను. శ్రీశైలం రైట్‌బ్యాంక్ లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్‌ను తెలుగుగంగ అంటాము. దీనివల్ల కడప, కర్నూలు ప్రాంతాలలో

8 లక్షల 76 వేల ఎకరాలు సాగు అవుతుంది. చుగుంనీరు వెళ్ళకపోవడం వల్ల సోమశిల నుంచి నెల్లూరు బ్యారేజీ వరకు 16 టి. ఎం. సి. నీటిని లిఫ్ట్ చేయడానికి అవకాశం ఉంది. వెళ్ళే నీటిలో, పండలేరు రిజర్వాయరులో నిల్వవుండే నీటిలో 8 లక్షల ఎకరాలు స్థిరీకరించబడుతుంది, చిత్తూరులోని ప్రాంతంలో సాగుకు కార్యక్రమం ఏర్పడుతున్నదని మనవి చేస్తున్నాను.

ఈ ప్రాంతం అంతా కూడా యిన్నాళ్ళు నిర్లక్ష్యం చేయబడిన ప్రదేశానికాబట్టి దీనిలో కొంత అసమతౌల్యం వచ్చింది. అదే నీరు మాత్రమే కాదు, సస్యవ్యాపకాలు కూడా చేయాలనే ధ్యేయంతో యీ ప్రభుత్వం చేసిందని చెప్పదల్చుకున్నాను. కనుక ప్రాంతీయ ఏర్పాటుకి యిబ్బంది రాదనుకుంటున్నాను. ఇంతకు ముందు ఏ ముఖ్యమంత్రి చెప్పనంత చెప్పారు. ఏంతో ఆవేశంతో ఆనాడు యీ రాష్ట్రాన్ని చెప్పుకున్నాము. ఏంతో ఆవేశంతో ఆనాడు ఉద్యమం చేసినాము. ఏంతో ఆవేశంతో మనము యేకం కావాలని యిందిరమ్మను త్రోలివేసి మన రాష్ట్రం ఒకటే గట్టు ఒకటే రాడు అని అనుకున్నాము. అటువంటిప్పుడు యీ చిన్న చిన్న విషయాలకు రాపు యివ్వకూడదు. ఎక్కడయినా లోపాలుజరిగితే యీనంపత్సరంలోనే జరిగినాయా? 88 సంవత్సరముల నుంచి నేను పరిశీలనగా ఉన్నప్పటి నుంచి రాజకీయాలలో జరుగుతున్నది చూస్తూనే ఉన్నారు. కాని ఆ ప్రాంతానికి మంచినీరు యివ్వలేదని చెప్పే మాట యిప్పటి నుంచి కాదు అప్పటి నుంచి వస్తూనేవుంది. కనుక ఆ లోటును తీర్చడానికి యీ ప్రభుత్వం కంకణం కట్టుకున్నది. అటువంటి లోపం జరగడానికి వీలులేదు. ఆ ప్రాంతం యీ ప్రాంతం అనికాదు. ఈ ప్రాంతంలో యీ విధంగా యిన్ని లక్షల ఎకరములు సాగుకు తెస్తే ఆ ప్రాంతానికి ఆ విధంగా అన్ని లక్షల ఎకరములు సాగుకు తేపడానికి యీ ప్రభుత్వం ప్రయత్నం చేసిందా? లేదా? అన్నది చూడాలి. దగ్గర దగ్గరగా రూ. 697 కోట్లు ఖర్చు అయ్యే యీ తెలుగుగంగ ప్రాజక్టు 5 లక్షలు 6 లక్షలు ఎకరములు సాగులోకి తెస్తే దీనికి మనము ఆనందపడాలి, ఆశీర్వదించాలి. కాని దీనికి మరొక విధంగా అపకీర్తి తెచ్చే విధంగా మనము మాట్లాడుకుంటే మంచిదికాదని బయట మాట్లాడు కొనేవారికి చెబుతున్నాను. శ్రీశైలం లెఫ్ట్ బేంక్ కెనాల్ తీసుకుంటే 8 లక్షల ఎకరములు సాగు అవుతుంది. ఇప్పుడే గౌరవసభ్యులు గోవర్ధనరెడ్డిగారు సీనియర్ సభ్యులు, మా కంటే సీనియర్ సభ్యులు ఆ రెగ్యులేటర్స్‌ను కెండర్స్‌ను పిలవలేదని చెప్పినారు. అది వాస్తవం కాదు. ఆ రెగ్యులేటర్స్‌కు కెండర్స్‌ను పిలిచినామని చెబుతున్నాను. కెండర్స్‌ను రీసీవ్ చేసుకొని కెండర్స్ క్లియరెన్స్ చేసి రెగ్యులేటర్ ఫైనల్‌చేయాలని ఆ కార్యక్రమం జరుగుతుందని చెబుతున్నాను. ఇదంతా కలిపి మన రాష్ట్రంలోనే మన కృష్ణ క్రింద 12 లక్షల ఎకరములు సాగయితే,

గోదావరిలో 10 లక్షల యకరములు సాగుఅయితే, అదే విధంగా నాగార్జునసాగర్‌లో 17 లక్షల యకరములు సాగయితే, శ్రీరామసాగర్ క్రింద 5 లక్షల యకరములు సాగుఅయితే, కె. సి. కెనాల్ క్రింద 3 లక్షలు సాగుఅయితే నిజాంసాగర్‌లో 3 లక్షల యకములు సాగుఅయితే 75 లక్షల యకరములు మాత్రమే నీటిపారుదల క్రింద సాగులోకి తెచ్చుకోగల్గినాము.

ఈ 35 సంవత్సరముల పరిపాలన కాలంలో 75 లక్షల యకరములు మాత్రమే సాగులోకి తెచ్చుకోగల్గినామంటే యిది సరిపోతుందా? సరిపోదు, రెయిన్ ఫెడ్ క్రింద కూడా కలుపుకుంటే 1 కోటి 14 లక్షల యకరములు మన రాష్ట్రములో సాగులో ఉంది. ఎందుచేతనంటే దీని రిఫరెన్స్ నేను యింకొక దానిలో చెప్పబోతున్నాను. గౌరవసభ్యులు పంజాబు, హర్యానాను రిఫర్ చేసినారు కాబట్టి దీనికి చెప్పవలసిన అవసరంఉంది. ఎన్ని ఎకరములు సాగులోకి తెచ్చినాము, యెన్ని రూపాయలు ఖర్చు పెట్టినాము. యిదే కాకుండా మనము గ్రౌండ్ వాటర్ కోసం బోర్‌వెల్స్, మైనర్ యిరిగేషను కోసం డివిజన్స్ రకరకాలుగా చేసుకొని ఆ విధంగా కార్యక్రమాలు చేసుకుంటున్నాము? యెందుచేతనంటే ఆ ప్రాంతాలలో యెక్కడయితే చిన్న చెరువులకు వీలుకాదో అక్కడ గ్రౌండ్ వాటర్‌కం ప్రాధాన్యం యివ్వాలి. ఆ లెక్క ప్రకారం ప్రాధాన్యత తీసుకొని యివ్వడం జరుగుతోందని, అదేవిధంగా మనకు యిచ్చంపల్లి కూడా ముందురావాలని చెప్పి యెన్నో కార్యక్రమాలు కావాలి. అయితే యీ కృష్ణ నీటిని యిటు నడుపుకోవడానికి వీలులేదని అప్పటి నుంచి ఆర్గ్యుమెంటు ఉంది. అందువల్ల దీనికి ఒక డివిజను శాంక్షను చేసి, దీనిని సర్వేచేయించి కేంద్రానికి పంపించాలని కేబినెట్ నిర్ణయం తీసుకొని పంపించడం జరిగింది. ఆరవ పంచవర్ష ప్రణాళికలో మొదటి మూడు సంవత్సరాల కాలంలోను రూ. 131 కోట్లు, 132 కోట్లు మాత్రమే నీటిపారుదలకు ఖర్చుపెట్టినారు. కాని 1983-84 లో నీటిపారుదలకు రూ. 197 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. అయితే వారు తెలుగుగంగకు ఇచ్చిన రూ. 60 కోట్లు మావికావు. మద్రాసు నుంచి వచ్చినాయి. అందుకని అవి కూడా కలుపుకుని చూపించినామని అనవచ్చును. అయినప్పటికీ కూడా యీ ప్రాంతంలో ఖర్చుపెట్టిన డబ్బు, యిక్కడ అభివృద్ధి కార్యక్రమాలకు యేర్పాటు చేసిన డబ్బు రూ. 197 కోట్లు నీటిపారుదలకు ఖర్చు అయింది. 1984-85 లో మనము రూ. 228 కోట్లు సూచించినాము. ఆ విధంగా కార్యక్రమాలు చేసుకొని పోవాలని తీసుకు పోతున్నాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తెలుగుగంగకు, అదేవిధంగా శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచ్ ఆఫ్ రైట్ కెనాల్, శ్రీశైలం లెఫ్ట్ బాంక్ కెనాల్, శ్రీరామసాగర్ ఎక్స్‌టెన్షన్ స్కీము యీ 4, 5 స్కీమ్స్‌కు కొత్తగా నీటిపారుదలతో చేపట్టింది.

ఎవరయినా యిది కాదని చెప్పగలరా? చెప్పలేరు. వీటిని తీసుకున్నాము. దీనికి పనర్లు యే విధంగా తీసుకొని వస్తారని అన్నారు పనర్లు గురించి యిప్పుడు తమ ముందు పెట్టడం జరిగింది. అదేవిధంగా ప్లైసెర్ యిరిగేషన్‌కు రిగ్గించడం జరిగిందని గౌరవ సభ్యులు వెంకయ్యనాయుడుగారు, ఎదితరులు చెప్పినారు. దీనికి లగ్గించలేదని మనవి చేస్తున్నాను. ఎందుచేలంటే 1983-84 లో రూ. 10 కోట్లు ఉండేది. కాని 1983-1984 రివైజ్డ్‌లో రూ. 15 కోట్లు ఉంచింది. కాని యీ సంవత్సరం రూ. 18 కోట్ల 45 లక్షలు పెట్టడం జరిగింది. కనుక లగ్గించడం యెక్కడ ఉందని అడుగుతున్నాను. దీనికి యెంత యివ్వాలో అంత దీనికి ప్రాధాన్యత యిచ్చి యివ్వాలని బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కనుక ఆ విధంగా మనము రూ. 18 కోట్ల 45 లక్షలు పెట్టి చూపించడం జరిగింది. అది ఖర్చుచేయడం కూడా జరుగుతుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా మీడియం యిరిగేషన్‌కు ఆ నాడు 1983-1984 లో రూ. 10 కోట్లు ఉంచే యిప్పుడు రూ. 18 కోట్ల 45 లక్షలు చూపించడం జరిగింది. అంతేకాదు యీ నీటిపారుదల వ్యవహారం వచ్చినప్పుడు నాగార్జునసాగర్ ఆయిలెండ్ కమిటీవారి సిఫార్సులు అన్నీ ఒప్పుకోవడం జరిగింది. ఈ సంవత్సరం ఆయిలెండ్ వారికి నీరు అందడం లేదని ఒక సిఫార్సులో వచ్చినప్పుడు, దానికి ఉన్న స్థాయి నీరుకంటె యింకొక 1? అడుగులు నీటి మట్టాన్ని కరెంటు ఆపి అయినా సరే పెంచమన్నాము. ఆ ప్రాంతం రైతాంగానికి నీరు అందించాలి. సీడ్‌బెడ్స్‌కు జూన్, జూలైలోనే కావాలనే ఉద్దేశ్యంతో నీరు యింకా ఎత్తుగా సాగర్‌లో అట్లాగే ఉంచడం జరిగింది. దీని సిఫార్సులు ఆధారం చేసుకొని మనకు వరల్డ్ బ్యాంకు వారు రూ. 18 కోట్లు యిస్తే మన డబ్బు కొంత కలిపి అవి యివి అంతా రూ. 185 కోట్లు ఖర్చు పెట్టి ఆయిలెండ్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, సిమెంటుతో లైనింగ్ చేయాలని నాగార్జునసాగర్ ప్రాంతానికి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అదే విధంగా జూరాలకు రూ. 8 కోట్లు, సింగూర్‌కు రూ. 7 కోట్లు కేటాయించినాము. డ్రయినేజ్‌కు వస్తే క్రిందటి సంవత్సరం రూ. 3 కోట్లు ఉంచే యీ సంవత్సరం రూ. 5 కోట్లు చేయడం జరిగింది. ఎక్కడయినా మార్పుచేసినామా? లేదా? అనడానికి యిది కాదా అని అడుగుతున్నాను. రూ. 35 కోట్లు నాగార్జునసాగర్‌కు ఉంచే యీ సంవత్సరం రూ. 45 కోట్లు పెట్టడం జరిగింది. కనుక నీటిపారుదలకు యే విధంగా కేటాయింపు చేయడం జరిగింది. దీనిని యెట్లా తీసుకొని పోవాలి యీ ట్రిప్ట్ క్రియేట్ చేయాలని దీనిని ముందుకు తీసుకొని వెడుతున్నాము. ముఖ్యవిషయం యేమిటంటే పి. కోదేశ్వరరావుగారు మాట్లాడుతూ మెయిన్ చెనెల్స్‌కు మా కాలంలోనే రూ. 20 లు యిచ్చినామన్నారు. ఆ నాడు కాగితం మీదనే రూ. 20 లు వేసి చూపించడం జరిగింది. ఎందుచేతనంటే 8 వ ప్లైనాన్స్ కమీషను ముందు మనము

యీ కార్యక్రమాన్ని చూపిస్తే తప్ప ఆ డబ్బు ఆ విధంగా కోందానికి వీలులేదని ఆనాడు రూ. 20 లు వేసి చూపించడం తప్ప రూ. 10 లు దాటి ఒక్క పైన కూడా ఖర్చు పెట్టలేదు. రూ. 9 లు మార్జిమే మైనర్ యిరిగేషన్ యిచ్చేవారు రూ. 10 లు మీడియం, మేజర్ యిరిగేషన్‌కు యిచ్చేవారు. ఇప్పుడు దీనిని రూ. 15 లు బడ్జెట్టులో యేర్పాటు చేసినాము. ఈనాడు రూ. 15 లు మెయిన్‌టెనెన్స్‌కు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయాన్ని అమలుచేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకొని ముందుకు నడిపిస్తున్నది. అదే విధంగా కమాండు యేరియాకం 1983–1984 లో రూ. 11 కోట్లు ఉంటే యీ సంవత్సరం రూ. 18 కోట్లు పెట్టడం జరిగింది. కమాండు యేరియాను డెవలప్ చేసుకోవడానికి అధికప్రాధాన్యత యివ్వాలని ఆ విధంగా పెట్టడం జరిగింది. కనుక యీ సబ్జెక్ట్ మీద యింత సుదీర్ఘంగా చెప్పవలసిన అవసరంలేదు. అయినప్పటికీ కూడా గౌరవ సభ్యులు యే విధమైన యిరిగేషన్ సౌలభ్యాలు లేని ఎమోషన్‌కు లోనుకాని చాలుయిస్తాపెద్దలు అని తమ ద్వారా కోరడం జరుగుతోంది. ఎందుచేతనంటే యీ ప్రాంతం ఆ ప్రాంతం అనకుండా యెక్కడ ఎక్కువ పీడిత ప్రాంతం ఉందో యే ప్రాంతానికి నీటి వసతుల్లు అవసరం ఉందో, యే ప్రాంతానికి అవకాశం ఉందో యివన్నీ దృష్టిలో పెట్టుకొని మనము సోదరులందరినీ వెంటబెట్టుకొని పోవాలనే ఉద్దేశ్యంలో చేస్తున్నదే, తప్ప యింకొకటి కాదు. కనుక దీనికి లోపు యివ్వకూడదని చెబుతున్నాను. మన రాష్ట్రం రెండు ముక్కలు; మూడు ముక్కలు అయిందని యింతకు ముందు గోపిరెడ్డిగారు చెప్పినట్లు అక్కడ అటువంటి దానికి తావు యివ్వవద్దు. కనీసం మనము ఎలాట్‌మెంట్ రిపజంటేటీవ్స్ అనే బాధ్యతతో దీనికి తావు యివ్వకూడదు. ప్రభుత్వం కూడా దీనికి తావు యివ్వకుండా ప్రయత్నం చేస్తోంది. ప్రభుత్వం యెక్కడయినా ఆ తావుయిస్తే మీరు తావు యిస్తున్నారని వెలెత్తి చూపించవలసిన బాధ్యత గౌరవ సభ్యులకు కూడా ఉంది. కనుక దీనికి తావు యివ్వకుండా మన రాష్ట్రాన్ని ఒకే తాటిమీద తీసుకొని పోతాను మన రాష్ట్రంలో ఉన్న యీ 2,750 టి. ఎం. సి. ని వాడుకోవడానికి యెప్పుడు మనము కలలు కంటామో ఆ కలలు నిజం చేసుకుందాము దీనికి ప్రయత్నం చేయడానికి మీరు కూడా సహకరించండి. ఆశీర్వదించండి. అని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి విషయానికి వస్తే దీనిలో యీ మధ్య కొంత లోపం జరిగింది. జరగలేదని అనడంలేదు. డిస్ట్రిబ్యూషన్ విషయంలో, కొంత లోపం జరిగిందని గౌరవ సభ్యులే కాకుండా ప్రభుత్వం కూడా గ్రహించింది. దీనికి వెనకాడవలసిన అవసరంలేదు. తప్పు జరిగినప్పుడు తప్పు అని ఒప్పుకోవాలి. మనము యెంతసేపు ప్రొడక్షన్‌వైపే ముందుకు పోతున్నాము, తప్ప సరఫరా విషయంలో యివ్వవలసిన ప్రాధాన్యత యివ్వ లేదు. మేము కూడా బోర్డు వారికి పిలిచి చెప్పడం జరిగింది. ఈ బోర్డు పెంట్రల్

యూట్ క్రింద కాన్‌స్టిట్యూట్ అయింది. మనము కాన్‌స్టిట్యూట్ చేసేది మనము అయినా నిర్ణయాలు తీసుకునేది వారు, అయితే పాలసి మేటర్స్ యేమైనా ఉన్నప్పుడు ప్రభుత్వం దగ్గరకు వారు వస్తారు లేప్ప దాని అమలు వ్యవహారం అంతా బోర్డు దగ్గర ఉంది ఉంటుంది. ఏదైనప్పటికీ కూడా వారికి ప్రభుత్వానికి ఒక అర్థంఉంది. చక్కగా నడుస్తూఉంది. దీనికి 1983-1984 లో రూ. 146 కోట్లు యిచ్చినాము. కొంత రూ. 30 కోట్లు, 40 కోట్లు తగ్గించినాము. వారు కూడా బాధ వ్యక్తం చేసినారు. ఈ సంవత్సరం రూ. 200 కోట్లు చేయడం జరిగింది. వారు డిస్ట్రిబ్యూషన్ లైన్స్ డెవలప్ చేసి యిచ్చుదు యీ విధమైన దెబ్బతిన్నాము. ఆ దెబ్బ మరల తగలకుండా ఉండడానికి వారు తీసుకోవలసిన బాధ్యత ఉంది. ఇనస్టాల్డ్ కెపాసిటీ యీ నాడు 2,901 మెగావాట్లు ఉన్నప్పటికీ 1984 ఏప్రియల్ నాటికి 3,000 మెగావాట్లకు పెరుగుతుందని కూడా చెప్పడం జరిగింది.

కాని ఇన్ స్టాల్డ్ కెపాసిటీ ఒకటే చాలదు. మనము ప్రొడ్యూజ్ చేసుకోవడం ఏ విధంగా దాన్ని చక్కగా సమన్వయం చేసుకోవాలన్న వ్యవహారం మీద కూడా ఆధారపడి వుంది ఆసమన్వయానికి ప్రాధాన్యత యివ్వడం, దానికి ఎక్కువ డబ్బు కేటాయించడం కూడా జరిగింది. మన రాష్ట్రములో థర్మల్ యూనిట్స్ 1,248 మెగావాట్స్ మాత్రం ప్రొడ్యూజ్ చేసేది వుంది. అదేవిధంగా హైడ్రో ఎలక్ట్రిసిటీ 1,655 మెగావాట్స్ ప్రొడ్యూజ్ అవుతున్నది. ఈ కరెంటు రేటు చీప్‌గా వుంటుంది. థర్మల్ పవర్ ధర ఎక్కువగా వుంటుంది. థర్మల్‌స్టేషన్‌కు పంపే బొగ్గు క్వాలిటీ తక్కువని వీరు చెబుతున్నారు. క్వాలిటీ మంచిది యిస్తున్నామని వారంటున్నారు. ఏది ఏమైనప్పటికీ, కొంత వీరిలో నిద్రావస్థ వుందని మేము గ్రహించడం జరిగింది. వారిని అటునుంచి ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నము చేస్తున్నాము. ఒక మంచి వ్యవహారము ఏమిటంటే ఎన్. టి. పి. సి. వారు 210 మెగావాట్స్ కరెంటు ప్రొడ్యూజ్ చేసే యూనిట్‌ను శపరేట్ చేశారు తత్ఫలితంగా 180 మెగావాట్స్ యూనిట్స్‌కు స్టెబిలైజ్ అయి, ప్రొడ్యూజ్ చేస్తున్నారు. దానిని మనము వాడుకొనే అవకాశము కలిగింది. ఎందుకంటే వారికి చానల్స్ బయటకు తీసుకొనిపోవడానికి అవకాశము లేదు కనుక, మన రాష్ట్రములో వాడుకొనే అవకాశముంది గనుక తాత్కాలికంగా వచ్చిన ఈ యిబ్బందిని నర్దుకోవడానికి ఒక అవకాశము కలిగింది. ప్రశ్న వేసినపుడు నేను దానిని అనేక విధాలుగా ఎక్స్‌ప్లెయిన్ చేయడం జరిగింది. విద్యుచ్ఛక్తిపై వైట్ పేపరు పెట్టడం జరిగింది కనుక, దీనిపై ఎక్కువ టైం వృధాచేయడం మంచిదికాదు. కొత్తగూడెంలో 880 మెగావాట్స్‌కుగాను, 470 మెగావాట్స్ మాత్రమే ప్రొడ్యూజ్ అవుతున్నది. ఈ యూనిట్స్ అన్నీ ఆరోజు కేంద్రం వారు

బి. హెచ్. ఇ. ఎల్. నుండి కొనమని చెప్పినందున మొదట టీరింగ్ ట్రబుల్ అది ఇది వచ్చినందున మనము ఎక్స్‌పెక్ట్ చేసినంత విద్యుచ్ఛక్తి రాలేదని అంటున్నారని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. శ్రీశైలంలో 310 మెగావాట్స్, సాగర్‌లో 510 మెగావాట్స్ విద్యుచ్ఛక్తి రావలసి వుండగా ఈ సంవత్సరము రాలేదు. కారణం ఏమిటంటే సాగరులో సీటమట్టాన్ని పెంచి, క్రిందకు నీరు పదలిపెట్టడం లేదు. క్రెస్ట్ గేట్లను పెట్టుకోలేని కారణంగా అక్కడ నీరు లేకపోయింది. ఈ క్రెస్ట్‌గేట్స్ పూర్తి అయితే దగ్గరదగ్గరగా రు 100 కోట్లు రెవిన్యూ వచ్చే అవకాశముందని మన ఆఫీసర్లు చెబుతున్నారు. సీటీ మట్టం బాగుగా పెంచుకునే అవకాశముందని ఆఫీసర్లు చెప్పారు. కనుక ఆ అవకాశము తీసుకున్నా వచ్చే సంవత్సరము నుండి మనము కరెంటులేదని యిబ్బంది పడవలసిన అవసరము వుండదు. ఈ సంవత్సరము మాత్రమే అనేకమంది రైతాంగము, పారిశ్రామికవేత్తలు, యిబ్బందులు పడ్డారు. 25 పర్సెంటు హైటెన్షన్ లైను నుండి కట్‌చేసి, రైతులను ఆదుకోవాలని ఒక నిర్ణయం. ఆ నిర్ణయం కూడా ఎంతో కాఠిన్యమైంది అయినప్పటికీ తీసుకోవలసి వచ్చింది. పరిశ్రమలను ఆపుకోవలెనని చెప్పవలసిన అవసరం కలిగింది. దానికి నేను చింతిస్తున్నానని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈరట్ ఇపుడే వచ్చింది అనేది యదార్థముకాదు. అనేక సందర్భాలలో 50 పర్సెంటు, 30 పర్సెంటు, 60 పర్సెంటు కట్ కూడా యిచ్చారు. ఈ రోజు మైసూరులో 75 పర్సెంట్, మద్రాసులో 50 పర్సెంటు, మహారాష్ట్రలో 15 పర్సెంటు కట్ వుందని మనవి చేస్తున్నాను. కట్ లేదని అనుకోవద్దు. కానీ దీనిని సమన్వయం చేసుకొని సడుపుకోవడంలో కొంత బాధ కలుగజేశాము. అబాధ ఇక ముందు జరుగకుండా చూడవలెనని బోర్డువారికి చెప్పడం జరిగింది. జాప్యం ఇక ముందు కూడా జరగదని నేను ఆశిస్తున్నాను. ఈ ప్రాంతంలో హైటెన్షన్‌లైన్, పెద్ద పెద్ద కెనాల్స్ అంటే 220 కె. వి లేకపోతే 132 కె. వి. లైన్స్ ఇలాంటివి కట్టలేదని అన్నారు. కమలాపురం రామగుండంకు ఈ మధ్యనే కేంద్రంవారు పర్మిషన్ యిచ్చారు. ఫారెస్టువారు క్లియరెన్స్ ఇచ్చారు. వెంటనే అక్కడ లైన్సు వేసుకోడానికి వాటి తాకీదులుపచ్చి, వెంటనే వేసుకొమ్మని చెప్పడం జరిగింది. క్రిందటి సంవత్సరము పెయ్యిగ్రామాలకు వెంకయ్యనాయుడుగారు ఫిక్స్ చేయమని అన్నారు. క్రిందటి సంవత్సరము పెయ్యి గ్రామాలకు 45 వేల పంపుపెట్లకు టార్గెట్ పెట్టుకొన్నారు. కాని ఈ సంవత్సరము అలాగే పెయ్యి గ్రామాలకు ఇస్తూ, 60 వేల పంపు పెట్లకు టార్గెట్ పెట్టుకొన్నారు. మన రాష్ట్రములో 5 1/2 లక్షల పంపుపెట్లకు ఇప్పటికే విద్యుచ్ఛక్తి యివ్వడం జరిగింది. ఏ రాష్ట్రములోమా ఇంత స్పీడుగా జరగ లేదు. ముందుగానే విద్యుచ్ఛక్తి యివ్వడం జరిగింది. అయితే కేవలము ఎలక్ట్రిసిటీకే

కన్‌ఫయిన్ కాకుండా, బయోగ్యాస్ ప్లాంట్ అని చెప్పి, క్రొత్తగా చదాయి. ఇది గౌరవ సభ్యులకు తెలుసు. 82–83లో మన రాష్ట్రములో 3వేల బయోగ్యాస్ ప్లాంట్లను పెట్టడం జరిగింది. 1983–84 లో 4 వేలు పెట్టడం జరిగింది. మన రాష్ట్రము ఆ విధంగా ముందంజ వేసింది. పోయిన సంవత్సరము 30 వేల విండ్‌మిల్స్ పెడితే, ఈ సంవత్సరము 100 పెట్టాలని అనుకొన్నాము. ఎందుకంటే గాలికిలవి తిరుగుతూపుంటే క్రింద కరెంటుప్రొడ్యూస్ చేసుకోవడానికి అవకాశముంది. ఖర్చులేకుండా విద్యుచ్ఛక్తిని క్రియేట్ చేసుకోవచ్చు. నా చిన్నతనంలో యూరోపియన్ కంట్రీస్‌లో వాటిని పెట్టారు ఈనాడు ఆయంత్రాలు ఇక్కడకు వచ్చాయి. దీనికంటే మించింది మరొకటి వచ్చింది దానిని సోలార్ ఎనర్జీ అంటారు. ఒక అద్దము పెడితే అది వేడెక్కి, తచ్వారా నీరు వేడి అవుతాయి. అటువంటి దానిని లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌లో పెట్టారని చెప్పాము. ఆ అద్దము మామూలు అద్దమే. దానిమీద ఇనుక, మరొకటి ఏదో కలిపి రాస్తారు. ఆ అద్దము వేడెక్కినపుడు పైపు ద్వారా వేడిమి వెళ్ళి నీటిని వేడిచేస్తుంది. ఆ విధంగా వేడిని కన్సర్వ్ చేసుకోవడం, క్రొత్త ఎనర్జీని క్రియేట్ చేసుకోవడం ఇటువంటి పద్ధతులకన్నిటికీ ప్రభుత్వము ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పడంలో ఇది నాయొక్క ధర్మమని మనవి చేస్తున్నాను.

అగ్రికల్చరుకు పస్తే, గౌరవ సభ్యులు కొందరు ఆందోళన వ్యక్తంచేశారు. 1982–83 లో వున్న ప్రొడక్షన్‌కంటే ఇప్పుడు ప్రొడక్షన్ తగ్గిందని అన్నారు. 1982–83లో వున్న ప్రొడక్షన్ అంతా కూడా కోటి11 లక్షల టన్నులు మాత్రమేనని మనవిచేస్తున్నాను. దీనిని రిమైండ్ చేయమని, రీకాల్ చేయమని నేను గౌరవ సభ్యులను గౌరవంగా కోరుతున్నాను. 1982–83 లో కోటి 11 లక్షలయితే, 1981-82 లో నిజమే కోటి 14 లక్షల టన్నులు ప్రొడక్షన్ వచ్చింది ఆనాడు. ఇపుడు మేము ఎక్స్‌పెక్ట్‌చేసింది కోటి 15 లక్షల టన్నులు. అది కూడా ఎపుడు ? రెండు పెద్ద పెద్ద సైక్లోన్స్ వచ్చి, ఒక డ్రవుట్‌వచ్చి, మూడు వ్యవహారాలలో పెద్ద దెబ్బ వచ్చి, అనేక ప్రాంతాలు దెబ్బతిన్నాకూడా కోటి 15 లక్షల టన్నుల ఆహారధాన్యాలను మన తెలుగన్న పండిస్తున్నాడంటే దానికి సెల్యూట్ కొట్టాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఈ సంవత్సరము మన రైతన్నలు గ్రామాల్లో వుండి అనేక యిబ్బందులు కష్టాలుపడుతూ బాధలను క్రింగి ఈ విధంగా పండించారు. అందుకు వారికి ఈసభా ముఖంగా ధన్యవాదాలు తెలియజేయవలెనని మనవిచేస్తున్నాను. అన్నిటికన్నా వ్యవసాయ రంగములో ఆయిల్‌సీడ్స్ 50 పర్సెంటు ఎక్కువచేశాము. ఎందుకంటే అది లేకపోతే ఇతర దేశాల నుండి మనం ఆయిల్ కొని డబ్బు పెచ్చించవలసి వుంటుంది. ఫారిన్ ఎక్చేంజి పోతుంది. ఆయిల్‌సీడును పెంచివందువల్ల ఇతర రాష్ట్రాలకు అం

దించే అవకాశము దొరికింది. 8 లక్షల టన్నుల నుండి 12 లక్షల టన్నుల వరకు పెరిగింది. 8 లక్షల టన్నులు ఎక్కడ ? 12 లక్షల టన్నులు ఎక్కడ ? నాలుగు లక్షల టన్నుల సీడును 1982–83 నుండి 1983-84 వరకు పెంచుకున్నాము. ఒక్కసారి ఇంత పెంచామంటే, ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ వారు దీనికి రీయాక్టివైజ్ చేసి, రైతులకు కావలసిన డబ్బును అందించి మీరు పండించండి అని అడిగినపుడు రైతులు ఉత్సాహంతో ముందుకు వచ్చి సీడ్స్ ప్రొడక్షన్ ఎక్కువచేశారు.

రైస్ ప్రొడక్షన్‌లో మన రాష్ట్రము అత్యధికమైన ప్రాధాన్యత యిచ్చి అందరి కంటే ఎంతో ప్రత్యేకమైన ప్రాధాన్యత మన రాష్ట్రంపొంది పుందనిమనవి చేస్తున్నాను. ప్రొడక్షన్‌లో రాష్ట్రాలన్నిటితో కంపేర్‌చేస్తే, మనది 2.16 అని మనవి చేస్తున్నాను. అయితే ఆల్ ఇండియా ఆవరేజి 1.34 వుందని ప్రతిపక్ష నాయకులకు మనవి చేస్తున్నాను, అనేక ఆవరేజి ప్రొడక్టివిటీలో మన రాష్ట్రము ముందుగా వుంది. అయితే పంజాబుతో పోల్చి చూచుకుంటే అక్కడ 3.26 వుంది. అందువల్ల జయపాల్‌రెడ్డి గారు చెబుతూ, మనము తక్కువ వున్నాము రైస్‌లో అని అన్నారు. నేషనల్ యావరేజి మొత్తము ప్రొడక్షన్ తీసుకున్నప్పుడు వాళ్ళు 1.34 వున్నప్పుడు కూడా 2.16 రైస్ ప్రొడక్షన్‌లో మనము అధికంగా వున్నాము. ఈ సంపత్సరము కూడా కోటి 15 లక్షల టన్నుల ఆహార ధాన్యాలకుగాను 85 లక్షల టన్నుల ధాన్యం పండించింది. మన రైతాంగము. 85 లక్షల టన్నుల్లో మనకు కావలసింది 48 లక్షల టన్నులు. మిగిలిన 50 లక్షల టన్నులు కాస్త ఇతర రాష్ట్రాల వారికి, కేంద్రం కోటాకు యివ్వవలసిన దానికి పనికి వస్తుంది. రైస్ ప్రొడక్షన్‌లో క్రిందటి సంవత్సరముకంటే అధికంగా పెరిగింది. మెయిజ్, సుగర్‌కేన్, కాటన్‌లో కూడా మనం we are above the all India level.

సుగర్‌కేన్ విషయంలో కేంద్రము తగ్గించినా, ఈ ప్రభుత్వము రు. 50 ల సబ్సిడీ ప్రయిజ్ ఇస్తూ, అనుకున్న ధరకంటే తక్కువకు పడిపోకుండా ఈ విధంగా మెయిన్‌టెయిన్ చేసుకొంటూ వచ్చాము.

ఎరువుల వాడకములో ఒక్కొక్క హెక్టారుకు 57 కే. జి. లు యావరేజిన వాడుతున్నారు. అయితే నేషనల్ యావరేజి 37 కేజీలు మాత్రమేనని మనవి చేస్తున్నాను. రైతులు ఎరువుల విషయంలో ఇంత ఎక్కువగా వాడుతున్నారంటే ఎంత పురోభివృద్ధి చెందిందో, అభివృద్ధి కార్యక్రమాలలో రైతు ఎంత చురుకుగా పాల్గొంటున్నాడో దీనివల్ల అర్థమవుతున్నదని మనవి చేస్తున్నాను. ఇంత చేసినప్పటికి కూడా మన రాష్ట్రములో సాగు అయ్యే భూమిలో 70 పర్సెంటు డ్రయి ఫార్మింగ్ వుంటే 30 పర్సెంటు మాత్రమే నీటి పాగు క్రింద వుంది. 70 పర్సెంటు డ్రయిఫార్మింగ్

రైతు ఏవిధంగా చేసుకొనపరచెను ? హైదరాబాదు ప్రక్కన ఇక్రిసాట్ ఒకటి వుంది. దానిని అమెరికా ఎయిడెలో పెట్టారు. వారిద్వారా వచ్చిన నవీన పద్ధతులను చేపట్టి, ఈపుధ్య రంగారెడ్డి జిల్లాలో ఒక కొత్త పద్ధతిని చేపట్టాము. ఆ కార్యక్రమం ద్వారా రైతులను కొత్త పద్ధతుల ద్వారా ఎడ్యుకేట్ చేయించాలనే కార్యక్రమం తీసుకోవడం జరిగింది.

డ్రై ఫార్మింగు రాజస్థాన్ తరువాత ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ ఏరియా ఉంది కాబట్టి రైతులు ఇంటరెస్టురో చేయడానికి యిక్కడ యింకా మిగిలిపోయిన ల్యాండును కర్టిన్ బుల్యాండుగా తీసుకురావలసిన అవసరం ఉంది కనుక ఆ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. 50 కోట్ల రూపాయలు 1982–83 లో ఉంటే 1984-85 లో 80 కోట్ల రూపాయలుగా అగ్రికల్చరల్ కోఆపరేటివ్ పెట్టరుకు పెంచడం జరిగింది. మనము యీ సంవత్సరంలో ఫ్లడ్స్ వచ్చాయి. అందుకొరకు ఇదివరకు ఏ రాష్ట్ర ప్రభుత్వమూ తీసుకురాలేని సెంట్రల్ అసిస్టెన్స్ యీ రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన ఘనత మీరు దక్కింది. 76 కోట్ల రూపాయలు సీలింగు మనము తెచ్చుకున్నాము. వరదలలో అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. అందువల్ల రైతులకు ఎన్నో నష్టాలు, కష్టాలు వచ్చాయి. దీనికిగాను ముందుగానే మనము 30 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి తరువాత సెంట్రల్ అసిస్టెన్సుగా 76 కోట్ల రూపాయలు తెచ్చుకున్నాము. వరదల సమయంలో 21 కోట్ల రూపాయలు తెచ్చుకున్నాము. ఇందంతా ఎందుకు చెబుతున్నానంటే యింతకు ముందు ఏ ప్రభుత్వము కూడా యిట్లా ఎక్కువ మొత్తము తీసుకురాలేదని నా ఎదెండ్ వరదలవల్ల ఒంగోలు, చిత్తూరు జిల్లాలు దెబ్బతిన్నాయి. నెల్లూరుజిల్లా విషయంలో 7 తాలూకాలు దెబ్బతిన్నాయని 2 తాలూకాలు పార్షియల్‌గా దెబ్బతిన్నాయని రిపోర్టులో తెలిపారు. ఇంకా ప్రకాశం, చిత్తూరు జిల్లా కలెక్టర్ల రిపోర్టులు రాలేదు. ఈ నష్టాలను ఎట్లా తట్టుకోవాలి అనే ఆలోచనతో సీడ్ సప్లయి సబ్సిడీ బేసిస్‌మీద రైతులకు అందజేయవలసిందిగా ఆదేశాలు యివ్వడం జరిగింది. అంతేకాకుండా క్రాప్ లోన్సు, షార్టు టెరమ్ లోన్సు కూడా ఆపుడే స్టార్టుఅయినాయి. దీనికొరకు 1.80 లక్షలు రూపాయలు శాంక్షన్ చేసి దానిని పంచిపెట్టవలసిందిగా అధికారులకు ఆదేశాలు యివ్వడం జరిగింది. ప్రభుత్వం ఏ విధంగా ఎలర్టుగా ఉందో చెప్పడానికే యిదంతా చెబుతున్నానని మనవిచేస్తున్నాను. ఇక ఇండస్ట్రీస్‌కు డబ్బు తగ్గించామని గౌరవనీయులైన మదన్‌మోహన్‌గారు చెప్పారు. ఈ ఇండస్ట్రీస్‌కు 1982–83 లో 40 కోట్లు రూపాయలు అయితే 1983–84 సంవత్సరంలో 44 కోట్ల రూపాయలు యివ్వడం జరిగింది. దీనికొరకు 64 కోట్ల రూపాయలు పెట్టారు కదా అవి ఆడగవచ్చును. ఇదిపోరపాటున ప్లానులో వ్రాపారు. నాన్ ప్లాన్‌తో ఉండవలసినది

23 కోట్ల రూపాయలు షుగర్ కేస్‌కు యిచ్చినది పోరపాటున ప్రాసి 83 కోట్ల రూపాయలుగా చూపించారు. అందుకనే 44 రూపాయలు 1983-84 లో ఇండస్ట్రీస్‌కు యివ్వడం జరిగింది. తరువాత 1984–85 సంవత్సరంలో యీ ఇండస్ట్రీస్‌కు 40 కోట్ల రూపాయలు పెట్టడం జరిగింది. కనుక ఇండస్ట్రీస్‌కు తగ్గలేదు. పరిశ్రమల అభివృద్ధికి తగ్గించాలనే భావన యీ ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వం యీరోజు 23 కోట్ల రూపాయలు పోరపాటున చూపించినది. తరువాత మొన్న యిచ్చిన 1984 సంవత్సరం కేటాయింపు రు. 6 కోట్లు షుగర్ కేస్‌కు పంచిపెట్టండి అనిచెప్పియివ్వడం జరిగింది. అంతకుముందు 12 కోట్ల రూపాయలు కూడా యివ్వడంజరిగింది. ఇక సింగరేణి కాలయీరీస్‌లో రాష్ట్రములో 1983-84లో 10 లక్షలటన్నులు మనకు ఎక్కువగా ప్రొడ్యూస్ అయ్యే అవకాశం కల్పించారు. అంతకుముందు సంవత్సరం ఎపుడూ యీ విధంగా ఉత్పత్తిలేదు. అంతేకాకుండా వారు 6 వేల ఉద్యోగాలు యిచ్చారు. ఆవిధంగా కొత్తగా ఎంప్లాయిమెంటుకు అవకాశాలు పెరిగాయి. ఇక మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటు తీసుకుంటే 1982-83 లో 12 కోట్లు రూపాయలు మాత్రమే యిచ్చారు. కాని 1983-84 లో 14 కోట్లు రూపాయలు రివైజ్ అయిన ఎస్టిమేటు అయితే 1984-85 సంవత్సరంలో అది 18 కోట్ల రూపాయలకు పెట్టడం జరిగింది. దీనికి కారణం ఏమిటంటే డైట్‌కు, మెడిసన్స్‌కు 50 శాతం పెంచడం జరిగింది. ఆ విధంగా చేసుకోవడమేకాకుండా మనకు సూపర్ స్పెషల్స్ పెట్టించలేకపోయారా అని అపోజిషన్ లీడరుగారు అడిగారు. అది కరక్టు, అందుకోసమే కారనరీ కైపాస్ పెట్టించాలని అదే విధంగా పుల్‌బాడీస్కానింగు ఒకటి పెట్టించాలని చెప్పి యీ రెంటికీ ఆర్డర్సు పాస్‌చేయడం జరిగింది. ఆన్డోపెడిక్ హాస్పిటల్‌లో అవి పెట్టడానికి నిర్ణయం జరిగింది లేడీ డాక్టర్సు లేరని గౌరవనీయులైన బి. జె. పి. నాయకులు చెప్పారు. నేను. వారి ప్రాంతం పర్యటనకు వెళ్ళినపుడు అదివారు చెబితే నేను తిరిగి వచ్చి దాని విషయం తెలుకోవడం జరిగింది. డాక్టర్సును అక్కడకు పోస్టు చేస్తే వెళ్ళడంలేదేమిటన్న విషయం నేను తెలుసుకుని దానిమీదనే 300 లేడీ డాక్టర్సును రిక్రూట్‌మెంటు చేశామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అట్లాగే రాష్ట్రంలోని ప్రతి ప్రయిమరీ హెల్త్ సెంటర్లో కూడా 1984 సంవత్సరాంతానికి డాక్టర్లను ఉంచడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. 300 లేడీ డాక్టర్సు అప్పాయింటుమెంటు కోసము డబ్బు రిలీజ్‌చేసాము. అందువల్ల ఈ విషయంలో యిబ్బంది ఏమీ ఉండదు. ఇక మన రాష్ట్రంలో 15,000 బెడ్స్ ఆసుపత్రులలో ఉండగా 5,000 మంది డాక్టర్లు ఉన్నారు. 10,000 మంది వర్సులు ఉన్నారు. ఇది చాలదంటే వారి కార్యక్రమాలు ఎక్కువ చేయడానికి డబ్బు

పెంచడం జరుగుతుందని మనవిచేస్తున్నారు. ఇవికాక కంట్రీసైడ్ ఆయుర్వేదం, హోమియోపతి, యునాని డిస్పెన్సరీలు కొత్తగా 62 శాంక్షన్ చేసాము. అంతే కాకుండా హోమియోపతి కాలేజి ఒకటి హైదరాబాదులో యిచ్చాము. ఆయుర్వేదము నకు విజయవాడలో కాలేజి యిచ్చడం జరిగింది. వీటన్నింటికి కూడా డబ్బును కేటా యించడం జరిగింది. అంతేకాకుండా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌ను పటి ష్టము చేయడం కూడా జరిగింది. డ్రింకింగు వాటర్‌కు డబ్బు తగ్గింది అంటున్నారు. ఆ విషయం యిక్కడ గౌరవ సభ్యులు సీనియర్స్, జూనియర్స్ అందరూ కూడా చెప్పారు. ఇందులో వాస్తవాలు చూస్తే 1982 - 83 లో 16 కోట్ల రూపాయలు ఉంటే ఒకేసారి 1983 - 84 లో 30 కోట్ల రూపాయలకు దానిని పెంచాము. దీనిని మరల 1984 - 85 లో రు. 19 కోట్లకు తగ్గించడం జరిగింది. ఎందుకంటే యీ మధ్య కేంద్ర ప్రణాళిక సంఘం మీటింగుకు ముఖ్యమంత్రిగారు, నేను వెళ్ళినపుడు యీ మంచినీటి కార్యక్రమాలకు రు. 25 కోట్లు పెడితే చాలన్నారు. ఎందుకంటే గ్రామీణ మంచినీటి పథకాలు మొత్తం దేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉందని చెప్పి చూపించారు. అది సగర్వంగా నేను యిక్కడ మనవిచేస్తున్నాను. ఏ రాష్ట్రంలో కూడా మన రాష్ట్రంలో ఉన్నటువంటి మంచినీటి సౌకర్యాలు లేవని డిప్యూటి చైర్‌మెన్ ఒవాన్‌గారు ఆ విధంగా అన్నారు. వారు చెప్పిన విధంగా 25 కోట్లు రూపాయలు ఎందుకు కేటాయించలేదంటే, ఎందుకు 19 కోట్ల రూపాయలు కేటాయించామంటే మనకు యిపుడు జిల్లా అభివృద్ధి మండలాలు వస్తున్నాయి. దానికి ప్రతి జిల్లాకు ఒక కోటి రూపాయలు యిస్తున్నాము. ఈ మంచినీటి కార్యక్రమాలకు ఆ కోటి రూపాయలతో స్థానిక పెద్దలు, ఎం. ఎల్. ఏలు సూచించిన ప్రకారంగా కొంత ఖర్చు పెడతారు. అందువల్ల 19 కోట్ల రూపాయలు సరిపోతుంది. ఒక కోటి రూపాయలు అటూ, యిటూ అయినా తరువాత సర్దుకోవచ్చును. ఇంత బాగా మంచినీటి సౌకర్యాలు నెరవేర్చినందుకు మాకు 5 కోట్ల రూపాయలు ఎగస్ట్రాగా సెంట్రల్ గవ ర్నమెంటువారు రిలీజ్ చేసారు. అదే విధంగా స్కూలు ఎడ్యుకేషన్ విషయం వచ్చి నపుడు 1982–83 లో 5 కోట్లు 70 లక్షల రూపాయలు అయితే 1983-84 లో రు. 22 కోట్లు, తరువాత 1984-85 లో రు. 23 కోట్లు పెట్టడం జరిగింది. ఇందు లో స్కూలు ఏడ్యుకేషన్‌కు తగ్గించి, కాలేజీ ఎడ్యుకేషన్‌కు ఎక్కువచేశారని జనతా నాయకులు శ్రీ పాల్‌రెడ్డిగారు అన్నారు. అది వాస్తవముకాదు. స్కూలు ఎడ్యుకేషన్‌కు తగిన ఇంపార్టెన్సు యివ్వడం జరిగింది. 17,000 మంది టీచర్సును అప్పాయింటు చేసారు. అయితే కన్‌సాలిడేటెడ్ శాలరీస్ మీద అప్పాంటు చేశారని, జీతాలు చాల వని అంటున్నారు. వాస్తవమే. ప్రస్తుతం అది, యిది తట్టుకోవాలి కనుక కొంత

యిబ్బంది ఉంది. నాన్‌ప్లాన్‌లో అనవసరం ఖర్చు ఎందుకని ఆవిధంగా నిర్ణయించం జరిగిందని మనవిచేస్తున్నాను.

11 టీచర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను 83-84 లో గ్రాంట్ చేశాము. ప్రతి జిల్లాలోనూ, ఇంతవరకూ జరగని రీతిగా రూ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

ఇక మధ్యాహ్న భోజన విషయంలో సభ్యులు కొన్ని సూచనలు చేశారు. రు. 50 కోట్ల నుండి రూ సంవత్సరం రు. 33 కోట్లకు తగ్గించాలని అంటూ, 40 లక్షల మంది పిల్లలకే చాలదని, తగ్గించడంలో అర్థం లేదని అన్నారు. రసల మీద విపక్షత కూడా చూపుతున్నారని అన్నారు. నేను మనవి చేసేదేమంటే రూ పథకాన్ని ఎప్పటికప్పుడు రెవ్యూ చేసుకోవడం జరుగుతుందని, ఇది ఫైనల్ పెట్టుకున్నదికాదని మాత్రమే. ఎంతవరకూ ఇది సక్రమంగా నడుస్తుందో తెలుసుకోవడానికి మాత్రమే ఆ రకంగా ఏర్పాటు చేయడం జరిగింది.

తరువాత పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి ఎంతో మంది పెద్దలు, అనుభవం ఉన్న వారు, తెలివితేటలు గలవారూ, గతంలో మంత్రులుగా ఉన్నవారు ఉన్నారు. ఆన్ని విషయాలను అవగాహన చేసుకోవాలి. 1948 లో ప్రకాశంగారు ఫిర్కాల సిస్టం పెట్టారు. మద్రాసులో ఈ ఫిర్కాల సిస్టం ఉందని, దీని ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు దగ్గరగా తీసుకు వెళ్ళవచ్చునని ఆశించడం జరిగింది. తరువాత బలవంతరాయ్ మెహతా (1956 లో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారనుకుంటాను) ఇక్కడకు వచ్చి పరిశీలన జరిపి, రిపోర్టు ఇచ్చిన తరువాత, మన ప్రభుత్వమూ, రాజస్థాన్ ప్రభుత్వమూ పంచాయితీరాజ్ వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగింది. అశోక్ మెహతా రిపోర్టు 1979 లో వచ్చింది. అప్పుడు కేంద్రంలో జనతా ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ టూ టైర్ సిస్టం బాగోలేదని, ప్రభుత్వాన్ని ప్రజలవద్దకే తీసుకువెళ్ళే ఏర్పాటు ఉండాలని భావించి అన్ని వర్గాల వారితోనూ, తర్జన భర్జనలుచేసి, అభిప్రాయాలు సేకరించిన తరువాతే ఈ మండల్ వ్యవస్థను ప్రభుత్వం చేపట్టింది. అయితే దీనికిగాను బడ్జెటులో ఎట్టి కేటాయింపులూ జరగలేదనే ఒక విమర్శ ఉంది. ఇప్పటి వరకూ ఎన్ని రెవిన్యూ మండలాలను క్రియేట్ చేయాలి అనే దానిగురించి జిల్లా అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది. 35 వేలకు పైబడి 50 వేలకు లోపు జనాభాగల ప్రాంతాలను కేంద్రంగా జేసుకుని, అన్ని సౌకర్యాలతో కూడా ప్రజలకు దగ్గరగా ప్రభుత్వం ఉంటుందనే ఆలోచన తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ఇందు కనుగుణంగా ప్రతి జిల్లాకు ఒక అభివృద్ధి మండలి ఉంటుంది. డెప్యూటి చైర్మన్, ప్లానింగ్ కమీషన్ చవాన్‌గారితో మాట్లాడినప్పుడు కూడా వారు రీజినల్ డెవలప్

మెంట్ బోర్డును పెట్టుకుంటే బాగుంటుందని అన్నారు. బాక్ వర్డ్ ఏరియాలలో రీజినల్ డెవలప్‌మెంట్స్ బోర్డు పెట్టే ప్రయత్నం వెంగళరావుగారి కాలంలో జరిగింది. దాని వల్ల అంతగా ప్రయోజనం కనబడలేదు. ఆ రిపోర్టులు కూడా ఉన్నాయి. జిల్లా అభివృద్ధి బోర్డులను ఏర్పాటు చేస్తామన్నప్పుడు, కేంద్రం వారు కూడా సంతోషించారు. ఇది రాజకీయంగా ఏర్పాటు చేసినది కాదు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసమే రెవెన్యూ మండలాల వ్యవస్థను ప్రవేశపెట్టడం జరుగుతోంది. కానీ మరే ఇతర కారణం చాదని మనవి చేస్తున్నాను. ఈ జిల్లా అభివృద్ధి బోర్డులో స్థానిక మంత్రి అధ్యక్షుడిగానూ, జిల్లా కలెక్టరు ఉపాధ్యక్షుడిగానూ, ప్రజా ప్రతినిధులు, నామినేట్ చేయబడ్డ నిపుణులు సభ్యులుగానూ ఉంటారు. ప్రతి జిల్లాకు ఒక కోటి రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ప్రయారిటీ ప్రకారంగా, ఏరకంగా అయా జిల్లాలను అభివృద్ధి చేయాలో వారు నిర్ణయం తీసుకుంటారు. ఎస్. ఆర్. ఇ. పి. ఫండ్స్‌కు క్రిందటి సంవత్సరం రు 210 కోట్లు, ఈ సంవత్సరం రు 23 కోట్లు వచ్చింది. మనం రు 23 కోట్లు ఇస్తే, కేంద్రం 23 కోట్లు ఇస్తే మొత్తం రు. 46 కోట్లు ఎస్. ఆర్. ఇ. పి. కి ఒస్తుంది. జిల్లారు సంబంధించిన మంత్రిగారు ఆ శాఖలో చక్కగా అయా పథకాలను అమలుచేసుకునే అవకాశం ఉంటుంది. మన రాష్ట్రములో ఒక క్రొత్త స్కీము పెట్టాము- రూరల్ ఏరియాలలో భూములు లేని బీదవారికి ఉపాధి హామీ కల్పించే పథకం అది. దీనికిగానూ 1983-84 సంవత్సరంలో రు 10 కోట్లు, 1984-85 సంవత్సరంలో రు 50 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి సహాయంగా ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమం క్రింద 8 వేల స్కూలు భవనాలు కట్టడానికి సంకల్పించబడిందని మనవిచేస్తున్నాను.

అధ్యక్ష, ఇకవిముక్తి పథకం గురించి చెప్పుకుందాము. ఎన్నాళ్ళయినా కూడా మనుషులు వచ్చి ఎత్తివేయాల్సిన మరుగుదొడ్లన్నిటికి ఫ్లష్ సౌకర్యం కల్పించాలని ఉద్దేశించబడింది. ఈ పథకానికి నిరుటి కంటే ఈ సంవత్సరం కేటాయింపు తగ్గించడం ఎందుకు జరిగిందంటే, ఒక కోటి రూపాయలు జిల్లాకు కేటాయిస్తున్నప్పు ఈ కార్యక్రమానికి కూడా ప్రయారిటీ పెట్టుకుంటారనే ఉద్దేశంతోనే అని మనవి చేస్తున్నాను.

రోడ్లు, భవనాలకు సంబంధించి, 1982-83 లో రు. 9 కోట్లు కేటాయిస్తే, 1983-84 లో రు. 16 కోట్లు, ఈ సంవత్సరం రు 17 కోట్లు కేటాయించాము. జాతీయ రహదారులు 5 ఉన్నాయి. మన రాష్ట్రంలో 2,350 కి. మీ. పొడవుంది. ఇంకా పెంచమని కేంద్రాన్ని అడగడం జరిగింది. మేజర్ అండ్ డిస్ట్రిక్ రోడ్లు 25 వేల కి. మీ. ఉన్నాయి. వీటన్నిటిని అభివృద్ధి చేయడానికి, బ్లాక్‌టాప్ చేయడానికి గాను జిల్లా అధికారులకు అధికారాలివ్వబడినాయి. మన రాష్ట్రంలో సుమారు 22 శాతం పారెస్టు ఉంది. కనుక అడవులను అభివృద్ధి చేయాలి. ఈక్షలాజికల్ బ్యాలన్స్‌మెంట్

లేనట్లయితే, కొన్ని సంవత్సరాల తరువాత మనకు గారి, నీరు మాడా దొరకదు అనే భావాన్ని సైంటిస్టులు కూడా వ్యక్తంచేశారు దీనికిగాను నిడాడు కేంద్రం వారితో ఒక ఒప్పందము జరిగింది, కెనేడియన్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీవారు రు. 40 కోట్లు ఇస్తే, 5 సంవత్సరాలలో సోషల్ ఫారెస్టును చాలా పెంచవచ్చనే ఒప్పందం కుదిరింది. అధ్యక్ష, ఒక చిన్న సంఘటన జరిగింది. నేను బడ్జెటు ప్రసంగం చేసిన తరువాత, రవీంద్రనాయక్‌గారు గిరిజనుల గురించి ఏమీ చేయలేదని అభియోగించి, బడ్జెటు ప్రతిని చింపేశారు. కానీ వెంకయ్య నాయుడుగారు వారికి సమాధానం చెప్పారు. నేను వారికి థాంక్స్ చెప్పకుంటున్నాను. రు. 8 కోట్లు కాంగ్రెసు వారి కాలంలో గిరిజనుల కోసం కేటాయించబడితే, ఇప్పుడు 8 కోట్లు యిచ్చాము. ప్రసంగములో ప్రాయనంత మాత్రాన వారికి నిర్లక్ష్యం చేశామని భావించరాదు. ప్రతి రిటీలకు ఓల్డు సిటీ డెవలప్‌మెంటుకుగాను రు 1 కోటి కేటాయించడం జరిగింది. సిటీ కుతుబ్‌షా అభివృద్ధి బోర్డు ఉంది. ఈ కోటి రూపాయలను దానికి కేటాయించాము. ఉర్దూ అకాడమీ కోసం డబ్బు కేటాయించాము. మైనారిటీలకు సైనాన్షియల్ కార్పొరేషన్స్‌ను ఏర్పాటుచేస్తామని జనవరి 9 వ తేది ఉపన్యాసంలో చెప్పారు. ఆ విషయం ఏమైందని కొందరు సభ్యులు అడిగారు. దీనికి లీగల్‌గా కొన్ని ఇబ్బందులున్నాయి. పరిశీలించమని లా డిపార్టుమెంటును అడిగాము. అందువలనే నా ఉపన్యాసంలో చెప్పలేదని మనవి చేస్తున్నాను.

వెనుకబడినవారి సంక్షేమం కోసం 1982–83 లో రు. 8 కోట్లు, 1983-84లో రు. 12 కోట్లు, ప్రస్తుత సంవత్సరం రు. 14.8 కోట్లు కేటాయింపు జరిగింది. ఈ లెక్కలు కంపారిజన్ కోసం నేను చెప్పడం లేదు. ఏ విధంగా వీరి అభివృద్ధికి దోహదం చేయబడుతుందో అనేదానికి చెబుతున్నాను. అధ్యక్ష, నేనొక విషయాన్ని తిమ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. భారతదేశంలో మండల్ కమీషన్ రిపోర్టును, వెనుకబడిన వర్గాలవారిసంక్షేమానికి ఏదైనా మేలు చేయాలనే ఉద్దేశంతోనే, యథాతథంగా అమలుచేయడానికి సంకల్పించామని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. కొంతమంది సభ్యులు మురళీధర్ కమీషన్ గురించి అడిగారు. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందని మనవిచేస్తున్నాను. పరిశీలన అయిన తరువాత దాని విషయం తెలియచేస్తాను, ఫిషర్‌మెన్‌కు, టూడీటాపర్స్‌కు ఎన్నో పథకాలను ప్రారంభించాము. చెట్టు మీద నుండి పడిపోయిన వారికి గతంలో రెండు వేల రూపాయలు మాత్రమే ఇచ్చే, దానిని ఇప్పుడు రు. 5,000 చేశాము. ఈ విధంగా వారికెన్నో మేలు కలిగించే పథకాలను ప్రారంభిస్తూ, ప్రతి జిల్లాకు ఒక ఆఫీసరు చొప్పున 23 జిల్లాలకూ, 23 మంది ఆఫీసర్లను సోషల్ వెల్‌ఫేర్ అధికారి స్థాయిలో పెట్టడం జరిగింది. ఇంతకుముందు

ఎప్పుడూ ఈ రకంగాలేదు.

ఒక్క డ్యాంపెర్డ్ క్లాసెస్ వారికి ఈ సంవత్సరం 1984-85 కు 100 హాస్టల్స్ పరిశీలన ఉందని మనవిచేస్తున్నాను. డబ్బు కూడా అదే విధమైన స్థాయిలో కేటాయింపు జరిగిందని మనవిచేస్తున్నాను. షెడ్యూల్డ్ క్యాస్ట్ వ్యవహారం వచ్చినప్పుడు రు. 12 కోట్లు ఆనాడు ఉంటే మరి ఈ రోజున రు. 35 కోట్లు పెంచడం జరిగింది. కొంతమంది రిపైజ్డ్ ఎస్టిమేట్సు చూసుకోకుండా పాపం వారు గ్రహించకుండా రు. 30 కోట్లకు చెగ్గించాపని చెప్పారు. గ్రహించలేదు. 1983 లో రు. 12 కోట్లు ఉంటే, రిపైజ్డ్ ఎస్టిమేటు ప్రకారం 1983-84 లో రు. 30 కోట్లు ఉంటే ఇప్పుడు రు. 35 కోట్లు పెంచడం అంటే రు. 5 కోట్లు పెంచడం జరిగింది. 40 కొత్త హాస్టల్స్ ఇవ్వడానికి నిర్ణయం చేసుకున్నారు. అలాగే రెసిడెన్సియల్ స్కూల్సు ప్రతి జిల్లాకు రెండు స్కూల్స్ ఇస్తున్నామని చెప్పి మనవిచేస్తున్నాను.

పట్టాలను గురించి మాట్లాడారు. క్రిందటి సంవత్సరం లక్ష పట్టాలను పంచి పెట్టాము. రు. 22 కోట్ల రూపాయలను పట్టాలకోసం, 23 రాష్ట్రాలలో ఎక్కడా కూడా ఖర్చు పెట్టడం జరగలేదు. కానీ ఈ రాష్ట్రంలో రు. 22 కోట్ల రూపాయలను కేటాయించాము. ఈ రు. 22 కోట్లలో కేవలం రు. 10 లు నుంచి రు. 12 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. కారణం ఏమంటే రైతాంగం భూమి తీసుకుంటే వారు కోర్టుకు పోయి స్టే తెచ్చుకుంటున్నారు. కొత్త మెరకలు ఉంటే అవి తీసుకోవడానికి వీలుగాదు అంటున్నారు. కొబ్బరి తోట ఉంటే తీసుకోవడానికి వీలులేదు అంటున్నారు. ఇలాంటి కారణాలవల్ల ఆగిపోయింది. డబ్బు విషయంగా కేటాయింపు మాత్రం ఎక్కడా తగ్గలేదు. ఈ సంవత్సరం రు. 18 కోట్లు మాత్రమే ఇందులో ఉంచి 2 లక్షల పట్టాలను పంచి పెట్టాలని ప్రభుత్వం పూర్తిగా సమాయత్తమయ్యే యంత్రాంగానికి తయారుపుతోందని చెప్పి మనవిచేస్తున్నాను. అధ్యక్ష, హౌసింగు విషయం, ఈ హౌసింగు వ్యవహారం ఈ రోజున హడ్కో ప్రోగ్రామ్ ఎక్కడ ఇళ్ళు ప్రోగ్రామ్ చేయాలనే ఉద్దేశంతో రు. 6 వేలు, 9 వేలుపోతే రు. 4 వేలు ఈవిధంగా రెండు, మూడు రకాల ఇళ్ళు తయారుచేయాలనే ఉద్దేశంతో, జిల్లాకు 10 వేల ఇళ్ళు కట్టిస్తామని ఆలోచన చేయడం జరిగింది. మెంబర్సు అంతా అడిగారు. 10 వేల ఇళ్ళు ఎందుకు కట్టలేదని, 5 సంవత్సరాలలో 10 లక్షలు కట్టాలి. ఎలా కట్టాలని అడిగారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకూ కంప్లీట్ అయినది ఎంత అని మదన్ మోహన్ గారు అడిగారు. ఒక రిపోర్టు ఇవ్వమని, ఈ హౌసులో పెట్టమనికూడా అడిగిగారు.ఇప్పటికి దగ్గర దగ్గర చాలా ఇళ్ళు కంప్లీట్ అయినాయి. ఒక లక్ష నలభై వేలు కన్స్ట్రక్షన్‌లో ఉన్నాయి, కొంతపూర్తిఅనాయి. కొన్ని రెంటల్ లెవల్‌లో వున్నాయి. కొంత

రూఫ్ వేసే ప్రాంతానికి వచ్చాయి. ఇప్పటికి పూర్తిలయినవి 91, 122 ఇళ్ళు ఈ 91, 122 ఇళ్ళలో 40, 252 క్రీ వటి సంబ్సిడీ ఎంప్లీట్ కాకుండా ఉంది పునాదులు వేసి పూర్తిచేసిన ఇళ్ళు,కొత్తగా ఎంకొక 50,000 ఇళ్ళు తీసుకొని మొత్తం 91,122 ఇళ్ళు పూర్తిఅయినవి. పూర్తికాబోతున్నవి. ఈ రు. 40 కోట్ల రూపాయలలో రు.80 కోట్లు లోను తీసుకుని హడ్కో ద్వారా కాసి ఇంతా ఎదన్నా మొత్తం రు. 120 కోట్లు వేసుకొన్న పథకం, అని నేను మనవిచేస్తున్నాను. ఈ విధంగా టీనిని ఇంకా ప్రతి సంవత్సరం చరుకుగా మొత్తం కార్యక్రమాలను ఏర్పాటు చేసినాము. ఈ ఏర్పాటు చేసిన కార్యక్రమాలను అందరూ ఎంతో హర్షించారు. కేంద్రంలో కూడా దీనిని హర్షించారు. పక్కా ఇళ్ళ పథకం ఎక్కడా ఏ ప్రాంతంలోనూ లేదు. చక్కగా రెండు గదులు, స్నానానికి, వంటకి, అన్నిటికీ అవకాశం కల్పించడం జరిగింది. ఆ విధంగా ఏర్పాటు చేసినందున అందరూ దీనిని హర్షించారు. కంప్లైటు చేస్తున్నామనికాదు. మంచిని మంచి అన్నాము. చెడును చెడు అన్నాము. కొన్ని పొరపాటు జరిగాయి. ఒప్పుకుంటున్నాను. వేరెత్తి చూపారు. 2,80,000 ఇళ్ళు కడతాము అన్నారు. ఒక లక్ష కూడా కట్టలేదని అడగవచ్చు, కానీ దీనికి కారణం 2 సైక్లోన్లు వచ్చాయి. ఇందులో ఎన్నో అవస్థలు పడ్డాము. మిషనరీ అంతా అటు మలచవలసి వచ్చింది. ప్రభుత్వ యంత్రాంగం అంతా అటు ఉపయోగించుకోవలసి వచ్చింది. పూర్తిగా దీనికి లగ్నం చేయలేకపోయాము. కార్యక్రమం మాత్రం కుంటుపడలేదనీ, వెనుక పడలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ వుమెన్ వెల్ఫేర్ : ఈ ఉపన్యాసం మొదలుపెట్టడానికి ముందు చెప్పడం జరిగింది. సంఘంలో, సమాజంలో పోరదీమణులకు ఇవ్వవలసిన ప్రాధాన్యం ఇప్పటికీ ఇవ్వలేదు. ఇవ్వలేదని చెప్పి నమ్మే వారితో నేను ఒకడను. గౌరవ స్థానాన్ని, సముచిత స్థానాన్ని కల్పించని రోజుని సమాజం ముందుకుపోదని, లేనిరోజున వెనుకబడిపోతుందని, చచ్చిపోతుందని మనవి చేస్తున్నాను. అందుచేత వారికి అనేకమైన కేటాయింపులు ఇవ్వడం జరిగింది. 1984-85 సంవత్సరంలో 2 ½ కోట్ల రూపాయలను వారికి కేటాయించడం జరిగింది. అంతేకాదు 30 శాతం రిజర్వేషన్ను కూడా పెట్టాము ఇది లీగల్గా స్టాండ్ అవుతుందో లేదోనని అపోజిషను లీడర్సు అడిగారు. లాడిపార్టు మెంటుకు రిఫర్ చేస్తే తప్పకుండా విలుస్తుందని చెప్పారు. 30 శాతం రిజర్వేషను మీద కోర్టులకు కూడా పెళ్ళే అవకాశంలేదని చెప్పారు. ఒకవేళ కోర్టువారు కాదంటే అప్పుడు చూసుకోవచ్చు. ఆడవారికి ఈ విధంగా సముచిత స్థానం కల్పించడానికి బాధ్యతో చేసిన కార్యక్రమం ఇది. అదే విధంగా కొత్త యూనివర్శిటీ తీసుకురావడం జరిగింది.

హోమ్ డిపార్ట్‌మెంటుకు వస్తే అధ్యక్షా, 33 ఫైర్ స్టేషన్లు, ఇంతకుముందు చేయలేని విషయాలు శ 1984–85 లో గ్రామాల్లో తీసుకున్నాము. ఇంతకుముందు రు. 2 లక్షలు కంట్రిబ్యూషను ఇస్తేగానీ గ్రామాల్లో శాంక్షన్ అయ్యేదికాదు. దానిని రు. 50 వేలకు రెడ్యూస్ చేసాము మిగిలిన రు. 1,50,000 లు ప్రభుత్వం పెట్టుకుందని చెప్పి చెప్పడం జరిగింది. అందు కారణంగానే 33 ఫైర్ స్టేషన్లు పెట్టుకోవడానికి ఆస్కారం కలిగింది. రు. 8 కోట్లు ఎలొకేట్ చేసి ఈ ప్రణాళికలో పోలీసు స్టేషన్లకు, వారి బిల్డింగ్సుకు, ఆఫీసులకు, చేయాలని నిర్ణయం తీసుకుంది, ఈ ప్రభుత్వం. అందులోనూ 1984–85 శ సంవత్సరం కాకుండా 50 లక్షల రూపాయలను అడ్వాన్స్‌గా ఇవ్వడం జరిగింది. శ కార్యక్రమాలు 1983–84 లో చేసుకోమని బొటనైడ్ ది స్లాన్ 1983–84 లో పోలీసులకు ఇచ్చి రీ వ్యాప్ చేయడం జరిగింది. అందులో ముఖ్యంగా శ డెరాయిట్స్ మీద ఒకటి, అదే విధంగా ఎక్స్‌ట్రిమిటీ యాక్టివిటిస్ గురించి, కమ్యూనల్ పయొలెన్స్ తట్టుకోవడం కోసం హోమ్‌గార్డ్సును చేర్చుకోమని అధికారాలు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా కార్యక్రమాలు పెంపొందించడం జరిగిందని చెప్పి మీకు నేను మనవి చేస్తున్నాను.

సివిల్ సప్లయిస్ కిలో రు. 2 ల చొప్పున 1 1/2 లక్షల టన్నుల బియ్యం ముసం పంచిపెట్టే కార్యక్రమం. ఆ విధంగా 18 లక్షల టన్నులు కావాలి. కేంద్రం నుంచి 10 లక్షల టన్నులు మాత్రం వచ్చాయి. ఇంకోక రు 5 లక్షల రూపాయలు అయినప్పటికీ ఓపర్ అండ్ అబావ లెవీ పైసిస్ ఇచ్చి ఓపెన్ మార్కెట్లోకొన్నాము సైస్‌ముల్లర్సు దగ్గర శ మిగరా 8 టన్నుల బియ్యం. ఈ మధ్యన లెవీ పైసిస్ 20 పైసలు పెంచారు. ఇంకా 20 కోట్లు ఎక్కువ అయినాసరే కార్యక్రమాలను సక్రమమైన, సరైన పంధాలో నడపాలని అనుకున్నాము. గ్రౌండు నట్ కొనడానికి మూడు కార్పొరేషన్సు ఇవ్వడం జరిగింది. హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం, అయితే అధ్యక్షా, ఇంతచేసినా కూడా పైసిసెస్ చూస్తే రైతాంగానికి దగ్గర దగ్గరగా 75 కిలోల బస్తాకు రు 120, లేక 130 రూపాయలే, ధర ఉంది మార్కెట్లో. రైతాంగానికి గిట్టుబాటు ధర చక్కగా అందితేనే శ కిలో బియ్యాన్ని పంచిపెట్టారు. శ కిలో బియ్యం రెండు రూపాయల చొప్పున అందరికీ అన్ని వర్ణాల వారికి, అన్ని వర్గాల వారికి ప్రతి మానవుడికి అందించాలని చెప్పి కోరినారు. అది సాధ్యం అవుతుందా లేదా అని ఒకసారి చూసుకోవాలి. ప్రభుత్వ యంత్రాంగం అంతమాత్రానికి సమాయత్తం అవుతుందో లేదోవని చూసుకోవాలి.

టుబాకో పైసిస్ చాలడంలేదని, పెంచమని చెప్పారు. రేట్సు ఫిక్సుచేస్తూ, రిక మెండుచేస్తూ రేట్సు పెంచమని గవర్నమెంటు కేంద్రానికి పంపింది. రైతులుదెబ్బతింటే

రెండుకోట్ల రూపాయలు లోను ఇచ్చింది. వెంకయ్య నాయుడుగారికి చెలుసు అందరికీ తెలుసు, టుబాకోకు సంబంధించిన శాసన సభ్యులకు చెలుసు ఆ విధంగా రెండుకోట్ల రూపాయలు లోనుగా ఇప్పించి వారిని ఆదుకోవడం జరిగిందని. కాటన్ పబ్లిక్ మార్కెట్‌లో కొనవలసిందిగా రెండుకోట్ల రూపాయలు గ్యారంటీ ఉంటుందని చెప్పి ఈ ప్రభుత్వం నిన్నగాక మొన్న ముఖ్యమంత్రిగారి వద్దకు ఫైల్ వస్తే వెంటనే ఆర్డర్స్ పాసుచేసారు. వెంటనే మీరుమార్కెట్‌లో కాటన్ కొనండి అని చెప్పడం జరిగింది. ఓపెన్ మార్కెట్ ప్రైస్ పదహారడదని ప్రభుత్వం గ్యారంటీ వుంటుందని చెప్పడం జరిగింది. రైతాంగాన్ని ఆదుకోవాలని మార్కెఫెడ్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఈ గ్రౌండ్‌నట్‌ను కూడా రెండు కోట్ల రూపాయలు గ్యారంటీ వుండి ఓరు కొనండని చెప్పి మార్కెఫెడ్‌కు దించడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. సుగర్‌కేన్ రు. 23 కోట్ల భర్చు అయినా సరే సబ్సిడీ ఇచ్చి ఆ విధంగా ప్రభుత్వం ఆదుకొంది. రైతాంగాన్ని ఆదుగదుగునా ఇంత చక్కగా ఆదుకున్న ప్రభుత్వం, ఈప్రభుత్వమేనని వేను మనవిచేస్తున్నాను. స్పోర్ట్స్ గురించి 150 లక్షల రూపాయలు పెట్టుకున్నాము.

అదే విదంగా ఎక్విస్టింగు డెల్టాలో టర్మ్ సిస్టం వుంటుంది. కొత్త భూమిని సాగులోనికి తీసుకువస్తే వాటర్ రేటు కలేక్టు చేసుకునే వ్యవహారం వుంటుంది. అంతే కాకుండా డ్రైన్ కాంపొనెంటు. డ్రైన్ ల్యాండుకున్న ఎసెసిమెంటు పెట్ లాండులో ఉన్న డ్రైన్ కాంపొనెంటు ఈ రెండిటినీ తీసివేసినాము. ఈ విధమైన కార్యక్రమాలు ఏ ప్రభుత్వం చేయలేని సహాయం చేసి రు. 9 వేల కోట్ల రూపాయలు ఈప్రభుత్వం పోగొట్టుకున్నది. ఏవిధంగానైనా పరే రైతాంగాన్ని ఆదుకోవాలని. అయితే ఒక్క ఖాష్యం ఏమంటే ఇది పెద్దవాళ్ళకే ఉపయోగపడుతుంది, చిన్నవాళ్ళకు దక్కడు అని. లాండ్ రీఫారమ్స్ వచ్చాక పెద్దవాళ్ళు ఎటో నాకు అర్థం కాపడంలేదు. లాండ్ రీ ఫారమ్స్ వచ్చాక, 18 ఎకరాలుగానీ, 12 ఎకరాలుగానీ టర్మ్ సిస్టం వచ్చాక, పెద్ద వారని చిన్నవారని లేక అందరినీ సమానంగా చూడవలసిన బాధ్యత వుంది.

పెద్దవాళ్ళను, చిన్న వాళ్ళను అందరినీ సమానంగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుండడం ఎలను, డైకాంపనెంట్ తీసివేస్తే డ్రైలాండ్ వాళ్ళకుఇబ్బంది వుండదని తీసివేయడం జరిగింది. దీని కారణంగా డ్రైన్ అసెస్‌మెంట్ రూ. 6 కోట్లు పెట్ అసెసిమెంట్ రూ. 11 కోట్లు, వాటర్ రేటు రూ. 8 కోట్లు అయితే మనకు అదే విధంగా పెనాల్టీస్ రూ. 8 కోట్లు అయితే, పెన్సులు రూ. 4 కోట్లు వేస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం అంతా కూడా రూ. 35 కోట్లు మాత్రం మనకు లాండ్ రెవిన్యూ వస్తుంది. రూ. 9 కోట్లు డ్రౌట్ మనం పోగొట్టుకున్నప్పుడు ఈ విధంగా మనం ఆలక్ష్యం చేయవద్దు. పెన్సులు ఎత్తివేయమని కొందరు చెబుతున్నారు. ఈ లాండ్,

వెట్ అసెస్‌మెంట్ ఎత్తివేయమన్నారు. ఏదయినా ఒక సర్వీసు చేస్తే సర్వీసుకు చార్జెస్ తీసుకోవాలి. 30 శాతం భూమికే సాగు అవుతావుంది. 30 శాతం భూమి వారి గగ్గర నెస్స్ పనూలు చేయకపోతే ఏ సర్వీస్ చేసామో, ఆ సర్వీస్ చార్జి వసూలు చేయలేకపోతే పొరపాటు అవుతుంది. సర్వీస్ లేనివాడు, వారి దగ్గర చార్జి తీసుకోవడం లేదు అని డిస్క్రిమినేషన్ వస్తుంది. కనుక ఈ విధంగా లాండ్ రెవిన్యూ ఎత్తివేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది.

ఇంకా మునిసిపాలిటీస్‌కు డబ్బు బాకీ వున్నామన్నారు, మునిసిపాలిటీస్‌కు ఫ్రీజ్ చేసిన డబ్బు రూ. 6 కోట్లు కూడా క్రిందటి సంవత్సరం 1983-84లో రిలీజ్ చేయడం జరిగింది. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఎలాంటి బాకీలులేవు. ఏవన్నా ఫైల్సు వుంటే ఫ్రాసెస్‌లో వుండవచ్చు, అదే విధంగా హ్యాండ్‌లూమ్స్ ప్రస్తావన ఈ సంవత్సరం లేదు. డబ్బు ఇవ్వలేదన్నారు. హ్యాండ్‌లూమ్స్‌కు 1982-83 లో 4 కోట్ల రూపాయలు ఇస్తే ఈ సంవత్సరం 7 కోట్ల రూపాయలు పెట్టడం జరిగింది. దీనిని తగ్గించామా, ఇది పురోగమనమా, తిరోగమనమా, 1984 వ సంవత్సరంలో 8 కోట్ల రూపాయలు వుంటే, ఈ సంవత్సరం 7 కోట్ల రూపాయలు చేస్తే, 1982-83 లో 4 కోట్ల రూపాయలు మాత్రమే వుందని చెప్పి గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. 8 వర్కింగ్ వుమెన్స్ హాస్టల్స్ పెట్టిన ఘనత 1983-84 వ సంవత్సరంలో ఈ ప్రభుత్వానికి దక్కింది. చిల్డ్రన్స్ హోమ్స్ పెట్టడం జరిగింది. 60 కెపాసిటీ పెట్టడం జరిగింది. స్పెషల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజి ఫార్ ఫిజికల్లీ హాండీక్యాప్డ్ ఒకటి వైజాగ్‌లో పెట్టాము. ఇది ఏ రాష్ట్రంలోను ఇంతవరకు పెట్టలేదు. పాడేరులో ట్రైబర్ ఏరియాలో వున్న ట్రైబల్ వారికి సబ్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజి పెట్టాము. సంఘములో చితికి పోయిన సామాన్య మానవునికి చేయూతనివ్వాలని తెలుసు. డిప్యూటీ స్పీకర్‌గారి ప్రాంతంలో ఐ. టి. ఐ., ఒకటి వుట్నూర్‌లో ఎస్. సి. లకు ఎస్. టి. లకు ఒక ఐ. టి. ఐ., స్థాపించడం జరిగింది. తెలుగు అఫిషియల్ లాంగ్వేజ్ తీసుకుంటే 3 వేల పైపులెటర్స్ ఒకసారి, 2 వేల పైపులెటర్స్ ఒకసారి, మొత్తం 5 వేల కొత్త పైపు లెటర్స్ తీసుకోవడానికి డబ్బు రిలీజ్ చేయించింది. మన రాష్ట్రంలో 8 శాతం ధరలు పెరుగుతువుంటే. కేంద్ర ప్రభుత్వం వారి ఆవరేజ్ 12 శాతం అని మనవి చేస్తున్నాను. ఎక్కడా లేనిది మన రాష్ట్రంలో కంపెయిన్ చేస్తున్నాము. 85 లక్షల టన్నుల పంట మన రాష్ట్రంలో రైతులు పండించినారు. అదే విధంగా 50 శాతం ఆయిల్ సీడ్స్ పెంపొందించాము. రక, రకాలైన వుత్పత్తులు పెరిగాయి. ధరల పెరుగుదల 8 శాతం మన రాష్ట్రంలో వుంటే భారతదేశంలో 12 శాతం వుంది కనుక రాష్ట్ర ప్రజానీకానికి ఉత్పత్తిని సాధించడంలో ఎలాంటి అవకాశం చిక్కిందో, వారు

ఎలాంటి అవకాశం చిక్కించుకొని పుల్పర్తి సాధించారో చెబుతురోవారి. కొన్ని ఐటమ్స్‌లో టాక్సెస్ కొంత కన్‌షెసల్ ఇవ్వదలచుకున్నాను. అయితే వాటిని అనౌన్స్ చేయదలచుకోలేదు. కాబినెట్‌లో అప్రూవల్ కాలేదు. నేనేచేస్తే పంపించడం ఎందుకు ఆపాను. మీరు పర్మిషన్ ఇస్తే 4 వ తేదీసనో, 5 వ తేదీసనో మళ్ళీ కాబినెట్ అయిన తరువాత అనౌన్స్ చేస్తాను.

అపోజిషన్ లీడర్‌గారు కిరోలర్స్ గురించి అడిగారు. 17 కిరోలర్స్ ఎంప్లాయిమెంట్‌లో ఆగిపోయినది. మరి వీటిని ఏమి చేస్తారని కర్నాటక, మహారాష్ట్ర పాట్రిన్ అడిగితే సైనల్ ఫినిష్ ప్రోడెక్ట్ మీద సింగల్ టాక్స్ వేస్తే బాగుంటుందని ఆఫీసర్స్ మాకు చెప్పారు. ముఖ్యమంత్రిగారు, నేను ఒప్పుకున్నాము. కాబినెట్ అప్రూవల్ అయిన తరువాత అని వీసుకువచ్చి మీ ముందు పుంచుతాను. ఇప్పుడు పాయింట్స్ దీర్ చేయమంటా, నాయకులు చెప్పిన ముఖ్యమైనవి మాత్రం దీర్ చేస్తాను నాకు ఎలాంటి అభ్యంతరంలేదు. వాళ్ళు చెప్పమంటే చెబుతాను. మరిల కౌన్సిల్‌లో మొదలు పెట్టాలి. సాధ్యమయినంత పరకు చాలాచపర్ అవటానికి ప్రయత్నించేస్తాను. గౌరవ అపోజిషన్ లీడర్‌గారు హోదాకు తగ్గినట్లు చాలా చక్కగా, హుందాగా ఎన్నో విషయాలలో పార్టి పిపేడ్ కాకుండా కాకుండా సలహాలు ఇచ్చారు. కొన్ని సలహాలు నిజంగా ప్రశంసనీయం పాటించదగినవి వున్నాయి. కాని వ్యక్తి దూషణకు పోకుండా ఎన్నో విషయాలు చెప్పారు. వారు చెప్పినవి నోట్ చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా మండల్ కమీషన్‌ను గురించే ఇంకా చెప్పదలచిన అవసరం లేదు. మురళీధర్ కమీషన్ గురించి కాని, బాధ కలిగించే విషయం ఏమిటంటే వాస్తవాన్ని, వాస్తవంగా మాట్లాడడం మంచిది. 10 సంవత్సరాల తిరోగమనం ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. వాస్తవం కాదని సవివరంగా మనవి చేస్తున్నాను. ఈరోజు అగ్రికల్చర్ ప్రొడక్షన్ తీసుకున్నా మ్యాన్‌లేబర్, మ్యాన్‌డేస్ తగ్గిపోయింది. ప్రతిపక్ష నాయకులు చెప్పింది నేను ఒప్పుకుంటున్నాను. కారణం మ్యాన్‌డేస్ క్రిందటి సంవత్సరం కంటే ఈ సంవత్సరం తగ్గినవి. లాకౌట్ వలనో, స్ట్రయిక్ వలనో, మరో కారణం వలనో మ్యాన్‌డేస్ తగ్గినవి. మరి ఈ విధంగా జనరలైజ్ చేస్తే మంచిది కాదు ప్రొడక్షన్ అభివృద్ధి చెందింది. మనం తీసుక వచ్చిన 115 లక్షల టన్నుల ఆహార ధాన్యం పండించిన ఘనత ఈ ప్రభుత్వానికి, ఈ సంవత్సరం దక్కింది. రిటార్డ్ స్థాయిలో వెళ్ళిపోయినారు మన రైతాంగం. వారికి నమస్కారం పెట్టవలసిన అవసరం వుంది.

మోటార్ వెహికల్స్ టాక్స్, ఎక్సైజ్ టాక్స్ వుంది. మోటార్ వెహికల్స్ టాక్స్‌లో, గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ టాక్స్ వేసుకోవచ్చని రెవిన్యూ రిసిప్ట్స్‌లో 40 కోట్లో 80 కోట్లో రూపాయలు చూపించినారు. రెవిన్యూ రిసిప్ట్స్ రాలేదు. ఎక్సైజులో

మేము అనుకున్న మేరకురారేదు కాని, ఎక్సైజుఆదాయంపెరిగింది. రెవిన్యూరిసిప్ట్స్‌లో ఏలాంటి లోపము జరుగలేదు. 1983 వ సంవత్సరం నాటికి సేల్స్‌టాక్స్ 800 కోట్ల రూపాయలు ఉన్నే, ఈ సంవత్సరం జనవరి నాటికి 870 కోట్ల రూపాయలు వచ్చింది. మేము అనుకున్న 515 కోట్ల రూపాయలు వస్తుందనే విశ్వాసంతో వున్నాము. సేల్స్ టాక్స్ హైఎస్ట్ యిన్ ఆంధ్ర స్టేట్ అన్నారు. సేల్‌టాక్స్ చూస్తే ఈరాష్ట్రంలో అన్నిటికంటే సదరన్ స్టేట్స్‌లో రక్కువ అని మనవి చేస్తున్నాను. క్రిందటి బడ్జెట్‌లో 4 శాతం, 5 శాతం రేసుపోవాలని ప్రయత్నం చేసారే కాని హైఎస్ట్ సేల్స్‌టాక్స్ చేయాలనుకోలేదు. అందువలనే కొన్ని ఐటమ్స్ పొరపాటుగా వున్నాయి. ఇప్పుడు లారీ వాగైనే వున్నాయి. వాటిని ఎక్కడికిపోయి కొంటున్నారు. అంచువలన వాటినన్నిటిని లగ్గించి చేయాలనే విషయంలోనే, సేల్స్‌టాక్స్ కొన్నిటిలో కొంత కన్సెషన్ యివ్వాలని కాబినేట్‌లో పెట్టడం జరిగింది. టాక్స్ వేసినప్పుడల్లా ఎక్స్‌పర్ట్ కమిటీని ఏస్సాస్ట్ చేయడం లేదని ప్రతిపక్ష నాయకులు అన్నారు. టాక్స్‌పార్టన్ మార్చేటప్పుడు కన్సల్ట్ చేస్తారు ఒప్ప, మామూలుగా టాక్స్ ఎక్కువ వేసినప్పుడంత కన్సల్ట్ చేయవలసిన అవసరం వుండదు. ఎద్వారా కొన్ని టాక్స్‌లు నైటికి పోతూ వుంటాయి. ఇన్‌ఫర్మేషన్ బైటికి పోయింది. ఏ ప్రభుత్వం ఏ ఫైనాన్స్ మినిష్టరు చేయరాని పని ఆని మనవిచేస్తున్నాను.

గోపట్టన రెడ్డిగారు చాలా ముఖ్యమైన విషయం చెప్పారు. మా గవర్నమెంటులో 37 కోట్ల రూపాయలరో సర్‌ప్లస్ ఉప్పచెప్పామని 1982–83 వ సంవత్సరంలో 73 కోట్ల రూపాయల డెఫిషిట్స్ చూపించుకుంటున్నారని, మరల 40 కోట్ల రూపాయల డెఫిషిట్స్ చూపించారని, ఇది 113 కోట్ల ప్రజానీకం తలమీద రుద్దారని ఆపోజిషన్ లీడరుగారు మరి ప్రతిపక్ష నాయకులు అన్నారు. ఈ 37 కోట్ల రూపాయలలో 26 కోట్ల రూపాయలు వేస్ అండ్ మీన్స్ గురించి రిజర్వు బ్యాంకు ఇచ్చిన డబ్బు. మన డబ్బుకాదు. ఇక 10 కోట్ల రూపాయలు ఎందుకు మిగలాయి అంటే 82-83 వ సంవత్సరంలో మాకు కేవలం ఫ్రీజ్‌వల్ల 120, 130 కోట్ల రూపాయలు వుంటే అందులో మిగిలింది తప్ప 100, 110 కోట్ల రూపాయలు డెఫిషిట్ మానెత్తిన వేస్తే మేము దానిని ఆ విధంగా మోసుకుంటున్నామని మనవి చేస్తున్నాను. ఆరోజున ఫ్రీజ్ పెట్టక పోతే 10 కోట్ల రూపాయలతో ముగిసేది కాదు. 130, 140, 170 కోట్ల రూపాయల వరకుపోతూ వుండేదని ఆఫీసర్లు లెక్కలు కట్టి చూపుతున్నారు. కానీ వారు సర్‌ప్లస్ కాదు. 26 కోట్ల రూపాయలు కేవలం వేస్ అండ్ మీన్స్‌కు రిజర్వుబ్యాంక్ అప్పు ఇచ్చింది. తప్ప వేరు కాదని మనవి చేస్తున్నాను.

రూరల్ వాటర్ సప్లయికి 80 కోట్ల రూపాయలు 19 కోట్లకు తగ్గించారని కేం

ద్రం వారు రు. 25 కోట్లు పెట్టమని కోరారు. 25 కోట్ల రూపాయలు పెట్టకుండా 19 కోట్ల రూపాయిలు పెట్టాము. జిల్లా డెవలప్‌మెంట్ బోర్డుకు ఒక కోటి పెట్టాము. కనుక ఆ స్కీమ్స్ వస్తే సరిపోతుందని, బాధ్యతలతో చేసిన పని అని చెప్పుచున్నాను.

ఎడ్యుకేషన్‌కి తగ్గిందన్నారు. తగ్గలేదు. సోషల్ వెల్‌ఫేర్‌కి తగ్గలేదు. రిజర్వేషన్స్ అన్‌కాన్‌స్టిట్యూషనల్ అన్నారు. కాదు. గవర్నమెంటు ఎంప్లాయీస్‌కి ఇళ్ళు అన్నారు. ఇంతకుముందు ఏ ప్రభుత్వ కాలములోను చేయని పని దానికి ఇళ్ళు రిట్టు కొనడానికి ఒకసారి కోటి రూపాయలు, ఇంకొకసారి 50 లక్షలు అప్పుగా యిచ్చడం జరిగింది. ఇళ్ళు కట్టించి ఇ్వడం సాధ్యమయ్యే పనికాదు. మైనర్ యిరిగేషన్‌కు తగ్గించామన్నారు. లగ్గించలేదు. పవర్‌కి కమిటీ వేయాలన్నారు. పి. టి. ఎస్. కి డబ్బు పెంచాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సిస్టం బాగాలేదు. దీనిని రివాంప్ చేయాలనే ఉద్దేశ్యం వుంది. కమిటీ వేయాలని గౌరవ ప్రతిపక్ష నాయకులు చేసిన సూచన బాగానే వుంది. దానిని తప్పక స్వీకరిస్తున్నాను. పి టి ఎస్ కి 30 కోట్లు పెట్టాం. కార్యక్రమం చేస్తూంటే అప్పుడు ఆలోచించవచ్చునని 30 కోట్లు పెట్టడం జరిగింది. రైతులకు కన్సెషన్ యివ్వలేదనిఅన్నారు. ఇంతకంటే ఏ ప్రభుత్వముకూడా చేయలేదు. దీనినిదేనితోను పోల్చదలచుకోలేదు. గ్రామాధికారుల వ్యవస్థను తీసివేయడం జరిగింది. ఆ పుస్తకము అని, ఈ పుస్తకము అని కాగితాలు మీర్చి బీదల రక్తాన్ని త్రాగారు. ఇది కన్సెషన్ కాదా? ఇంత చక్కటి కన్సెషన్ యిస్తే ఏమీ యివ్వలేదు అంటే ఎట్లా? ధాన్యానికి 120 నుంచి 130 రూపాయల వరకు దొరుకుతున్నది. లాండ్ రెవెన్యూని ఎత్తివేసిన ప్రభుత్వం ఏదైనా వుందా? ఇది సాహసోపేతమైన పని కాదా? దీనిని ఎవరైనచేశారా? ఇంతకంటే కన్సెషన్ ఏమి కావాలి ? నా చిన్నతనంనుంచి యిప్పటివరకు చూస్తున్నాను. పెస్ట్స్ లేకుండా రైతులు హాయిగా, ఆనందముగా వున్న సంవత్సరం ఇదే అని మనవి చేస్తున్నాను. ఎప్పటికప్పుడు మిడతల దండు అని, దయ్యాలదండు అంటూ వచ్చేది. కాని ఈసంవత్సరం ఎంతో చక్కగా పంటలు పండేయి. ఇంతకంటే కన్సెషన్ ఏమి కావాలి ? పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ చెక్ ఓవర్ చేయాలన్నారు. పూర్తిగా చెక్ ఓవర్ చేయడానికి కొంత సైము పడుతుంది. ఏ రాష్ట్రములోనూ లేనన్ని ఫెయిర్ ప్రైస్ షాప్స్ మన రాష్ట్రములో వున్నాయి. అన్ని జిల్లాలున్న ఉత్తరప్రదేశ్‌లో కూడ ఇన్ని లేవు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ని పూర్తిగా చెక్ ఓవర్ చేయాలనేది ఆలోచించవలసిన విషయం. దీనిలో వున్న సాధకబాధకాలు చూసుకోవాలి. పన్నులు లేకుండా లూప్‌హోల్సుని తగ్గించాలన్నారు. మంచి పలహా. అన్ వేలబుల్, అన్‌ఛారిటబుల్‌గా ఇది పెడెక్ట్రియిన్ బడ్జెటు అన్నారు. దీనిని దారిన పోయేవారు వ్రాసిన బడ్జెటు అంటే ఇది దారినపోయేవారు వ్రాసిన బడ్జెటా అని అడు

గుచున్నాను. ఇంతటి చక్కటి బడ్జెటును రూపొందించి అందరూ సంతోషపడే విధంగా చేస్తే ఇంతకంటే బడ్జెటులో చేయగలిగినది ఏమి వుంది ? అని అడుగుతున్నాను. ఇన్ని పందల వేల కోట్లు చూపించినా పైనపటారం, లోనలొటారంఅన్నారు వెంకయ్య నాయుడుగారు మాట్లాడుతూ. లోన లొటారం అంటే ఎట్లా ? ఎలక్షన్ మానిఫెస్టో లో చెప్పినది. బడ్జెటులో పెట్టలేదు అన్నారు. వాస్తవమే. ఒప్పుకుంటాను. దానిలో ఉన్నవి ఆన్ని ఒక్క బడ్జెటులోనే పెట్టుకొనడం సాధ్యము కాదని వారికి తెలుసు. ప్రయారిటీస్ ప్రకారం తీసుకొని చేస్తున్నాం. కరప్షన్ తక్కువకాలేదన్నారు. పై లెవెల్‌లో కరప్షన్ తగ్గినదని జనరల్‌గా మాట్లాడు కొంటున్నారు. క్రింది లెవెల్‌లో అక్కడక్కడ వుంది. ఎన్నో రెయిడ్స్‌చేసి కంట్రోలు చేస్తున్న విషయం తెలుసు. కరప్షన్‌ని కంట్రోలు చేయాలని ఈ ప్రభుత్వం కంకణం కట్టుకొన్నది. అల్లాటప్పాగా వదిలివే సేది కాదు. ముఖ్యమైన విషయాలలో ప్రతిపక్ష నాయకులతో కన్సల్ట్ చేయడం లేద న్నారు. ముఖ్యమంత్రిగారితో సంప్రతిస్తాను. ప్రతి చిన్న విషయానికి కాకుండా ముఖ్య విషయాలు వాటర్ డిస్‌ప్యూటు వంటి ముఖ్య విషయాలు వచ్చినపుడు ప్రజాస్వామ్య ములో ప్రతిపక్షనాయకులతో కన్సల్ట్ చేయవలసిన అవసరం ఉంది. కేంద్రములో కూడ చేస్తున్నారు. ఇక్కడ కూడ చేయవలసిన అవసరం వుంది. అనేది ఆలోనలో పెట్టుకొంటాము. పత్రికా స్వాతంత్ర్యము గురించి మాట్లాడారు. మన రాష్ట్రములో చక్కటి పత్రికా స్వాతంత్ర్యము వుంది. విశాలాంధ్రను, ఉర్దూ పత్రికను ఎటాక్ చేశారన్నారు. ఎక్కడైనా స్టేరి ఇన్సిడెంటు అయివుంటుంది కాని జనరల్‌గా ఎటాక్ చేయడంగాని, వారికి అడ్డురావడంగాని జరగలేదు. చింతామణిగారు మనవారు. చాలా మందికి తెలియకపోవచ్చు. మన జర్నలిస్ట్. ఉత్తరప్రదేశ్‌లో మంత్రి అయినారు. సుబ్బారావుగారు, చలపతిరావుగారు జర్నలిస్ట్‌గా మంచి పేరు సంపాదించారు. పత్రికా స్వేచ్ఛను కాపాడవలసిన అవసరం వుంది. ఈ ప్రభుత్వం దానికి యివ్వవలసిన ఇరిడి పెండెన్స్‌లో ఏవిధంగాను ఇంటర్‌ఫీయర్ కాదని మనవిచేస్తున్నాను. ఎం. ఎల్. ఏ లు ప్రాసిన లెటర్స్‌కి టక్‌నాలెడ్జిమెంట్స్ వస్తున్నాయి కాని అమలు లేదు అన్నారు. కొన్ని కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. కొన్నింటిలో టెక్నికల్ లోపాలు వుంటే సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తాం. ప్లడ్ కమిటీలు తరచుగా కలవాలి అన్నారు. కలిస్తే మంచిదీని భావించేవారిలో నేను ఒకణ్ణి. పంప్‌సెట్స్ ఎనర్జయిజేషన్ ఎక్కువ చేయా లన్నారు. తప్పకుండా చేయాలి. ఈ సంవత్సరం 60 వేలు చేశాము. దానిని డెవలప్ చేసుకొనడానికి ముందుకు వెళ్ళాలి. అనేదానిలో తప్పులేదు. ప్రతిగ్రామానికి వైద్య సౌకర్యము అన్నారు. ఇవ్వలేదు అన్నారు. 320 ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కి లేడీ డాక్టర్స్‌ని వేయడం జరిగింది. మండల్స్ విషయం వచ్చినపుడు కనీసం 4,5 గ్రామాలు

తిరిగితే ఎంతఆనందము గావుంటుందో ఆలోచిస్తున్నాం. దీనినిపర్చాటుచేసుకొనిముందుకు పోలాము. ఎంప్లాయిమెంట్ ఆపర్చ్యూనిటీస్ పెరగ్గాయన్నారు. ఎన్ని చేంజ్ లు తీసుకున్నాయి నా బడ్జెటు ఉపన్యాసములో చూపించవలసిందిగా కోరింది. ప్యూన్ దేస్ పెరిగినమాట వాస్తవం. ఒప్పుకుంటున్నాను. విద్యుత్ అందరికి యివ్వాలన్నారు. సాధ్యమయ్యే ఎస్టిమేట్ లు వేయాలి. ఆలోచన చేద్దాం. హైదరాబాదు మునిసిపల్ ఎన్నికలగురించి చెప్పారు. క్రిందటిసారి ముఖ్యమంత్రిగారు సంబంధిత మంత్రిగారు సహకారమిస్తూ జూన్, జూలైలో పెడతామని చెప్పారు. టెక్నికల్ అడ్వైజర్స్ లేకపోతే ఎన్నికలు పెట్టడానికి వీలు అవ్వదు. అలాఉండదిన్ ఒ సైడ్ గారు మునిసిపల్ ఎన్నికలు, మైనారిటీ కమీషన్ గురించి చెప్పారు. ఓల్డ్ సిటీ డెవలప్ మెంటుకి ఒక కోటి రూపాయలిచ్చినట్లు చెప్పారు కొత్త స్కీములు తీసుకోవాలన్నారు. తీసుకొనవలసిన ఆదేశాలు ఇవ్వమని మనవిచేస్తున్నాను. ఎలక్షన్ మానిఫెస్టోకు, బడ్జెటుకు పొంతన లేదన్నారు కోదేశ్వరరావుగారు. పొంతన కుదిరే విధంగా తీసుకురావడం జరిగింది. మెయింటెనెన్స్ వాచ్ మెన్ క్రింద రు. 20/ లు ఆరోజులలోనే యిచ్చామన్నారు. అది వాస్తవం కాదు. పంచాయతీ ముండలాల విషయం పెట్టలేదు. రెవెన్యూమండల్స్ నే ప్రవేశపెట్టడం జరుగుతున్నది. అది పూర్తిఅయినతరువాత కోఆర్డినేషన్ కమిటీదాన్నిగురించి ఆలోచించాలనే ఉద్దేశ్యములో అట్లాపెట్టడం జరిగింది. సరసింహులునాయుడుగారు ప్రొడక్షన్ రంగాలకు ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలన్నారు. ఆర్థికాభివృద్ధి రంగాన్ని దృష్టిలో పెట్టుకుంటూనే సోషల్ వెల్ ఫేర్ కు ఎక్కువ ప్రాధాన్యతి యివ్వవలసిన అవసరం వుందని చెప్పడం జరిగింది డెఫిసిట్ రు 200 కోట్లకు పోతుంది అని రామకృష్ణరావుగారన్నారు. అది జరగదు. కాంగ్రెస్ వారితో పోల్చవద్దు అన్నారు. సి.పి.యం పార్టీ అధికారములో లేదు. ఇంతకు ముందున్న ప్రభుత్వాలు చేసిన కార్యక్రమాలు, ఈ ప్రభుత్వం చేసే కార్యక్రమాలలో వ్యత్యాసము ఏమిటనేది పోల్చుకొనడం చిన్నతనం కాదని మనవిచేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారికి భూసంస్కరణ గురించి శ్రద్ధలేదని అన్నారు. నేను బడ్జెటు ప్రసంగములో చెప్పాను. భూసంస్కరణలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుంది. చాపం లేకుండా అమలు చేస్తామని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం రిచ్ పీపుల్ ప్రభుత్వం అన్నారు. ఎవరు రిచ్ గా వున్నారో నాకు అర్థం కావడంలేదు. పోలీసు కాల్పులలో చనిపోతే కొన్ని ప్రాంతాలలో 5 వేలు, కొన్ని ప్రాంతాలలో పదివేలు ఇస్తున్నారని చెప్పారు. పీరియస్ నెస్ ఆఫ్ ది సిట్యుయేషన్ చూసి ఇస్తారు తప్ప ప్రాంతానికి ప్రాంతానికి వ్యత్యాసం లేదని మనవి చేస్తున్నాను. కేరళలో ఎడ్యుకేషన్ కు బడ్జెటులో 35 పర్సెంటు పెడితే మన బడ్జెటులో 20 పర్సంటు పెట్టారు, దానిని పెంచాలి అని చెప్పారు. మన రాష్ట్రంలో రు 400 కోట్లు ఇచ్చామని మనవి

చేస్తున్నాము. నల్గొండ, ఖమ్మంలలో రెండుపై వేటు కాలేజీలను తీసుకోవాలనికోరారు ఖమ్మంలో కాలేజిని డీకోపర్ చేయడం జరిగింది. నల్గొండ కాలేజి విషయము ఆలో చిస్తామని మనవిచేస్తున్నాను.

ప్రభాకరరెడ్డిగారు 5 కె. జి. ల బియ్యం చాలటంలేదని చెప్పారు. అయిదు గురు సభ్యులుంటే 5 కిలోల చొప్పున 25 కిలోలు మాగ్జిమం అని పెట్టాము. దానికే లెక్క-చేస్తే 18 లక్షల టన్నుల ధాన్యం కావలసివస్తోంది. ఇంత బరువు ఎలా ఎత్తుకో వాలి. ఎలా మోయాలి అనేది ఆలోచించి చేయ్యా. ఆమె మాట్లాడుతూ రాయలసీమ మీటింగ్ పెట్టినప్పుడు అందరినీ పిలవాలని కోరారు మీటింగ్ పెట్టినప్పుడు రాయల సీమ వాస్తవ్యులను, శాసన సభ్యులందరినీ పిలవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీమతి గ్రాడ్ఫ్రేగారు మాట్లాడుతూ సిటిరోడ్స్ డెవలప్‌చేయాలని అన్నారు. ఇప్పటికే చాలా కార్యక్రమం చేయడం జరిగింది, ఇంకా చేయవలసివుంది, అది చేస్తా మని మనవి చేస్తున్నాను.

ఓంకార్‌గారు ఆర్డినెన్సుల ద్వారా టాక్సులు వేయడాన్ని నిరశించారు. ఆర్డినె న్సుల ద్వారా టాక్సులు వేయడం ఇక్క-డే కాదు, పార్లమెంటులో కూడా వేస్తారు. వారు మాట్లాడుతూ మాకు నాలుగు సమస్యలు ఆర్థిక సమస్య, ఇంటర్నల్ డిస్‌ప్యూట్స్ సమస్య, డిస్ సాటిస్‌ఫాక్షన్ ఇన్ ఎంప్లాయీస్ సమస్య, రాయలసీమ సమస్య వున్నా యని చెప్పారు. రాయలసీమ సమస్య గురించి చెప్పాను. మాకు సమస్య లేదు. ఇంట ర్నల్ డిస్‌ప్యూట్స్ అనలే లేవు. డిస్ సాటిస్‌ఫాక్షన్ ఇన్ ఎంప్లాయీస్ లేదు. ప్రభు త్వ యంత్రాంగం చక్క-గా పని చేస్తున్నది. కనుక ఈ నాలుగు సమస్యలు మాకు లేవని మనవిచేస్తున్నాను.

సమ్మయ్యగారు మాట్లాడుతూ మా ఎన్నిల మానిఫెస్టోలో చెప్పిన వాటిని ఇంప్లిమెంట్ చేయడం లేదని చెప్పారు. అప్పుడు ఏది చెప్పామో ఇప్పుడూ అదే చెబుతున్నాము, వాటినే ఆచరణలో పెట్టడానికి ప్రయత్నిస్తున్నాము. తెలుగుదేశంపార్టీ ఎమ్. ఎల్. ఎ. ల నియోజకవర్గాలలోనే రెసిడెన్షియల్ స్కూల్స్ పెడుతున్నారని చెప్పారు. అది వాస్తవం కాదు. ఆఫీసర్స్ సెలక్ట్‌చేసిన చోట, ఎక్క-డ మంచిగా వుం టుందో అక్క-డ పెట్టడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. హరిజనులపై అత్యా చారాలు పెరిగాయని అన్నారు. హరిజనులపై అత్యాచారాలు తగ్గుతున్నాయని లెక్క-ల బట్టి కనిపిస్తున్నది.

గోపాల్‌గారు మాట్లాడుతూ ఇరెగ్యులారిటీస్ ఇన్ గ్రామోదయ అన్నారు. ఈ స్కీము కేంద్ర ప్రభుత్వం వారిది. మన ప్రభుత్వం రు 50 లక్షలు ఎలొకెట్‌చేసి స్టాఫ్

ఎస్టాబ్లిష్‌మెంట్ వాటికి పెట్టి కార్యక్రమాలు ఇంప్లిమెంట్ చేయటానికి సహాయత్తు అవుతున్నాము టి. డి. పి. సభ్యులను పెట్టుకుంటున్నారని అన్నారు. ఎక్కడైనా లోపాలు వుంటే సరిదిద్దుతామని మనవిచేస్తున్నాను. ఆర్. టి. సి. లో జరుగుతున్న లోపాలు చెప్పారు వాటిని తొలగించటానికి కృషి చేస్తాము.

భూపతిరావుగారు మాట్లాడుతూ అఫిషియల్స్ కోపరేట్ చేయడం లేదని చెప్పారు దానికి సమాధానం చెప్పాను. 16 వేల మంది టీచర్స్‌కు కన్సాలిడేటెడ్ పే చాలటం లేదని చెప్పారు. వారికి ముందుగానే కన్సాలిడేటెడ్ పే ఇస్తాము, తరువాత ఆలోచిస్తాము అని చెప్పడం జరిగింది.

సిమెంటు, క్రోల్‌కు పెంచడం వల్ల కామన్ మ్యాన్ ఎఫెక్ట్ అయ్యాడని రజబలిగారు చెప్పారు. సిమెంటుకు పెంచితే కామన్ మ్యాన్ ఎలా ఎఫెక్ట్ అవుతాడో నాకు అర్థం కావడంలేదు. 70 రూపాయలు కేంద్రం లెవి చేయడం వల్ల అయింది. ఇండ్లు కట్టుకునే వారు 70 రూపాయలైనా కొనుక్కొంటారు. దానివల్ల కామన్ మ్యాన్ ఎఫెక్ట్ కావడానికి వీలులేదు. మనం వేసిం మూడు రూపాయలు మాత్రమే నని మనవిచేస్తున్నాను. కోల్‌పై కూడా కేంద్రం పెంచినదే తప్ప మనం ఏమీ పెంచ లేదని మనవి చేస్తున్నాను. పంచాయతీలకు, మునిసిపాలిటీలకు గ్రాంట్సు ఇవ్వలేదని అన్నారు. మునిసిపాలిటీలకు బకాయిలు లేవు.

జైపాల్ రెడ్డిగారు మాట్లాడుతూ 20 లక్షల ఇండ్లు కడతామన్నారు. ఎన్నికట్టారని అడిగారు. దానికి సమాధానం చెప్పాను. 91 వేల ఇండ్లు పూర్తి ఆయ్యాయి. ఎలక్షన్ మానిఫెస్టోలో ఆన్ని ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పారు. దానికి మూడు వేల కోట్ల రూపాయలు కావాలి, ఎక్కడ్నుంచి తెస్తారు అని అడిగారు, ప్రైయారిటీ పెట్టుకుని ఆప్రకారం నడిపించడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. కాలేజి ఎడ్యుకేషన్‌కు ప్రాముఖ్యత ఇస్తున్నారు కాని ప్రైమరి ఎడ్యుకేషన్‌కు రు 16 కోట్లు ఎలొకేట్ చేయడం జరిగింది. మొత్తం ఎడ్యుకేషన్‌కు రు 88 కోట్లు ఎలకేట్ చేస్తే ప్రైమరి ఎడ్యుకేషన్‌కు 45 పర్సంటు వరకూ ఎలొకేట్ చేసి దానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. మిడ్ డే మీల్స్ స్కీముకు తగ్గించారన్నారు. తగ్గించిన మాట వాస్తవమే. రెవ్యూ చేసుకొనటానికి అట్లా వుంచాము. జైపాల్ రెడ్డిగారు మాట్లాడుతూ తెలుగుగంగను, మిడ్ డే మీల్స్‌ను తీసివేస్తే 705 కోట్ల రూపాయలు మిగులుతాయి. ఇంత డబ్బు ప్లానులో చూపిస్తున్నారు. చూపవలసిన అవసరం లేదు అని చెప్పారు. వేస్టేపుల్ ఎక్స్‌పెన్డిచర్ తగ్గించాలని చెప్పారు. తగ్గించటానికే మేము ప్రయత్నిస్తున్నాము. మ్యాన్‌డేస్ తగ్గాయన్నారు. తగ్గినమాట వాస్తవమే. దానివి ఆభివృద్ధి చేయటానికి ప్రయత్నిస్తాము.

రాఘవరెడ్డిగారు అనేక సూచనలు చేశారు. పక్షం నుండి ఎక్కువ మంది సభ్యులు మాట్లాడారు.

అందులో పనంత నాగేశ్వరరావుగారు ప్రాజక్టులగురించి కొన్ని సూచనలిచ్చారు. వాటిని మనస్సులో పెట్టుకోవడం జరిగింది. పుష్పరాజుగారు క్రిస్టియన్స్ ప్రాదాన్యత గురించి చెప్పారు. అది మనస్సులో వుంచుకుంటాము. గ్రంధి మాధవిగారు పెద్దలు రాజిరెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. సత్యనారాయణగారు, చంద్రశేఖరుగారు, గోపేశ్వరరావుగారు, కృష్ణారావుగారు, ఎన్. గోపాలకృష్ణగారు, పి.ఎస్. రామచంద్రా రెడ్డిగారు, శ్రీమతి రాజకుమారిగారు, సత్యనారాయణరాజుగారు, రామచందర్‌రావుగారు, శ్రీమతి మణియమ్మగారు ఎర్రింనాయుడుగారు, వెంకటేశ్వరరావుగారు, మోహన్ రెడ్డి గారు, యింకా అనేక మంది సభ్యులు చక్కటి సలహాలు యిచ్చి వారి వుపన్యాసాలతో ముగ్గులను చేయడమేగాకుండా ప్రభుత్వం ఏ విధంగా నడువాలి అనే సూచనలిచ్చి యీ ప్రభుత్వం నడవడానికి దోహదం చేశారని మనవిచేస్తున్నాను. ఆఖరకు ఒక మనవి, యీ రాష్ట్రం ఎన్నోకష్టాలు పడి ఎంతో మంది పెద్దల త్యాగాలతో వచ్చినటు వంటిది. 6 కోట్ల ప్రజానీకమును 23 జిల్లాల్లో సంఘటితపరిచి అన్నివిధాలై హంగులతో సన్యశ్యామలం చేసి యీ ప్రాంతాన్ని అభివృద్ధి, చేయాలని యీ ప్రాంతీయ పార్టీ ని చెప్పుచున్నాము. దీనిద్వారా యీ ప్రాంతాన్ని అభివృద్ధిచేసి అన్ని రాష్ట్రాలకు యిది ఆదర్శంగా వుండేట్లు చూపించడానికి ప్రయత్నం చేస్తున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మీ అందరి సూచనలను దృష్టిలో పెట్టుకొని యీ ప్రభుత్వ కార్య రూపాల ద్వారా ప్రజానీకానికి మంచిచేయడానికి ప్రజానీకానికి చక్కటి బంగారు బాటలు వేయడానికి యీ ప్రభుత్వం కృషిచేస్తుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను. జై హింద్.

SRI A. MADAN MOHAN :- (Siddipet) Sir, at the out-set let me complement Mr. Bhaskara Rao for his lung capacity and exhaustive reply and really I acknowledge that he has established brilliante signs of his eloquence, which may stand in good state in his future career. I may not agree with the facts that he has mentioned here. In respect of so many things I would not like to go in detail but I would like to ask a few questions and seek clarification.

Will he kindly look into open Market Borrowings? If he has the figures with him, I do not like to mention-otherwise I would like to mention. He said Rs. 179 crores are being raised through open borrowings. This is directly something by the Government and something indirectly by the other Corporations, namely, Electricity Board, R. T. C.. Municipalities and Housing. How does he account for his

sound financial :plan? What is the allocation that this Government has made for Telugu Ganga i. e. State component? I am not asking as to what Tamil Nadu Government has given to thls Government. Hc has not mentioned any thing about the farmers being paid the compensation against thc recent motors which are burnt, because of the inefficiciency or because of the bad management of the Electricity Board This Government vouchsafes in the name of the farmers and probably he would like to show his generosity in trying to accept this request on behalf of the farmers that they would be compensating for the losses they have sustained for no fault of theirs.

Now, for Bommeru to Vijayawada 220 KV line I have been told that a senior Officer has already been appointed as an Enquiry Officer and that he has also made enquiries into the whole mismanagement of the whole system of expenditure. Because ultimately it was stopped because of some dispute with the Contractors and the Electricity Board If that Report is ready, I request the Finance Minister to kindly place the same copy on the Table of the House, so that it will enlighten the members as to who is responsible for that.

About the High Level Committee, since it is already considered I would not like to say anything.

As far as the Education policy is concerned they are taking the pride in saying that this Goverment has been able to give about 11 to 21 colleges - I do not know, subject to correction of that figure that is already mentioned here but in your election manifeste, you have said that the existing system of education will be a thing of farce and we vehemently apposed and criticised Naturally, we expected that after the advent of this Government they would change entirely the policy of education and bring technical bias to the entire educational system and previous vocational system of education but for that also they are saying good-bye to the University Education. But on the contrary when we see it is not correct. They are only repeating what they have already criticised. Will he be able to say anything on this score also?

Now he was taking pride about increase in the Plan out-lay. I would like him to kindly compare with the other States. Our State has not even accounted for 10% when even the small states like Kashmir and others they have accounted for 15% to 20% increase in their Plan out-lay. I am just saying this and if he finds time let him say about this, otherwise he can write to me and we would not like to waste his time.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు : అధ్యక్ష, తెలుగుగంగకు మన స్టేటు నుండి ఏమి ఎలొకేషన్స్ పెట్టలేదు అన్నారు. వాస్తవమే. ఎందుకంటే పని పికప్ కావాలి. వారు యిచ్చే రు 60 కోట్లు ముందు ఖర్చు పెడితే వర్క్స్ మొదలైనవి, అనేక వేల మంది ప్రవ్యేశం ప్రారంభించారు, మనకు ఫారెస్టు క్లియరెన్సు పెంటరునుండి రాలేదు. రు 60 కోట్లు ఖర్చు పెడితే రెవ్యూ చేసుకున్న తరువాత డబ్బు యివ్వడం కష్టమైన పనికాదు. రెండవది. మోటార్లు కాలిపోయినవాటికి కాంపెన్సేషను యిచ్చే విషయం. ఈ విషయము గురించి ఆరోజే బోర్డు వారికి వ్రాసి కొంతవరకు కాంపెన్సేషను యివ్వడానికి వీలు అవుతుందేమో ఆలోచన చేయమన్నాను. అది వీలు అవుతుందో లేదోననే అనుమానాన్ని వారు ఎక్స్‌ప్రెస్ చేశారు, ఎందుకంటే ఏది కాలిపోయిందో ఏది కాలిపోలేదో చెలుసుకోవడం కష్టం, అందులో కొంత మళ్ళీ మిస్‌మేనేజ్‌మెంటు అని ఆఫీసర్సుని ఆపాదిస్తారని, ఆపొరపాటు వస్తుందని చెప్పడం జరిగింది. అందుకని దానిమీద నిర్ణయం తీసుకోలేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఎల్లార్తిపిటి, విజయవాడ నుండి ఏదో రింక్ అని చెప్పారు. ఎంక్వయిరీ రిపోర్టు రాలేదు, పూర్తిగా చెలుసుకొని పటుతరంగా చేయమని చెబుతాను. ఎడ్యుకేషను. వొకేషనల్ ఎడ్యుకేషనును యీ ప్రభుత్వం యింటర్‌డ్యూస్ చేసింది. 1982-83 లో రు 802 కోట్లు నాన్ ప్లానులో ఖర్చు పెడుతుంటే ఇప్పుడు రు 869 కోట్లు నాన్‌ప్లానులో ఖర్చు అవుతున్నది. అదే విధంగా రు 88 కోట్లు ప్లానులో ఖర్చు పెడుతున్నాము. ఇంత డబ్బు ఎడ్యుకేషన్ మీద ఖర్చు పెట్టడం ఎప్పుడూ చూడలేదు. ఇన్ని ఐ. టి. ఐ. లు, రెసిడెన్సియల్ స్కూల్స్ తీసుకురావడం జరిగింది. ప్లాను ఔట్‌లే పెరిగిన దాని గురించి గౌరవ అపొజిషను నాయకులు చెప్పారు. 1982-83 లెక్కవేసినప్పుడు రు 605 కోట్లు ఆనాడు వుంటే 1983-84 లో 44 పర్సంటు పెరిగింది, యాక్చువల్ స్పెండింగ్ చూచినప్పుడు మోర్‌దాన్ 50 పర్సంటు కనుక ఏ విధంగా చూచినప్పటికీ యితర రాష్ట్రాల కంటే మన రాష్ట్రములో ప్లాన్ అవుట్‌లే ఘనంగా పెరిగింది. నేషనల్ యావరేజ్ 16 పర్సంటు అని మనవి చేస్తున్నాను. ఓపెన్ మార్కెట్ బారోయింగ్ గురించి అడిగారు. దిస్ యీజ్ ఎ రికగ్నయిజ్డ్ వన్. దానివి తీసుకోవడములో తప్పులేదు. ఒకటి మనవి చేస్తున్నాను. రు 15 వేల కోట్లు ఆరవ పంచవర్ష ప్రణాళికలో కేంద్రం ఓపెన్ మార్కెటు బారోయింగ్స్ తీసుకుంటే రాష్ట్రాలు అన్నింటికి కలిపి 4500 కోట్లు యిస్తే ఏవిధంగా నడుపుకోగలుగుతారు. అందుచేత పెంటరు స్టేటు రిలేషన్సు గురించి ఫిన్స్-ల్ కమీషన్ వేసి ఆలోచించుమని కోరడం జరిగింది. అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. రు 179 కోట్లు ఓపెన్ మార్కెటు బారోయింగ్స్ తెచ్చుకోవడం గుడ్ సైన్ అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మదన్‌మోహన్ :- అధ్యక్ష, వారిని యిందాక అభినందించాను. మళ్ళీ ఎవరో అధికారి అక్కడ కూర్చుని యిచ్చిన కాగితము చూచి చెప్పడం మంచిదికాదు హియాజ్ హిజ్ ఓన్ ఒరిజినల్ థింకింగ్. ఓపెన్ మార్కెటు బారోయింగ్స్ స్టేటు సౌండ్ ఫిస్కల్ పాలసీకి కంట్రిబ్యూట్ చేస్తుందా అని అడుగుతున్నాను.

After all he can muster his courage and say "Yes" .. that it is not a good sign.

SRI N. BHASKARA RAO :- Sir, nothing wrong for that suggestion that suggestion will be taken into.

SRI M. VENKAIAH NAIDU : It is neither good sign for the State Government nor for the Central Government. Let my friend know it.

శ్రీ ఎ. మదనమోహన్ : వెంకయ్యనాయుడుగారికి, విశ్వదాభిరామ వినుర వేమ అన్నది, అసలు వారికి ఉపన్యాస ధోరణి కూడా రాదు. ఎంతసేపూ ఒకమాట కూడా విసరకుండా వారికి నిద్రనే పట్టను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : వారిని అనాలని యెందుకు అంటాము. వారు ఉన్నారు కాబట్టి అంటున్నాము. ఇకపోతే రూ. 2 లకు కె. జి. బియ్యం నేను బయట మాట్లాడిందికూడా యీ నాడు పత్రికలో వచ్చిందని అన్నారు. అది నేనుకూడా చూసి నాను. రూ. 2 లకు కె. జి. బియ్యం కొంతమందికి పరిమితం చేసి రూ. 125 కోట్లు రాష్ట్ర ఖజానా నుంచి మనము ఖర్చు పెట్టవలసివస్తున్నది. మీ డిస్ట్రిబ్యూషర్ పద్ధతిని స్ట్రీమ్ లైన్ చేయడంవల్ల, అనవసరమైన రెస్ట్రిక్షన్ రిమూవ్ చేయడంవల్ల మొత్తం జనానికి సక్రమంగా రూ. 2-50 పైసలకే బియ్యం యిచ్చే అవకాశం ఉంది. బడ్జెటు లో నుంచి యింత డబ్బు ఖర్చు పెట్టనలసిన అవసరంలేదు. ఇది అనవసరమైన ఖర్చు క్రింద వస్తుంది. దీనిని గురించి ఆలోచిస్తారా ? డీఫెక్టీవ్‌గా ఉందని ఉదాహరణకు యిచ్చినాను. మన ఫైనాన్స్ మినిస్టరుగారు చేసైన మాత్రకు చక్కెర పూత పూసి తీపిగా ఉందని చెప్పడానికి ప్రయత్నం చేస్తారు. ఇప్పుడు చిత్తూరు జిల్లాలో యీ రూ. 2 లకు కే. జి. బియ్యం క్రింద 11,000 టన్నులు బియ్యం నెలకు కావాలి. రాష్ట్ర ప్రభుత్వం యిస్తున్నది 7,000 టన్నులు మాత్రమేనని కలెక్టరు రిపోర్టు కూడా చదివి వినిపించాను. అదే పరిస్థితి మిగతా జిల్లాల్లో కూడా ఉంది. అంటే 11,000 టన్నులు కావలసి ఉంటే 7,000 టన్నులకు రూ. 128 కోట్లు ఖర్చు చూపిస్తే యీ డబ్బు, అంతా యెక్కడికి పోతోంది ? మిగిలిన జనానికి యీనాడు కె. జి. బియ్యం రూ 4-50 లకు దొరుకుతోంది. భాస్కరరావుగారికి అనుభవం ఉంది. వారింతకు ముందు మంత్రిగా పనిచేసినారు. శాసన సభ్యులుగా కూడా ఉన్నారు.

Never was the case before when rice was sold at Rs. 4-25 ps. per killo. It is for the first time.

యీ విధంగా జరుగుతోంది. దీనిని గురించి ఏమిచేస్తారు? రెండవది ఎలిమెంటరీ స్కూల్స్ గురించి జయపాల్‌రెడ్డిగారు, మదనమోహన్‌గారు కూడా చెప్పినారు. మరల చెబుతున్నాను. ఆర్థికమంత్రిగారు రెక్టిఫై చేయాలి. మీరు 46 డిగ్రీ జూనియర్ కాలేజీలు యిచ్చినారు. దీనిని వద్దు అని అనడంలేదు. మీరిప్పుడేమి చెబుతున్నారు. సెకండరీ ఎడ్యుకేషను పెంచినాము. ఆర్థిక మంత్రిగారు గత సంవత్సరం ఒక ఎలిమెంటరీ స్కూలుకూడా యివ్వలేదు. ఈ సంవత్సరం కూడా నేను అధికారులతో మాట్లాడితే అదే పరిస్థితి కొనసాగే ప్రమాదం ఉందని వారు చెప్పినారు. సెకండ్రీ ఎడ్యుకేషన్‌ను పునము స్ట్రెన్‌దేన్ చేయాలంటే న్యూ యేరియాస్‌కు ఎడ్యుకేషన్‌ను తీసుకొని వెళ్ళాలి. ఎడ్యుకేషన్ లేనటువంటి గ్రామాలలో, హేమ్‌లెట్స్‌లో తీసుకొని వెళ్ళాలి. ఫిర్కా హెడ్‌క్వార్టర్స్‌లో నా నియోజకవర్గంలో ఎలిమెంటరీ స్కూలు లేదు. నేను మంత్రిగారికి పోయిన సంవత్సరం వ్రాస్తే డబ్బు లేదని చెప్పినారు. మీరు యీ సంవత్సరం అయినా కొన్ని కొత్త ఎలిమెంటరీ స్కూల్స్ అయినా ఓపెన్ చేయడానికి అవకాశం యిస్తారా ? ఇకపోతే ప్రధానమైన పాయింట్ యేమిటంటే యిందాక మంత్రిగారు యిన్ కన్వీనియంట్‌గా ఉన్నవి వదిలివేసి కన్వీనియంట్ అయిన వాటిగురించి సమాధానం చెప్పినారు. ప్రధానమైన ప్రశ్న యేమిటంటే రెండు సార్లు రిపీట్ చేసినాను, మూడవ సారి కూడా రిపీట్ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు చుంత్రులు, మీ యొక్క ఆస్థుల గురించి వివరాలు ప్రకటించవలసిన అవసరం ఉంది. మీ మేనిఫెస్టోలో కూడా యేమి ఉందంటే ప్రతిసంవత్సరం యీ వివరాలు శాసనసభకు సమర్పిస్తామని ఉంది. మీరు ముఖ్యమంత్రిగారికి గుర్తుచేసి దీనివి యీసారి బడ్జెట్టులో అయినా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు : రూ 4 లకు కె. జి. బియ్యం అమ్ముతున్నట్లు చెప్పినారు. ఇది బోర్డర్ అయిన చిత్తూరు, నెల్లూరులోని కొన్ని ప్రాంతాలలో అమ్ముడు పోతోందని అక్కడ ఆఫీసర్స్‌ను అడిగితే కె. జి. బియ్యం రూ. 2.75 పైసలకు రూ. 3—00 లకు లోపే పెరిగాయని చెప్పినారు. ఈ తేడా యేమిటని అడిగితే మేమి చెప్పినారంటే నెల్లూరు జిల్లా, చిత్తూరు ప్రాంతాలలో అప్పుడే క్రాప్ వస్తుంది. క్రాప్ వచ్చిన తర్వాత తగ్గిపోతుందని, యీపాత బియ్యం అట్లా యెక్కువ ధరకు అమ్ముడు పోతాయని చెప్పినారు. నెల్లూరు కలెక్టరును, చిత్తూరు కలెక్టరును కూడా అడగడం జరిగింది. అది ఒకమాట. ఈ కె. జి. బియ్యం రూ. 2 లకు పెట్టినచోట కూడా రేటు పెరుగుతోంది. దీనివి కంట్రైన్ చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం తప్పకుండా

కార్యక్రమాలు తీసుకుంటుంది. ఆఫీసర్స్ చెప్పిన పాయింట్స్‌కూడా చెబుతున్నాను. రెండు నెలలు ఆలస్యంగా అక్కడ పంట వచ్చిన కారణంగా అట్లా అయిందని చెప్పినారు. ఎలిమెంటరీ స్కూల్స్ సంఖ్య పెంచలేదని చెప్పినారు, తప్పకుండా లెటరు వ్రాసినాము. దీనికి యిచ్చిన డబ్బును సద్వినియోగంచేసి ఎలిమెంటరీ స్కూల్స్ సంఖ్య పెంచాలని వ్రాసినాము. మంత్రుల ప్రాపర్టీస్ గురించి చెప్పినారు. నేను అది కూడా చెప్పినాను. నాకు ఉన్న ఆస్తి వివరాలన్నీ నేను చెన్నారెడ్డిగారి కేబినెట్‌లో ఉన్నప్పుడు అంజయ్యగారి కేబినెట్‌లో ఉన్నప్పుడు వారికి యిచ్చినాను. తర్వాత యిదే రూపిని మా ముఖ్యమంత్రిగారు రామారావుగారికి యిచ్చినాను. మిగిలిన మంత్రులు కూడా యిచ్చినారు. ఇంకా యెవరయినా యివ్వలేదుయేమో, యింకా యింటరాలం యివ్వకుండా యెందుకు ఉంటారు ? ముఖ్యమంత్రిగారిని దీనిని ఎనౌన్స్ చేయమని వారు వచ్చిన తర్వాత కోరడం జరుగుతుంది. దీనిని హౌస్ ముందు పెట్టడంలో లేప్సచేదు. ఆ విధంగా పెడితే వివరాలు లెలిసిపోతాయి. నా విషయం యిదివరకే చెప్పినాను. 4 ఎకరాముల భూమి, యిల్లు యింకా చేదో కాస్త డబ్బు బ్యాంకులో ఉంది. మొత్తం వివరాలు అందులో యివ్వడం జరిగింది, ఎప్పుడు యే రాత్రి, పగలు పెట్టి చూసుకోవడానికి యెటువంటి అభ్యంతరం లేదని చెబుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ప్రయివరీ ఎడ్యుకేషన్‌కు ఎలిమెంటరీ స్కూల్స్ పెంచాలని ఆదేశిస్తున్నామని చెప్పినారు. ఈ ఉన్న స్కూల్స్‌లో 7వ క్లాస్ వరకు, 5వ క్లాస్ వరకు 300, 400 పిల్లలు ఉంటే ఒకరిద్దరు టీచర్సు మాత్రమే ఉండి అవి బందిల దొడ్లు మాదిరి ఉన్నాయి. వీటికి పంతుళ్ళను వేయకుండా కొత్తవాటిని పెడరా మంటున్నారు. కనీసం వీటికి పంతుళ్ళను యిచ్చే యేర్పాటు చేస్తారా? రెండవది భూ సంస్కరణల విషయంలో యీ బినామీ పేర్లతో దాచుకున్నవి మొన్న శ్రీకాకుళం విషయంలో బినామీ కేసులు దృష్టికి వచ్చినప్పుడు వాటిని రీ ఓపెన్ చేసే అధికారం కలక్టరుకు యిస్తామని అన్నారు. ఇదివరకు చేసిన వాగ్దానం యేమి అయింది ? మూడవది బియ్యం ధర విషయంలో వెంకయ్యనాయుడుగారు అడిగితే మంత్రిగారు యేమి చెప్పినారంటే ఎరిఫోసే ముందు పాత బియ్యం ధర కొంత పెరుగుతుందని అన్నారు. అటువంటి జిల్లాలకు యెక్కువ విడుదల చేయవచ్చును కదా ? ఆ ధరలు తగ్గడానికి ప్రభుత్వంవారేమి చేసినారు ? అసలు తక్కువ యిచ్చిన దానిని దృష్టిలో పెట్టుకోకుండా ఆ సుగర్‌కోటెడ్ మాత్రలనే యిస్తారన్నట్లుగా ఉంది ఆ సమాధానం. ఆవిధంగా తప్పుకుంటే లాభం లేదు. ఎందుచేతనంటే ఆ ప్రాక్టికల్ అక్కడ జ్ఞానానికి కనపడుతుంది. దాని నుంచి మీరెట్లా తప్పుకుంటారనేది ప్రశ్న.

శ్రీ ఎన్. భాస్కరరావు : వారు చెప్పింది పర్సెంటేజ్ పాయింటు. అక్కడ

యిప్పటపలసిన కోటా యిప్పడం లేదని ఆఫీసర్స్ చెబుతున్నారని అంటున్నారు. వాస్తవానికి దీనికి మనము రూ. 120 కోట్లు తీస్తున్నాము. అదెక్కడికి పోతోందనేది మనము ఆలోచించుకోవలసినదే. ఈ సూచన తెలుసుకొని నా దృష్టిలో పెట్టుకొని వారికి ప్రాయత్నం జరుగుతుంది. ఇంకా యెక్కువ రిలీజ్ చేయమని వారు కోరిన పాయింట్ చక్కని పాయింటు. వారిని నోట్ చేసుకోమని చెబుతాను.

ఎరిమెంటరీ స్కూల్స్‌లో టీచర్స్ లేరని అన్నారు. మనము 1983–84లో 17,000 మంది టీచర్స్‌ను ఒకసారి, 14,000 మంది టీచర్స్‌ను ఒకసారిఅప్పాయింట్ చేసినాము. అయితే యింకా కొరత ఉందని అంటున్నారు. పండిత్స్ అప్పాయింట్ చేసినాము. వారిని కూడా తీసుకోవడానికి యెటువంటి అభ్యంతరంలేదు. ఖాళీలులేకుండా పీటిని భర్తీ చేయడానికి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా ముందుకు పోతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :– 400 మంది పిల్లలు ఉన్నప్పుడు ఇద్దరు, ముగ్గురు టీచర్స్ ఉంటే చదువు చెప్పడం సాధ్యమా? 16,000 మందిని యిచ్చింది యెక్కడ? అవి వరిమితం చేసి యిచ్చినారా? 14,000 మందిని యిచ్చింది యెక్కడ? ఎవరయితే రిజైర్ అయినారో ఆ స్థానంలో యిచ్చినారు. వ్రైన్త్ యెక్కువగా ఉండి అవలు టీచర్స్ లేనటువంటి చోట యేమి చేస్తారు?

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఆ సూచనలు తప్పకుండానా దృష్టికితీసుకుంటాను.

శ్రీ డి. చౌదరి (పరచూరు) :– ఓపెన్ మార్కెట్లో రూ. 4-50లకు బియ్యం అమ్ముడు పోయే విషయంలో మంత్రిగారి వివరణ సరియైనదికాదు. నెల్లూరు, చిత్తూరు బోర్డరు జిల్లాలు అయిన కారణంగా యిది జరుగుతుందని అన్నారు. వాస్తవానికి అక్కడ పండించే వెరైటీస్ మద్రాసుకు పంపిజీ చేసేవి కాబట్టి మద్రాసు సిటీకి ఓవర్ రెగ్యులేట్ చేసి యీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పర్మిట్లు నక్రమంగా యివ్వని కారణంగా ఆ ఓపెన్ మార్కెట్టు రేటు అంత విపరీతంగా పెరుగుతోంది. దీనిని రీరెగ్యులేట్ చేసి యీ ఓవర్ రెగ్యులేట్‌ను కొంత తగ్గించే యేర్పాటు చేస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఇదొక పాయింటు. ఇట్లా చాలా ఉన్నాయి. ఇంకొక యిబ్బంది కూడా ఉంది. హుల్లర్ మిల్స్‌కు లెవీ అడుగుతున్నారు. ఆ కారణంగా ఆ ఊర్లతో చిన్న చిన్న రైతులు హుల్లర్ మిల్స్‌లో ఆడించుకోని కారణంగా ధాన్యం ధర పెరిగింది. అక్కడ కలక్టర్స్‌కు యివన్నీఆలోచన చేయమని, కూలం కషంగా ఆలోచించాలని వ్రాస్తాను.

శ్రీ శీలంరెడ్డి సిద్దారెడ్డి (మధిర) :– 1982-83 బడ్జెట్టు కన్నా 1983-84

బడ్జెట్టులో దాదాపు 40 వర్సంటు యెక్కువ ఖర్చు పెడరున్నామని ఉపన్యాసంలో చెప్పినారు. మీరు చెప్పిన ప్రకారం 1983-1984 లో రివైజ్డ్ ఖర్చు రూ. 874 కోట్లు ఇందులో తెలుగుగంగకు ఖర్చు పెట్టింది మద్రాసు గవర్నమెంటు డబ్బు రూ. 60 కోట్లు, మిగిలిన యీ రూ. 814 కోట్లు, ఇందులో 1982-83 లో సీజ్ చేసి డబ్బు పే చేయకుండా యిచ్చింది రూ. 130 కోట్లు అన్నారు. మీరు ఖర్చుపెట్టిన డబ్బుకాదు. 1982-83లో కార్యక్రమం అమలు అయిపోయింది. ఆ నాడు డబ్బు చే చేయకుండా కాంగ్రెసు ప్రభుత్వం రూ. 650 కోట్లు 1982-83 కు ప్లాన్ చేస్తే మీరు మిశంబరులో అధికారానికి వచ్చి ఆ క్రెడిట్ కాంగ్రెసు ప్రభుత్వానికి పోతుందని రివైజ్డ్ ఎస్టిమేట్ రూ. 630 కోట్లు చేశారు. ఖర్చు పెట్టేప్పుడు రూ. 570 కోట్లు చేశారు. పేమెంట్ కూడా వారి పంపత్సరములో చేసి క్రెడిట్ తీసుకున్నారు. అంటే మీరు 1983 -84 లో యాక్చువల్‌గా ఖర్చుపెట్టింది రూ. 694 కోట్లు, మీరు చెప్పిన లెక్కల ప్రకారం 1982–83 కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు దీనిలో అయిన ఖర్చు రూ. 690 కోట్లు ఆ పెరిగింది. రూ. 4 కోట్లు.

41 పర్సెంటు ఎట్లా అయింది ? కాంగ్రెసు వారు ప్లానులో ఖర్చు పెట్టినంత, ఫిజికల్‌గా ఖర్చు అయింది ఇక్కడ. కాని ఫయినాన్సియల్‌గా మీరు డబ్బు కూడా యివ్వలేదు. అది నెక్స్ట్ ఇయర్ మీరు ఇచ్చుకున్నారు. చెరువుల మరమ్మత్తులు చేసిన వారు, గుంటలు మూడ్చినవాళ్ళు, రోడ్లు వేసినవారు ఈ కార్యక్రమాలన్నీ కాంగ్రెసు వారి బడ్జెటులో జరిగింది. మరి ఈలెక్కలు చెబితే ఇవి గారడి లెక్కలయిగాక మరేమిటి

శ్రీ ఎన్. భాస్కరరావు : అది రు 600 కోట్లకు 978 కోట్లకు వ్యత్యాసము చూచినపుడు 45 పర్సెంటు ఈజీగా కనబడుతూనే వుంటుంది. నేను ఆరోజున ఫ్రీజ్ గురించి చెప్పాను. ఆరోజు ఫ్రీజ్ పెట్టకపోతే లిమిట్ రెడ్‌లైను దాటి పుండేవాళ్ళము ఆవిధంగా ఓవర్ డ్రాఫ్ట్‌కు పోతే కేంద్రము వారు పర్మిట్ చేయరని లెటరుకూడా వ్రాశారు. ఆరోజుల్లో అది చాలా మంచిదే. తరువాత మేము పెట్టిన ఫ్రీజ్‌లాంటిదే కేంద్రము వారు అనుసరించి, ఫాలో అయ్యారని మనవి చేస్తున్నాను.

శ్రీ శీలం సిద్ధారెడ్డి : ఆనాడు ఫయినాన్సియల్ కండిషనులో ఫ్రీజ్‌చేసినందుకు నాకు అభ్యంతరమేమీలేదు. ఫిజికల్‌గా కార్యక్రమం ఎవరి కాలంలో 1982-83 లో కాంగ్రెసు పార్టీ వున్నప్పుడు ఫిజికల్‌గా నాగార్జునసాగర్ కానివ్వండి, పవర్ ప్రాజెక్టు కానివ్వండి, రోడ్లు కానివ్వండి ఫిజికల్‌గా కాంగ్రెసు వారి కాలంలో జరిగాయి. ఆనాడు రు. 690 కోట్లు కార్యక్రమం జరిగింది. డబ్బు పే చేయలేదు. 1983-84 లో కేటాయించిన రు 874 కోట్లలోంచి మద్రాసు వారి డబ్బు తీసివేసిన తరువాత, ఈ ప్రభుత్వం మన డబ్బుతో ఫిజికల్‌గా అచీవ్‌మెంట్ చేసింది రు. 694

కోట్లు మాత్రమే. అందువల్ల, నాలుగుకోట్లు, అంచే ఎస్కలేషన్స్ క్రింద రాలేదు. కాబట్టి మైనస్ డెవెలెప్‌మెంట్ జరిగింది ఈ కాలములో

శ్రీమతి ఎం. స్వరాజ్యం : అధ్యక్షా, అనుభవంగల ఆర్థిక శాఖామాత్యులు బ్రహ్మాండమైన ఉపన్యాసము చేసి, అరచేలిలో వైకుంఠము చూపారు. కొంతవరకు ఒక గడియ సంతోషపడవచ్చు. యిచ్చిన వాగ్దానాల ప్రకారం ప్రజలను సంతృప్తిపరచాలి, మహిళలను గురించి వారి దృష్టికి కొన్ని ముఖ్య విషయాలు తెస్తున్నాను. విడోస్‌కు పెన్షన్ ప్రకటించారు. మంచిదే. అయితే తాలూకాకు 200 మందికి యివ్వాలని లదేశాచిచ్చినట్లు తెలుస్తున్నది. ఒక ఊరిలోనే నేను 200 మందికి విడో ఫారాలను నింపి తహశీల్ ఆఫీసులో యిచ్చాను. ఒక తాలూకాకు 2 వేల మందికి విడో పెన్షన్ మంజూరు చేయటానికి తగిన డబ్బు విడుదల చేస్తారా ?

స్త్రీలకు ఉద్యోగాలలో 30 పర్సెంటు రిజర్వేషన్ ప్రకటించారు. ఈ సంవత్సరంలో ఆడవారికి ఉద్యోగాలు యివ్వడంలో ఎంత టార్జెట్ పెట్టుకొన్నారు ? అది ప్రకటించాలని కోరుచున్నాను. మరుగుకొట్లు బ్రహ్మాండంగా పెడుతున్నామనిఅన్నారు. ఇది కేవలము కొన్ని టవున్స్‌కు మాత్రమే పరిమితమైంది. అట్లాకాదు. ఇదివరకే నేను ఒకటి సూచించాను. ప్రతిగ్రామంలో కొంత స్థలాన్ని కేటాయించండి. 10 కుంటల స్థలము అయిలేచాలు. గోడలకు ఎక్కువ డబ్బు లేకుండా, స్థల సేకరణ చేయండి ఆ విధంగా చేస్తారాయని కోరుతున్నాను.

జిల్లాకొక మహిళా వృత్తి శిక్షణ నేర్పడం కోసము ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. మహిళల పరిస్థితులు చాలా క్షీణిస్తున్నాయి. వరకట్నాల పేరుతో ఆర్థిక యిబ్బందులు, హత్యలు జరుగుచున్నాయి. ఏ కారణం వల్లనైనా స్త్రీ తన భర్త వల్ల వెలివేయబడ్డప్పుడు, తాను తన తల్లిదండ్రుల ఇంటికి పోవడానికి వీలు లేకపోవచ్చు. వాళ్ళు పోషించకపోవచ్చు. మరి అత్తగారి ఇంటిలో వుంచే తప్పకుండా మరణం తప్పదు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులు మరీ పేద కుటుంబాలలో ఏర్పడుతున్నవి. అలాంటి పరిస్థితులలోనున్న అనాధ స్త్రీలకు ప్రభుత్వం తరపున అనాధ ఆశ్రమం వుంచే వారికి ప్రాణాపాయం వచ్చినపుడు, వారి రక్షణకు అది ఆశ్రయంగా వుంటుంది. అది ఏర్పాటు చేస్తారా అని అడుగుతున్నాను ? మహిళలపట్ల ఈ ప్రభుత్వానికి ఆవేదన వుండవచ్చు. అయితే ఏమి చేయాలో తెలియవల్లుంది. ఏమి చేయనపుడు, ప్రభుత్వానికి కొన్ని సూచనలను యివ్వడం నాబాధ్యతగా బావిస్తున్నాను వాటిని ప్రభుత్వము స్వీకరించకపోతే, చాలా అన్యాయం స్త్రీలకు జరుగుతుంది. తప్పకుండా జిల్లాకొక అనాధ ఆశ్రమం .లాంటిది ఏర్పాటు చేయాలి. 10 వ తరగతి స్కూలున్నచోట బాలికలకు ఒక హాస్టలు ఏర్పాటు చేయండి. ఈసంవత్సరము అన్ని

కాకపోయినా, కొన్నింటినైనా ఇపుడు పెట్టి, మరికొన్ని వచ్చే సంవత్సరములో ఏర్పాటు చేయండి. ఆత్మరక్షణలో శిక్షణ మహిళలకు చాలా అత్యవసరము. స్త్రీల పైన ఎవరయిన అత్యాచారము చేసినపుడు వారు రక్షించుకోడానికి కరాటే లాంటి శిక్షణ స్త్రీలకు చాలా అవసరమని మనవి చేస్తున్నాను. ఎందుకు అంటున్నానంటే ఈనాటి పోలీసు కేంద్రాలు ఎంతవరకు పనిచేస్తున్నాయో ఎవరికీ తెలియనిదీ కాదు. 10 వ తరగతి స్కూలులో 13-14 సంవత్సరాల వయస్సుగల పిల్లలుంటారు గనుక, ఆ స్కూలులో ఎన్. సి. సి., మరియు కరాటేలో స్త్రీలకు శిక్షణ యిచ్చినచో ఎవరినైనా ముక్కుమీద తిప్పికొట్టడానికి వాళ్ళకు అవకాశముంటుంది.

కుటుంబ సంక్షేమానికి సంబంధించినంతవరకు మీరు ఎన్నిచేసినా ప్రయోజనం లేదు. సామాజికంగా మార్పురావాలి. నీతిని చెడగొట్టే సాధనం ఒకటి వుంది. అది 'సారా'. ప్రతి కుటుంబములో పాలేరు రు. 100 లు సంపాదిస్తే, రు. 300 లు పెరకు సారా కోసము ఖర్చుచేస్తున్నాడు. సంవత్సరానికి మీ బడ్జెటు రు 113 కోట్లని చెప్పారే అది ఎట్లా పెరుగుతున్నదంటే, పోయిన సంవత్సరము పావు సారా ఖరీదు రు. 1.20 పైసలుంటే, ఈ సంవత్సరము రు. 3 లకు పెరిగింది. సారా త్రాగి లేని తుటుంబాన్ని, తన ఆరోగ్యాన్ని నాశనం చేసుకొంటున్న రోజుల్లో దానిని నిషేదించుటకు ప్రభుత్వము గట్టి చర్యలు తీసుకోవలెనని కోరుతున్నాను,

మంచినీటి సౌకర్యము నిమిత్తము బ్రహ్మాండంగా డబ్బు విదుదల చేశారు. కాని అది బూడిదలోపోసిన పన్నీరులాగే అయింది. మన ప్రభుత్వానికి నీళ్ళయినా దొరకుండా పోతున్నది. సెంట్రల్ గవర్నమెంటు డబ్బు ఇచ్చిందని చెప్పి, బోరింగులు వేయండని అంటున్నారు. సెంట్రల్ గవర్నమెంటువారు, వారు గుర్తించిన గ్రామాలలోనే బోరింగులు వేయాలని అన్నారు. 250 మందికి ఒక బోరింగు పెట్టారు. ఒక వూరిలో 20 బోర్స్ వేస్తున్నారంటే, ఒకచోట బోర్ వేసి, మరొకచోట అంతకంటే లోతులో బోర్ వేసినపుడు, మొదటవేసిన బోర్‌లోని నీరంతయూ పోయి, రెండవ బోర్‌లోనికి వస్తున్నది దీనివల్ల మొదటి బోర్ పనికిరాకుండా పోతున్నది. మరి నీరు నీరు అని మిగతా గ్రామాలలోని ప్రజలు ఏడుస్తున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్‌లో ఏమాత్రమూ నిధులు లేవు. హైదరాబాదు సిటీ ఆంధ్రప్రదేశ్ క్యాపిటలనేది వారు మరచినట్లుంది. పోయిన సంవత్సరము కూడా ఏమీ కేటాయించలేదు. రెగ్యులర్‌గా రావలసిన బడ్జెటును కూడా వారు పీజ్‌చేసి, మూడు నెలలది నాలుగు నెలల తరువాత యిచ్చారు. పోయినసారి, 58 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలకు వయస్సు తగ్గించి, రిటైర్ చేయించడంతో 30 వేల కాపీలు ఏర్పడ్డాయి. ఆఫ్లైవేస్‌లో యువకులకు

ఉద్యోగాలు దొరుకుతాయని అన్నారు. కాని ఆ 31 వేల ఖాళీలను భర్తీ చేయలేదు. ఇటు రిటైర్ అయినవారికి పెన్షన్ గాని, లేదా రావలసిన జీతముగాని రాలేదు. రెండూ పోయాయవి వాళ్ళు అంటున్నారు. ఈ పెన్షన్, పెండింగ్ జడ్జిమెంట్ ఆఫ్ సుప్రీంకోర్టు, ఇపుడు కనీవము వాళ్ళకు వెలవారి జీతాలు అయినా లేదా పెన్షన్ అయినా ఇస్తారా ?

ఎలక్ట్రిసిటీ బోర్డులోని అవకతవకలు ప్యూరిఫయి చేయాలంటే గత అసెంబ్లీ సమావేశంలో ప్రాత మూలకంగా కొన్ని కంప్లయింట్స్ అవకతవకల గురించి ఇచ్చాను దాని విషయంలో మంత్రిగారు ఏమి చర్య తీసుకొన్నారు. రిపోర్టు వుంటే పట్ట ముందు పెడతారా ?

شری محمد امان اللہ خان :- بجٹ کا جواب دیتے ہوئے فینانس منسٹر صاحب نے کہا کہ ذلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کیلئے ایک کروڑ روپیہ کا اعلان کردیے ہیں - لیکن اس بجٹ میں کوئی اس کا ذکر نہیں ہے گذشتہ سال اسی فلور سے آپ نے ڈیڑھ کروڑ مجموعہ روپیہ کا اعلان کیا تھا ایک سال ہوا ہوگیا لیکن وہ روپیہ آج تک ریلیز نہیں ہوا - بجٹ میں اسکا کوئی ذکر نہیں ہونے کے باوجود آج پھر ایک کروڑ کا اعلان کردیے ہیں ۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کیلئے - کیا اس کو ریلیز کرینگے یا نہیں؟ دوسری بات یہ ہے ہر ڈپارٹمنٹ کے اندر بجٹ نہیں ہونے کی وجہہ سے شہر حیدرآباد میں کسی بھی ڈپارٹمنٹ میں کسی بھی قسم کا کام نہیں ہورہا ہے - خود آپ کے الکٹرسٹی ڈپارٹمنٹ میں بھی کام نہیں ہورہا ہے آندھراپردیش کا جو صدر مقام شہر حیدرآباد ہے اسمیں بھی اندھیرا پڑا ہوا ہے - میں جب ان ڈپارٹمنٹ کے افسروں سے پوچھتا ہوں تو انہوں نے کہا کہ آپ فینانس منسٹر صاحب سے بجٹ پاس کرواکر لائیے -

మైనారిటీస్‌కు ఫైనాన్షియల్ కార్పొరేషన్ గురించి ఏమి చేపోరో చెప్పలేదు. అక్కడ చాలా యిబ్బంది ఉంది. డబ్బులేదు. బడ్జెటులో కూడా ఏమీలేదు. మంత్రిగారు ఇక్కడ ఒక ఎస్యూరెన్సు యివ్వండి. ముస్లిమ్‌లు చాలా సఫర్ అవుతున్నారు. మీ ఎలక్షన్ మానిఫెస్టోలో ఉర్దూ అభివృద్ధి గురించి చెప్పారు. కాని ఏమీచేయలేదు.

Sri K, Bapi Raju: Hon'ble Finance Minister is able to give a very good Speech. Simultaneous, I would like to comment on point. Sir.

ముఖ్యంగా యీ తెలుగు గంగ ప్రాజెక్టు విషయంలో సోమ్ము తమిళనాడు వారిది రూ. 60 కోట్లు ఖర్చు పెడుతూ తీసుకువెళ్ళపలసింది తమిళనాడుపరకూ అయిరే అక్కడ తమిళనాడువారు అనుకుంటున్నది ఏమంటే వారి డబ్బు ఖర్చుపెట్టి తెలుగు దేశం వరకు ఆ నీరు తెచ్చుకొని, తెలుగు ప్రజలు వ్యవసాయం చేసుకుంటారుకాని, తమిళనాడు వరకూ ఆ నీరు రాదేమో అనుకుంటున్నారు. అందుపల్ల ఆ అపవాదు పోవాలంటే ముఖ్యమంత్రిగారు యిక్కడ ఒక స్పష్టమైన హామీ యివ్వాలి తమిళనాడు వారి నోట దుమ్ము కొట్టకుండా మద్రాసువరకూ నీరు తీసుకువెళ్ళగలనని ముఖ్యమంత్రి గారు హామీయివ్వాలి. తరువాత మనము ఎలక్ట్రిసిటీ విషయంలో 10 సంపత్సరాలు వెనుకకు వెళ్ళామంటే యిక్కడ భాస్కరరావుగారు బాధపడ్డారు.

(ఇంటరప్షన్)

మనము ఎలక్ట్రిసిటీని ఎంజోయ్ చేసుకుంటూ దానిని పోషించలేకపోయాము మనరాష్ట్రంలో బాగుగా ఉన్నది ఒక్క ఎలక్ట్రిసిటీ అయితే దానికి యీ ప్రభుత్వం యీ గతిపట్టించింది. ఇకమైనారిటీల విషయంలో సోదరుడు అమానుల్లా ఖాన్ చెప్పింది వాస్తవంగా కనిపిస్తోంది. బాధ్యతగల మంత్రిగారే దానికిపేదో కోటి రూపాయలు యిచ్చామంటున్నారు. వారు అట్లాగ మాట్లడకూడదు.

(ఇంటరప్షన్)

అనవసరంగా భాస్కరరావుగారిని సపోర్టు చేయవద్దని కోరుచున్నాను.

DR. N.A. KRISHNA : Secunderabad-contarment I a ppreciate the Finance Minister for giving importance to the Education in the Budget.

Much importance should be given to the Adult Education in order to remove illiteracy in our country.

శ్రీ ఏం. కాశిరెడ్డి : వైనాన్స్ మినిష్టరుగారు తనబడ్జెటు ప్రసంగంలోగాని రిప్లయిలోగాని ప్రకాశం జిల్లాలోని మెట్టతాలూకాల విషయంచెప్పలేదు. మా జిల్లాలో మెట్ట తాలూకాలు 7ఉన్నాయి. ఉదయగిరి, కనిగిరి, కందుకూరు, గిద్దలూరు, మార్కాపూర్, తాలూకాలు కృష్ణా జిల్లాలో ఉన్నవి. గత కాంగ్రెసు ప్రభుత్వంలో కూడా నిర్లక్ష్యం చేయడం జరిగింది. కాని కృష్ణా జిల్లాలో 1954 లో కోస్లా, బచావత్ కమిటీ రిపోర్టుల పరికారంగా కూడా చాలాఅన్యాయం జరిగింది. ఈవిషయంలో గత బడ్జటులో కూడా చెప్పడం జరిగింది. ఈ కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా యీ వెనుకబడిన ప్రాంతాలకు ఏమీ కేటాయింపు చేయలేదు. అందువల్ల అక్కడ ప్రజలు చాలా

అలజడి చెందుతున్నారు. కాంగ్రెసు ప్రభుత్వంలా కాకుండా యీ ప్రభుత్వం అయినా ఏదైనా న్యాయం చేస్తుందని వారుఅనుకుంటున్నారు, తరువాత టాంకుబెడ్ ల్యాండ్సుకు కాంపెన్సేషన్ 20 సంపత్సరాలనుండి యివ్వడంలేదు. అందువల్ల రైతులు చాలా గురించి వారా అందోళన చెందుతున్నారు.

శ్రీ కె. బాపిరాజు : నేను మాట్లడినపుడు అటువైపు సభ్యులు కేకలు పెడుతూ నేను ఎదో అల్లరి చేస్తున్నట్లు అన్నారు. అట్లాగ మాట్లాడడం మంచిది కాదు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : ఈ ఎడ్యుకేషనుకు పెద్ద మొత్తంలో డబ్బు కేటాయించారు. దీనికి 400 కోట్ల రూపాయలు కేటాయించినప్పటికి చదువుకువే పిల్లలు ఉన్నచోట ఒక టీచరును అయినా నియామకం చేయడానికి అవకాశం కల్పించలేదు. నా నియోజకవర్గంలో 45 తాండాల స్కూల్సు ఉన్నాయి మేము లిస్టు యిచ్చాము. సింగిల్ టీచర్స్ స్కూల్సు, ప్లూరల్ స్కూలాల్సుగా చేస్తామని ఉత్తరం వచ్చింది. కాని ఒక స్కూలు కూడా ఏర్పాటు చేయలేదు.

గత సంపత్సరం ఎక్విజిషన్ ఆఫ్ హౌస్ సైట్స్‌కి రు. 22 కోట్లు కేటాయించామన్నారు. దానిలో ఖర్చు అయినది. రు. 12 కోట్లు, హైకోర్టు నుంచి ఇన్‌స్టాపులు స్టే తీసుకురావడంవల్ల ఖర్చు కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. స్టే ఆర్డర్స్ పేరుతో లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ నిరంతరం ఆగిపోతున్నాయి. దీనికి గల బలవత్తరమైన కారణాలను పరిశీలన చేశారా? సంవత్సరాల తరబడి కోర్టు స్టే వల్ల హౌస్ సైట్స్ ఆక్వైర్ చేసుకొనలేని పరిస్థితి ఏర్పడింది, దీనిలో గవర్నమెంటు ప్లీడర్స్ కూడ కాల్యూడ్ అయి త్వరగా పరిష్కారం కాకుండా అడ్డు పడుతున్నారు. అవసరమైన చర్య తీసుకొంటారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :- గౌరవసభ్యులు బాపిరాజుగారు అడిగింది పెర్టినెంట్ క్వశ్చన్. 60 కోట్లు మద్రాసువారినే తీసుకోమన్నారు. మన డబ్బు చూపించలేదేమిటి అన్నారు. 60 కోట్లు మద్రాసువారు యిస్తున్నారు. వారిఏరియాలో త్రవ్వుకొంటున్నారు. అగ్రిమెంటు ప్రకారం వారు 60 కోట్లు యివ్వాలి. దాని ప్రకారం ఖర్చు పెడుతున్నాం స్పీడ్ ఆఫ్ వర్క్ రెవ్యూ చేసుకొని డబ్బు యిస్తాం. ఇవ్వకపోవడమనేది వుండదు. దాన్నిగురించి బాధపడవలసిన అవసరంలేదు. అడల్ట్ ఎడ్యుకేషన్ గురించి అడిగారు. దానికి ప్రాధాన్యము యివ్వడం జరిగింది. వెంకటేశ్వరరావుగారు లంబాడీ తాండాలలో విద్యావ్యాప్తికి ప్రాధాన్యత యివ్వాలన్నారు. ఇంకా ఎక్కువకృషిచేయాలని వ్రాస్తాను. మహిళా సంక్షేమం గురించి గౌరవ సభ్యురాలు అనేక విషయాలను చెప్పారు. వారు చెప్పినసూచనలను దృష్టిలోకితీసుకొనడం జరుగుతుంది. విధవలకు పెన్షన్ తాలూకాకు 2 వేల మందికి యిస్తే రు. 40 కోట్లు చాలదు. డబ్బు చాలాఅవుతుంది. నిధులను బట్టి చేస్తాము. స్త్రీలకు ఆత్మరక్షణకోసము అవసరమైన శిక్షణ యివ్వాలన్నారు. హైదరా

బాదులో కరాటే నేర్పుతున్నారు. అన్ని ప్రాంతాలకు ఈ శిక్షణ నేర్పే పద్ధతిని విస్తరింపచేయవచ్చు. పారాను నిషేధించాలని అన్నారు. మంచిసలహా.

శ్రీ ఇ. పి. గోపాలరాజు (నగరి) :- ఇంతకుముందు ప్రభుత్వములో అధికారం లో వున్నవారు, అధికారుల ఆస్తులకు సంబంధించిన వివరాలను ప్రకటింపచేసేదానికి చర్యలు తీసుకొంటారా?

డా॥ ఎం. ఎస్. కోదేశ్వరరావు (మంగళగిరి) :- మంగళగిరి సైర్స్ ఫ్యాక్టరీ గురించి ప్రస్తావించలేదు.

శ్రీ పి. వి. నారాయణరెడ్డి :- మైనర్ యిర్రిగేషన్‌కు రు. 18 కోట్లు కేటాయించారు వెనుకబడిన ప్రాంతాలలో మైనర్ యిర్రిగేషన్ పనరులను ఏర్పాటు చేయడానికి ఎక్కువ మొత్తాలను కేటాయించడానికి ప్రయత్నం నిస్తారా? ఎపిఐడిసి కేటాయించిన సీడ్ మనీ చాలదు. దానిని పెంచుతారా?

శ్రీ టి. సీతారాం :- విధవలు ధృవీకరణ పత్రము కోసము తాలూకాఆఫీసులకు వచ్చినపుడు తహశీల్దారు అడిగే ప్రశ్నలవల్ల వారికి చాల యిబ్బంది కలుగుతున్నది. తహశీల్దారు దగ్గలకు పోతే ఆర్. ఐ. అంటారు. ఆర్. ఐ. వద్దకు పోతే సర్పంచ్ అంటారు. ఎవరో ఒకరికి వారు వచ్చి చెప్పినపుడు సర్టిఫికెట్ జారీ అధికారం యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి. వీరయ్యచౌదరి (పొన్నూరు) :- గతములో యిళ్ళ స్థలాల సేకరణ జరిగింది. మాగాణి భూములలో మెరకచేస్తేగాని యిల్లు కట్టుకొనేదానికి ఉపయోగ కరంగా వుండవు. పల్లపు ప్రాంతాలను మెరకచేసే కార్యక్రమానికి నిధులను కేటాయించారా?

శ్రీ ఎమ్. సంజీవరెడ్డి :- పోయిన సంవత్సరం కర్నూలు జిల్లాలో జూనియర్ కళాశాల గాని, డిగ్రీ కళాశాల గాని ఏర్పాటు చేయలేదు. వెనుకబడిన ప్రాంతము, కార్షస్ ఫండ్ తీసివేస్తే ముందుకువచ్చి స్థానికులు కాలేజీలు పెట్టుకొంటారు? కార్షస్ ఫండ్‌ని తీసివేస్తారా?

శ్రీ పి. చంద్రశేఖర్ :- మహబూబ్‌నగర్ జిల్లాలోని భీమా ప్రాజక్టును మొదలుపెడతామని ఆ మధ్య మంత్రి శ్రీనివాసులురెడ్డిగారు మా జిల్లా శాసనసభ్యులతో సమావేశాన్ని కూడ ఏర్పాటుచేసి చర్చించారు. ఈ బడ్జెటులో ఒక్క రూపాయికూడ కేటాయించలేదు అంటే దానిని ఎత్తివేశారా?

పి. రంగనాయకులు (హిందుపూర్) :- చేనేతపరిశ్రమకు కాంగ్రెసు ప్రభుత్వం రు. కోట్లు కేటాయిస్తే ఈ సారి రు. కోట్లు కేటాయించామన్నారు. గతసంవత్స

రం ఈ ప్రభుత్వమే రు. 8 కోట్లు కేటాయించింది. దానిని పరిశీలించి 8 కోట్ల కంటె ఎక్కువ కనీసం రు. 10 కోట్లు అయినా కేటాయిస్తే ఈ చేనేత పరిశ్రమను అభివృద్ధి చెందుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. లక్ష్మీనారాయణరావు (కోదాడ) :- నల్గొండ జిల్లాలో సాగర్ ఆయకట్టు భూమి కాయిప క్రింద కెయిల్ ఎండ్ ఏరియాస్‌కు వచ్చే రికమెండేషన్స్ అన్నింటిని గవర్నమెంటు అప్రూవ్ చేస్తుందని వాగ్దానం చేశారు. అదే విధంగా ఎత్తిపోతల పథకాలను తీసుకొంటామని చెప్పారు. ఈ సంవత్సరపు బడ్జెటులో ప్రొవిజన్ వున్నట్లు కన్పించడంలేదు. ఆలోచనలోకి తీసుకొనవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. సంతోషరెడ్డి (ఆర్మూరు) :- కామారెడ్డి డిగ్రీ కళాశాలను స్వాధీనం చేసుకొనే విషయంలో ఖచ్చితముగా ఎందుకు జవాబు యివ్వలేకపోయారో తెలియదు. పరిశీలన చేస్తామన్నారు, ఇదివరకు మాహబూబ్‌నగర్‌లో కళాశాలను స్వాధీనం చేసుకొన్నట్లు ప్రకటించారు. అక్కడ ఏమి ఎసెట్స్ వున్నాయో తెలియదు. కామారెడ్డి కాలేజికి డబుల్ స్టోరీడ్ బిల్డింగ్‌వుంది. 300 ఎకరాల స్థలమువుంది. దీనిని తీసుకొనే దానికి ఇంకా ఆలస్యం చేయవలసిన పనిలేదు. విద్యార్థులు 2 మాసాలుగా ఆందోళన చేస్తున్నారు. ఉపాధ్యాయులు చేస్తున్నారు. వెంటనే స్వాధీనం చేసుకొనేదానికి చర్య తీసుకొంటారా?

శ్రీ పి. రామస్వామి :- బడ్జెటులో అన్ని విషయాలను గురించి చెప్పారు. కాని సిటీలో దోమలబాధ గురించి చెప్పలేదు.

శ్రీ ఎన్. భాస్కరరావు :- కులీ కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీకి కోటి రూపాయలు అలాట్‌చేశాం. ఉర్దూ డెవలప్‌మెంటుకు రు. 5లక్షలు యిస్వడంజరిగింది. ఉర్దూను సెకండ్ లాంగ్వేజిగా చేయాలనే ఆలోచన నడుస్తోంది. కొన్ని ప్రాంతాలలో అమలులో వుంది. ఎలాంటి తహతహ చెందవలసిన అవసరంలేదు. మా పార్టీ మానిఫెస్టోలో చెప్పినట్లు మైనారిటీలకు తగు ప్రాధాన్యమిచ్చి వారి బాగోగులు చూడడం జరుగుతుంది. సిటీలో దోమల నివారణకు డిపార్టుమెంటు ఎప్పటికపుడు అలెండ్ అవుతున్నారు. నాకు దోమలు ఎక్కడా కన్పించడంలేదు.

ఇళ్ళ స్థలాల గురించి చెప్పారు. ఇళ్ళకు మెరకలు తీసేదాని గురించి చెప్పారు ఫుడ్ ఫర్ వర్క్ అనే స్కీము ఉండేది. ఆస్కీము క్రింద ఈ మెరకలు తీసే కార్యక్రమం చేపట్టాము ఈ మధ్య అది ఆగిపోయింది. అందువల్లనే దానికి అవకాశం 2-
లేకుండా పోయింది, పల్లాలు మెరకలు చేసుకుంటే గాని ఇళ్ళు కట్టు కోవడానికి వీలు లేదు. కలెక్టర్లుతో పాటు నేను కూడా చూపాను. మిగులు డబ్బును దానికి వాడుకోవడానికి అవకాశం వుంటుంది.

కర్నూలుకు కాలేజీలు ఇవ్వలేదుఅన్నారు. అదివాస్తవంకాదు. బి.ఇడి కాలేజి ఇచ్చాము ఈ మధ్యనే. 1983–84 లో. అలాగే లేడీసుకాలేజీ కూడా ఇచ్చాము. శంకరాచార్యుల పేరు పెట్టి ఓపెన్ చేయడం జరిగింది. కనుక అలాంటిదేమీ లేదని చెప్పి మనవి చేస్తున్నాను.

భీమా ప్రాజెక్టు గురించి చంద్రిశేఖరుగారు అడిగారు. భీమా ప్రాజెక్ట మనము ఒక్కరమే చేయడం లేదు. దీని స్థలం కర్నాటకది. దాని గురించి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్ళినప్పుడు మాట్లాడుతాము అన్నారు. కాబట్టి దాని ఆవిధంగా చేయడం జరిగింది.

పైర్లఫ్యాక్టరీ గురించిఅడిగారు 4 లక్షల పైర్లుతయారుచేసే దానిగురించి మేము పర్మిషన్ ఇవ్వడం జరిగింది అమెరికాలో శర్మగారని ఇప్పుడు వారికి ఇచ్చాము ఇప్పుడు 10 లక్షల పైర్లకు పొడిగింపును ఇవ్వాలని కేంద్రం వారుఅడిగారు. మార్చివరకు పైసెన్సు ఇచ్చారు. దానిని ఎక్స్టెండు చేయమని అడిగాము ఆ కార్యక్రమం నడుస్తున్నది ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్ళినప్పుడు బహుశా ఆవిషయంలో ఎన్.డి. తివారి గారితో కలిసాము అన్నారు ఈ విషయం చర్చించి ఉండవచ్చు అని నా ఉద్దేశ్యం.

చేనేత పరిశ్రమ గురించి పెంచిన మాట వాస్తవమే. రంగనాయకులుగారు దానికి చైర్మనుగా ఉన్నారు దానిని అభివృద్ధి చేసి ఇంకా బాగా చేసి మనకు అనేకమైన ఫండ్సు తీసుకుని ఇకపై చక్కగా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది.

అర్బన్ సీలింగు గురించి అడిగారు రాజుగారు వారు అడిగిన మాట చాలా మంచిది. వాస్తవమే గ్రామస్థుల మీద సీలింగు ఎందుకు? పొలాలు ఉన్న వాళ్ళ మీద సీలింగు ఎందుకు? సిటీలలో, ఉన్న ఆఫీసర్లకు ఒక్కో-వ్యక్తికి రు. 50 లక్షల విలువగల బిల్డింగ్సు? ఆస్థులు ఉన్నవి అని చెప్పినమాట. ఇప్పటిది కాదు ఈ ధియరీ ఎప్పటినుంచో వడుస్తోంది రు. 5 లక్షలో రు. 10 లక్షలో సీలింగు పెట్టుకుందామని. ఈ ప్లోర్ మీద నేను ఇక్కడ కమిట్ అయ్యేదికాదు.

లక్ష్మీనారాయణగారు నల్లగొండ కేలెండు కమిటీ రికమెండేషన్స్ గురించి అడిగారు దానిని అమలు చేద్దామనే ఉద్దేశంతో ముందుకు పోతున్నాము. ఎత్తిపోతల గురించి అడిగారు. దానిని గురించి ఆశాఖకు సంబంధించిన అధికారులకు వ్రాసి తెలుసుకుంటాము

శ్రీ కె. వెంకటేశ్వరరావు: పాయింట్ ఆఫ్ క్లారిఫికేషను. మినిస్టరుగారు భీమా ప్రాజెక్టు గురించి పేపర్ ఇన్ఫర్మేషను అందించ లేదు. అందుకోవం నేను మరల అడగవలసి వచ్చింది

"మిస్టర్ స్పీకర్" చెప్పారు కదండి ఇంకాఎన్ని సార్లు చెబుతారు.

SRI N; BHASKARA RAO : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs. 633,09,37,000 in advance in respect of the essential expenditure for a part of the financial year 1984-85 as per the heads of Demands shown in the notice, dated 15 th February, 1984.

(See Appendix)

MR. SPEAKER : Motion moved.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : ఇప్పుడు వోట్ ఆన్ ఎకౌంట్ పెడుతున్నారు పెట్టవచ్చాలేదా ? అనే విషయాలు ఒకరోజు ముందుగానే ఎవరూ దాని గురించి అడగకుండా సెక్రటరి సదాశివరెడ్డిగారు ఒక పుస్తకం లాంటిది జారీ చేశారు. సంతోషం. నేను అడిగేది ఏమంటే వోట్ ఆన్ ఎకౌంటు పెట్టవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది ? ఏ ప్రత్యేక పరిస్థితిలో వోట్ ఆన్ ఎకౌంట్ పెడుతున్నారు. అధ్యక్ష మీరు గాని, మినిస్టరుగారుగాని ఈ విషయం వివరించగలరా ?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు : అధ్యక్ష, ఇప్పుడు కొన్ని ఆర్డినెన్సులు 6 వారాల లోపల లా చేయాలి. అందుచేత హౌస్‌లో బేబిల్ మీద పెట్టాము. ఇది రిప్లయి అయ్యాక ఆర్డినెన్సులు లా చేయడానికి స్టేట్యూటరీ ప్రకారం కొన్ని రోజులు వాటికి వ్యవధి ఖర్చు పెట్టాలి కనుక 30 మార్చి లోపల డిమాండ్సు అన్నీ పాస్‌కావు. 5,6 వారాలు లేకపోతే ఈ హౌస్ మనము ఏప్రిల్ వరకూ కంటిన్యూ చేయవలసిన అవసరం వుంటుంది. దానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా బ్రేక్ దొను లేకుండా ముందు జాగ్రత్త కోసం తీసుకోవడం జరిగింది. ఈ రెండు నెలల కోసం . . . .

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : వారు ఇచ్చిన వివరణ మంచిదే అనుకోండి. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది అంటే ఆర్డినెన్సులు పాస్ చేసాము. చట్టంచేయకపోతే లాప్స్ అవుతాయి కాబట్టి ముందు వాటికి ప్రైయారిటీ ఇచ్చి బడ్జెటు పోస్ట్‌పోన్ చేసుకుంటాము అన్నారు. ఎందుకని వోట్ ఆన్ ఎక్కౌంటు పెట్టింది చెప్పారు. ఇందుకు ఇది స్థూలంగా మంత్రిగారు చెప్పారు. మీరు అసలు ఆర్డినెన్సులు జారీచేయవలసిన సమయంలో శాసనసభ పోయినసారి రెండుసార్లు పిలవకపోవడం వల్లనే మొత్తం ఆర్డినెన్సులు జారీ చేయవలసి వచ్చింది. వాటిని ఆప్రూవ్ చేయలేక పోయాము. అసలు శాసనసభను సమావేశపరచి ఆయొక్క చట్టాలను ముందుగా తీసుకుని ఉంటే ఆపరిస్థితి వచ్చి వుండేది కాదు. ఇలాంటి పరిస్థితి ఇక ముందు రానివ్వమని మంత్రిగారు హామీ ఇస్తారా ?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు : జనరల్ బడ్జెటు ఇంట్రడ్యూస్ చేసి వోట్ ఆన్

ఎక్కొంటు కోరడం అనేది ప్రపథమం కాదు. ఇంతకుముందు ఈ సభలో జరిగింది. కేంద్రంలో, పార్లమెంటులో ఎప్పుడూ జరుగుతూనే వుంటుంది. అయితే సాంప్రదాయాన్ని వారు చెప్పినట్లు ఎక్కువగా ఫ్రీక్వెంటుగా సభలు పిలవాలనే సూచన మంచిదే, తప్పకుండా చేస్తాము.

MR. SPEAKER : The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 633,09,37,000 in advance in respect of the essential expenditure for a part of the financial year 1984-85 as per the heads of Demands shown in the notice, dated 15th February, 1984."

The motion was adopted and the Demand was passed.

MR. SPEAKER : The House now stands adjourned till 8.30 A. M. tomorrow.

(The House then adjourned to meet again at 8.30 A. M. on Tuesday the 28th February, 1984.)

APPENDIX

Notice : 15th February, 1984.

DEMANDS FOR ADVANCE GRANTS FOR THE YEAR 1984-85

On the recommendation of the Governor, the Minister for Finance will move that a sum not exceeding 633,09,37,000 rupees be granted in advance in respect of the essenial expenditure for a part of the financial year 1984-85 as per the Heads of Demands shown in the Annexure.

ANNEXURE

Demand Number.	Service and Purpose-	Sums not exceeding.
(1)	(2)	(3)
		Rs.
I.	State Legislature	46,80,000
II.	Governor and Council of Ministers	7,23,000
III.	Administration of Justice	3,27,53,000
IV.	Elections	2,21,32,000

Demand Number.	Service and Purpose-	Sums not exceeding.
(1)	(2)	(3)
		Rs.
V.	General Administrative Services	4,49,19,000
VI.	District Administration	11,05,64,000
VII.	Land Revenue Department	1,86,97,000
VIII.	Stamps and Registration	1,34,69,000
IX.	Excise Administration	3,36,90,000
X.	Commercial Taxes Administration	2,85,76,000
XI.	Transport Department	2,47,98,000
XII.	Treasury and Accounts Administration	2,61,92,000
XIII.	Police Administration	24,11,31,000
XIV.	Jails Administration	1,49,73,000
XV.	Stationery and Printing Department	3,56,75,000
XVI.	Public Works	6,56,21,000
XVII.	Fire Services	1,41,31,000
XVIII.	Pensions	30,64,74,000
XIX.	Political and other Pensions	84,17,000
XX.	Education	112,77,98,000
XXI.	Medical and Health Services	43,82,49,000
XXII.	Housing	4,09,78,000
XXIII.	Urban Development	12,19,25,000
XXIV.	Information and Publicity	1,57,85,000
XXV.	Labour and Employment	2,96,57,000
XXVI.	Civil Supplies Administration	26,15,52,000
XXVII.	Social Welfare	48,54,90,000
XXVIII.	Tribal Welfare	7,59,96,000
XXIX	Women and Child Welfare	2,63,55,000
XXX	Relief on account of Natural Calamities	2,64,50,000
XXXI.	Relief and Rehabilitation	60,61,000
XXXII.	Administration of Religious Endowments	34,80,000
XXXIII.	Co-operation	10,43,31,000
XXXIV.	Agriculture	27,60,01,000
XXXV.	Minor Irrigation	7,13,77,000
XXXVI.	Animal Husbandry	5,12,76,000
XXXVII.	Dairy Development	23,33,000

Demand Number.	Service and Purpose-	Sums no. exceedingt
(1)	(2)	(3)
		Rs.
XXXVIII.	Fisheries	2,02,59,000
XXXIX	Forests	6,94,35,000
XL.	Community Development	29,21,60,000
XLI.	Industries	7,77,68,000
XLII.	Village and Small Industries	1,91,43,000
XLIII.	Mines and Minerals	1,28,03,000
XLIV.	Multipurpose River Projects	23,12,09,000
XLV.	Irrigation	72,53,63,000
XLVI.	Power Development	22,95,04,000
XLVII.	Minor port Development	51,98,000
XLVIII.	Road Development	24,95,54,000
XLIX.	Tourism	10,84,000
L.	Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions	11,66,74,000
LI.	Other General Economic Services	1,37,74,000
LII.	Loans to Government Servants and other Miscellaneous Loans	5,43,00,000
	Total :	633,09,37,000